



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 18 అక్టోబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 356

| పేజీలు10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వయుజ మాసం బహుళ పక్షం ద్వాదశి మ.1.06 వరకు, పుబ్బ సా.5.23 వరకు, వర్జ్యం రా.12.56 నుంచి 2.37 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.55 నుంచి 7.28 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరిన సెన్సెక్స్, నిఫ్టీ
- లార్జ్ క్యాప్ షేర్లలో కొనుగోళ్ల ఉత్సాహం, మిడ్‌క్యాప్‌లో నీరసం
- భారీగా పెరిగిన బంగారం ధర

## దళితులను నేరస్థుల్లా చూస్తున్నారు



- న్యాయం చేయాల్సిందే
- రాహుల్ గాంధీ డిమాండ్

ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలిలో మూక దాడిలో హత్యకు గురైన దళిత వ్యక్తి హరి ఓం వాల్మీకి కుటుంబాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కలిశారు.

వివరాలు-6లో

## అంతా ఇంతే!




ధర తగ్గించినా తప్పులేదు... !

### మత్స్యకారుల జీవితాల్లో
# మెరుగైన మార్పులు

- తీసుకువచ్చేలా ప్రణాళికల రూపకల్పన
- వేట సామర్థ్యాన్ని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ
- అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు
- సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్తలు, రాష్ట్ర అధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో చర్చలు
- 100 రోజుల ప్రణాళిక అమలుపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



2లో

ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకువచ్చేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికార యంత్రాంగం, శాస్త్రవేత్తలతో చర్చించారు. మత్స్యకారులలో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఉన్న అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. శుక్రవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో 100 రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖ శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

### హైకోర్టు న్యాయమూర్తిగా
# జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం



2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.గతంలో ఏపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.మరలా ఏపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.

### పార్లమెంటులో బీసీ బిల్లును
# ఆమోదింపజేస్తాం

- బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ప్రధాని మోడీని కలుస్తాం
- 26న విజయవాడ వేదికగా బీసీ కుల సంఘాల సమావేశం
- ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. మారేష్



2లో

పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమని అందుకోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో త్వరలోనే కలుస్తామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎన్ మారేష్ స్పష్టం చేశారు.

# వడ్డెర్లకు మైనింగ్ లీజులు

- సరికొత్త విధానం సిద్ధం చేయాలన్న సీఎం
- రాష్ట్రంలో ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం
- మైనింగ్‌లో శాటిలైట్, డ్రోన్ చిత్రాల ద్వారా విశ్లేషణ
- గనులు, ఉచిత ఇసుక విధానంపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష



2లో

రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు.

# నితీశ్ నాయకత్వంలోనే ఎన్డీఏ పోటీ

- ఫలితాల తర్వాతే సీఎం అభ్యర్థిపై నిర్ణయం
- కేంద్ర హోంమంత్రి షా



6లో

బీహార్లోని ఎన్డీఏలో చీలికలు ఉన్నాయనే ఊహాగానాలను కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తోసిపుచ్చారు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ అధినేత, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీఏ పోటీ చేస్తుందని వెల్లడించారు.





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాప్రయోజన ప్రకటన

fssai

ఆహార పరిరక్షణ, ప్రమాణాల అమలు విభాగం

Eat Right India

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా - ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం

ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజ లవణాలు కలిగిన పౌష్టిక ఆహారాన్నే కొనండి

పౌష్టికమైన బియ్యం & గోధుమ పిండి

ఫోలిక్ యాసిడ్ - శిశువు పెరుగుదలకు & రక్తవృద్ధికి దోహదం చేస్తుంది

విటమిన్ బి-12 - నాడీ వ్యవస్థ సజావుగా పని చేయడానికి, రక్త వృద్ధికి అవసరం

ఐరన్ - రక్తహీనత (అనీమియా)కు గురి కాకుండా కాపాడుతుంది

పౌష్టికమైన పాలు & నూనె

విటమిన్- ఎ - రేచీకటి రాకుండా కాపాడుతుంది

విటమిన్ - డి - ఎముకల గట్టిదనానికి దోహదం చేస్తుంది

రెట్టింపు పౌష్టికతతో కూడిన ఉప్పు

ఐరన్ - రక్తహీనతకు గురి కాకుండా కాపాడుతుంది

అయోడిన్ - శారీరక ఎదుగుదల, థైరాయిడ్ మరియు మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది

+F FORTIFIED SAMPOORNA POSHAN SWASTH JEEVAN

ఈ లోగో చూసి కొనండి

ప్రజా ప్రయోజనార్థం FSSAI వారిచే జారీ చేయబడింది

పౌష్టిక ఆహారం అందించే బ్రాండ్‌ల గురించి మరింత సమాచారం కోసం fortification.fssai.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి

సలహాలు, ఫిర్యాదుల కోసం సంప్రదించండి

సంచాలకులు 08645 241 0295

జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 94403 79755

జారీ చేసినవారు : ఆహారభద్రత కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ప్రతి బిడ్డ ఒక కళాకారుడు. మనం పెద్దయ్యాక కళాకారుడిగా ఎలా ఉండాలనేది సమస్య.

- పాబ్లో పికాసో



"ఆలోచించకండి. ఆలోచించడం సృజనాత్మకతకు శత్రువు. అది స్వీయ స్పృహ, మరియు స్వీయ స్పృహ ఉన్న ఏదైనా అసహ్యకరమైనది."

- రే బ్రాడ్‌బరీ



"మీరు ప్రేరణ కోసం వేచి ఉండలేరు, మీరు దానిని క్లబ్‌తో అనుసరించాలి."

జాక్ లండన్

# వడ్డెర్లకు మైనింగ్ లీజులు

**● సరికొత్త విధానం సిద్ధం చేయాలన్న సీఎం ● రాష్ట్రంలో ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం ● మైనింగ్‌లో శాటిలైట్, డ్రోన్ చిత్రాల ద్వారా విశ్లేషణ ● గనులు, ఉచిత ఇసుక విధానంపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్ధిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని.. రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.

**వడ్డెర్లకు మైనింగ్ లీజులు కేటాయింపుపై మార్గదర్శకాలు రూపొందించండి**

వడ్డెర్లకు మైనింగ్ లీజుల కేటాయింపు అంశంపై విధానాన్ని తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వడ్డెర్ల, సొసైటీలకు 15 శాతం మేర గనుల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని వచ్చే కేబినెట్ లో చర్చించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. సీనరేజి, ప్రీమియం మొత్తాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు.

**ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని.. ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

# రహదారులను త్వరగా పూర్తి చేయాలి

**● బిల్లులు చెల్లించే ప్రయత్నం చేస్తాం ● తీవ్రంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు ● మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని రహదారులకు తొలి ప్రాధాన్యత కల్పించడం ద్వారా ప్రజలకు మెరుగైన సమర్థవంతమైన రహదారులను కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవ నాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు గుంతల %-% గోతుల రహిత రహదారుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు.. నేడు విజయవాడలోని ఈఎన్సీ కార్యాలయంలో పనులపై ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం. టీ కృష్ణబాబుతో కలిసి మంత్రి సమీక్షిం చారు.. ఈ సందర్భంగా రహదారుల స్థితి గతులపై అధికా రులు, కాంట్రాక్టర్లతో స్వయంగా మంత్రి మాట్లా డారు.. పనులు జాప్యం కావడంతో క్షేత్రస్థాయిలో ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు మంత్రి సూచించారు.. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు త్వరతగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని, కాబట్టి మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని వారిని కోరారు. అదే సమయంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడవద్ద న్నారు. ప్రాజెక్టు కింద తగ్గించిన పనులకు సంబంధించి కొత్త అంచనా వ్యయంతో కూడిన నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.. అదే క్రమంలో కాంట్రాక్టర్లకు సంబంధించి బ్యాంకు గ్యారెంటీ విషయంలో వెసులుబాటు కల్పించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు.. రహదారులను కుదించే క్రమంలో వంతెనలు, కల్వర్టులు మినహాయించి, కేవలం రహదారుల నిర్మాణం చేపట్టి, యాక్సి డెంట్‌లకు ఆస్కారం కల్పించే పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన రోడ్ల పనులను మా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పట్టాలెక్కించి, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు దాదాపు రూ. 239 కోట్ల మేర బిల్లులు చెల్లించా మన్నారు.. అయితే అనంతరం అనివార్య కారణాలతో పనుల్లో వేగం పుంజుకోలేదని తెలిపారు. రహదారుల పనులకు సంబంధించి రూ. 1680.97 కోట్లతో 85 %చీణదీ% రోడ్ల పనులను 682 కి.మీ కు కుదించడం జరిగింది.. అనంతరం కాంట్రాక్టర్ లతో మాట్లాడి నిలిచిన పనులను తిరిగి పట్టాలెక్కించడం జరిగింది.. ఇందులో ఇప్పటికే 546 కి.మీ మేర పనులు ప్రారంభించగా, 236 కి.మీ మేర పనులు పూర్తి చేయడం జరిగింది. ఇప్పటికే రూ. 932.99 కోట్ల మేర పనులు పూర్తి చేయడం జరిగింది. ఫేజ్ 1 కింద ఇప్పటి వరకు ఇప్పటి వరకు దాదాపు 747.98 కోట్ల పనులు పూర్తి చేసి, రూ. 434 కోట్ల మేర నిధులు కాంట్రాక్టర్లకు చెల్లించడం జరిగింది. రూ. 161 కోట్ల బిల్లులు సీఎఫ్ఎంఎస్ కింద ఇప్పటికే అప్ లోడ్ చేయడం జరిగింది. మరో దాదాపు 151 కోట్ల మేర బిల్లులు ఇంకా అప్ లోడ్ చేయాల్సి ఉంది. మొత్తంగా ఇప్పటి వరకు 44.49 % మేర పనులు పూర్తి చేశామన్నారు. అయితే దాదాపు 6 జిల్లాల్లో 50 శాతం కంటే తక్కువ పనులు మాత్రమే జరిగిన క్రమంలో ఆయా జిల్లాల్లో అధికారులు పనులు వేగం పెంచేందుకు మరింత దృష్టిసారించాలి. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ.. మార్చి 2026 లోపు పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. అదే సమయంలో తమ పెండింగ్ బిల్లులు త్వరితగతిన అందజేయాలని మంత్రికి విన్నవించారు. త్వరలో కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించి, ఆయా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని రహదారులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు.

# మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు

**● తీసుకువచ్చేలా ప్రణాళికల రూపకల్పన ● వేట సామర్థ్యాన్ని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ ● అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు ● సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్తలు, రాష్ట్ర అధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో చర్చలు ● 100 రోజుల ప్రణాళిక అమలుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకువచ్చేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికార యంత్రాంగం, శాస్త్రవేత్తలతో చర్చించారు. మత్స్యకారులలో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఉన్న అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. శుక్రవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో 100 రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖ శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలు అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని తెలిపారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం తదితర అంశాలపై విశాఖ సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఆయన సూచనలను అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింపజేస్తాం

**● బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ప్రధాని మోడీని కలుస్తాం ● బీసీ బిల్లు సాధనకై ఏపీ జేఏసీ ఏర్పాటు ● 26న విజయవాడ వేదికగా బీసీ కుల సంఘాల సమావేశం ● ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. మారేష్**



ఏపీ బ్యూరో/ప్రతినిధి: పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమని అందుకోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో త్వరలోనే కలుస్తామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎన్ మారేష్ స్పష్టం చేశారు. ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు డాక్టర్ ఎన్ మారేష్ సభా అధ్యక్షతన శుక్రవారం విజయవాడలో కుల సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. దాదాపు 40 సంఘాలు పాల్గొనడం జరిగింది. సమావేశంలో ఏకవాఖ్య తీర్మాణంగా పార్లమెంటులో బీసీ బిల్లుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతు ప్రకటించాలని కోరడం జరిగింది. ఈ నెల 26వ తేదీన విజయవాడ వేదికగా బిసి కుల సంఘాల సమావేశం నిర్వహించబోతున్నట్లు ఆ సమావేశంలో పార్లమెంటులో బీసీ బిల్లు సాధనకు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేశారు. ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని బీసీ సంఘాలను వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నేతలను రిటైర్డ్ ఐఏఎస్లను జడ్జిలను న్యాయవాదులను ఉద్యోగస్తులను కలుపుకొని పటిష్టమైన జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మాణం జరుగుతుందని తెలియజేస్తున్నాం. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ బీసీ బిల్లుకు చంద్రబాబు మద్దతు ఇవ్వాలని నేడు కేంద్ర ప్రభుత్వంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో బీసీ బిల్లు పై చర్చలు జరపాలని కోరుతున్నాము తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదిగే అవకాశం ప్రస్తుతం తరుణంలో ఉన్నదని ఓబీసీల గుండెల్లో చంద్రబాబు నాయుడు చిరస్థాయిగా మిగిలిపోతారని తెలియజేస్తున్నాం. అసెంబ్లీని సమావేశపరచి అసెంబ్లీలో బీసీ బిల్లు పై తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలో మద్దతు కూడగట్టాలని చంద్రబాబు గారికి బీసీ సంఘాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం వలన బీసీ సంఘాలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నాయని బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వతంత్రం వచ్చినట్లు అని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కులగన్నా ప్రక్రియ కొరత గజన పూర్తి చేసి పార్లమెంటులో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాం. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ బీసీ ఉద్యమం గల్లె నుండి ఢిల్లీ వరకు వివిధ దశల్లో ఉధృతం చేస్తామని బీసీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన న్యాయమైన వాటా కోసం అన్ని సంఘాలు ఏకతాటిపైకి రావాలని కోరుతున్నాను. నిష్పక్షపాతంగా కుల గణన జరిపించి వాస్తవ గణాంకాలు బయటకు వచ్చినప్పుడు మాత్రమే న్యాయస్థానాల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాము అంటే ఇష్టమైన జాయింట్ యాక్షన్ కమిటీని ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ సంఘాలను కలుపుకొని 26వ తేదీ జరగనున్న కుల సంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాను. జాతీయ బీసీ సంక్షేమ సంఘ కన్వీనర్ జక్కా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బీసీల ఉద్యమం కీలక దశకు చేరిందని బీసీలు అందరు స్వచ్ఛందంగా ఉద్యమానికి మద్దతు తెలపాలని బీసీ బిల్లుకు సంపూర్ణ సహాయ సహకారాలు చంద్రబాబు గారు అందించాలని నరేంద్ర మోడీతోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను 26వ తేదీ కుల సంఘాల సమావేశానికి కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిస్తున్నాను. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ సందీప్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ హయాంలోనే బీసీ బిల్లు సాధ్యమవుతుందని బీసీ లందరూ ఏకతాటిపై కొచ్చి బీసీ బిల్లు కోసం ఉద్యమించాలని కోరుతున్నాను. 26వ తేదీ కుల సంఘాల సమావేశం చరిత్రలో మిగిలిపోయే రీతిలో జరపబోతున్నామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆకునూరి సుబ్బారావు, ఎల్ల బాబు, నాగేంద్ర, వీరబాబు, శ్రీనివాసరావు, వంశీకృష్ణ, గురుమూర్తితో పాటు పలు కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ ప్రమాణ స్వీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు,హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ,అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబశివ ప్రతాప్,రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్ధసారథి,హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్,పలువురు రిజిస్ట్రార్లు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విశాఖ నం.1



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : విశాఖపట్టణం జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఆ దిశగా అధికారులంతా ప్రత్యేక కృషి చేయాలని స్థానిక ఎంపీ శ్రీభరత్ నిర్దేశించారు. ఎన్నో కంపెనీలు వస్తున్న నేపథ్యంలో మౌలిక వసతులు అభివృద్ధి చేయటంలో, వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చటంలో, నిర్దేశిత లక్ష్యాలు సాధించటంలో ప్రథమ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన దిశా (జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ- మానటరింగ్ కమిటీ) సమావేశంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతెన్నులపై, క్షేత్రస్థాయి పరిస్థితులపై సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్తు కార్యాచరణ, ఇతర అంశాలపై చర్చించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యల గురించి అధికారులను ఆరా తీశారు. ముందుగా అజెండా అంశాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా అధికారులు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను క్షుణ్నంగా పరిశీలించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. విశాఖ పార్లమెంటు స్థానం పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని, ముఖ్యంగా జాతీయ రహదారులను.. నగర రహదారులకు అనుసంధానం చేసే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న పథకాల తాలూక ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, కొత్తగా ప్రవేశపెట్టబోయే పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. గృహ నిర్మాణ పథకాల్లో ప్రగతి సాధించాలని, పీఎం సూర్యఘర యూనిట్లను ఎక్కువ సంఖ్యలో నెలకొల్పాలని, రాజీవ్ గృహకల్పలో మిగిలిపోయిన ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని, ఇప్పటికే అనధికారికంగా ఉంటున్న వారిని బయటకు పంపించేయాలని సూచించారు. అభివృద్ధి పేరుతో తవ్వుతున్న రోడ్లను నిర్ణీత కాలంలో పూడ్చివేయాలన్నారు. టిడ్కో గృహ సముదాయాల్లో వసతులు కల్పించాలన్నారు. విద్యా పరంగా కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటీపడి పని చేయాలని నిర్దేశించారు. అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్ మెంట్ పరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వర్కింగ్ వుమెన్స్ వసతి గృహాలను త్వరితగతిన పట్టాలెక్కించాలన్నారు. మేజిక్ డ్రైన్లను నిర్మించాలని, వాటి ద్వారా కలిగే ఫలితాలను పరిశీలించి నివేదించాలని కలెక్టర్ కు చెప్పారు. తుఫానులు, వర్షాల సమయంలో రక్షణ ఉండేలా గ్రేట్ గ్రీన్ వాల్ పేరుతో నాటే మొక్కల విధానాన్ని కొనసాగించాలన్నారు. క్రీడలకు అనుగుణంగా వసతులను కల్పించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన పనులను కాలానుగుణంగా చేపట్టాలని, 24ల7 టాప్ వాటర్ ఇచ్చేలా ప్రణాళికలు రచించి చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

**జలవనరుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి...**

జిల్లాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని జలవనరులను సంరక్షించాలని, భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎంపీ ఆదేశించారు. అమృత్, జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీరు అందించాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన వివిధ ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుతం ఎలాంటి ఫలితాలు వచ్చాయని ఆరా తీశారు. వర్షపు నీటిని ఆదా చేయాలని, టెర్రాస్ గార్డెనింగ్ ను ప్రోత్సహించాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించాలని, చెత్తా చెదారం వేయకుండా ఎక్కడకక్కడ డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

## అద్దంకికి డయాలసిస్ ఏఆర్టీ కేంద్రాలు

**● త్వరలోనే అందుబాటులోకి రానున్న రెండు కేంద్రాలు ● నాణ్యమైన వైద్యసేవల దిశగా కూటమి ప్రభుత్వం ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



అద్దంకి: అద్దంకి నియోజక వర్గానికి 5 బెడ్ల డయాలసిస్, ఏఆర్టీ కేంద్రాలు మంజూరై నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ రెండు కేంద్రాలు అద్దంకికి మంజూర య్యాయని పేర్కొన్నారు. త్వరలోనే ఈ రెండు కేంద్రాలకు అవసరమైన పనులు చేపడతామని, వీలైనంత త్వరలో వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. డయాలసిస్ కేంద్రం ద్వారా కిడ్నీ రోగులకు, ఏఆర్టీ కేంద్రం ద్వారా హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. ఈ రెండు కేంద్రాలకు సంబంధించి భవనం నిర్మాణాలు, ఆధునిక వైద్య పరికరాలు, అవసరమైన ఇతర వసతులు కల్పించేందుకు తగిన చర్యలు చేపడుతామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పటివరకు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే... అద్దంకిలోనే సేవలు పొందవచ్చని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అద్దంకికి డయాలసిస్, ఏఆర్టీ కేంద్రాలను మంజూరు చేసినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.



"సృజనాత్మకతకు చెత్త శత్రువు స్వీయ సందేహం."
సిల్వియా ప్లాత్



"సృష్టించాలనే కోరిక మానవ ఆత్మ యొక్క లోతైన కోరికలలో ఒకటి."
డైటర్ ఎఫ్. ఉచ్ట్‌డార్ఫ్



"ఏదైనా కళను అభ్యసించడం, ఎంత బాగా లేదా చెడుగా ఉన్నా, మీ ఆత్మను అభివృద్ధి చేయడానికి ఒక మార్గం. అలాగే చేయండి."
కర్ట్ వోన్నెగట్



# రబీ సీజన్ ముందస్తు సన్నద్ధతపై రాష్ట్ర స్థాయి సదస్సు

- సమావేశములో పాల్గొన్న వ్యవసాయ ప్రత్యేక కార్యదర్శి బుడితి రాజశేఖర్
- రబీ పంటలకు శాస్త్రీయ సిఫారసులకనుగుణంగా సజావుగా ఎరువుల సరఫరా, పంపిణీకి సిద్ధమైన ప్రణాళిక
- సదస్సులోవ్యవసాయ సంచాలకులు డా. మనజీర్ జిలానీ సమూన్ 26 జిల్లాల వ్యవసాయాధికారులు మరియు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ లు

తాడేపల్లిః శుక్రవారం నాడు తాడేపల్లి లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి సమావేశమందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యములో రాష్ట్ర స్థాయి రబీ సీజన్ సన్నద్ధత సమావేశం జరిగింది .ఈ రబీ సీజన్ నుండి రైతాంగానికి మేలు చేసేలా గుణాత్మక మార్పులను జోడించి మరింత బలోపేతమైన లిఎరువుల సరఫరా విధానం మరియు ఈ పంటలి విధానంపై ఉన్నతాధికారులు జిల్లా అధికారులతో అవగాహన కల్పించారు .

సుదీర్ఘముగ, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు వాటిపై చర్చించారు. వారు సమావేశంలో ఈ కింది విషయాలను తెలియచేశారు . ఎరువుల లభ్యత ,పంపిణీలో గత ఖరీఫ్ సీజన్లో లిఐవిఆర్ఎస్లి ద్వారా చేపట్టిన సర్వే లో సంతృప్తి స్థాయి పశ్చిమ గోదావరి జిల్లాకు లభించిందని ,ఆ విధముగా అన్ని జిల్లాలు ఈ రబీ సీజన్ లో ఎరువుల లభ్యత పై ఆ జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లకు రబీలో మెరుగైన ఎరువుల పంపిణీ విధానం యొక్క అమలు చేసే పద్ధతిని స్వయము గా తెలియచేయాలన్నారు .

రైతు యొక్క ఆధార్ నెంబర్ ద్వారా వెబ్ ల్యాండ్ లో రైతు భూ కమతము మరియు యన్ జి రంగా వ్యవసాయ యూనివర్సిటీ ఎరువుల సిఫారసుకు అనుగుణముగా పంటల దశల వారీగా ఎరువుల కేటాయింపు జరుగుతుందని తెలిపారు .రైతు తనకు వచ్చిన ఓటీపీ ను నమోదు చేయవలసివుంటుందని తెలిపారు . ప్రతి ఒక్క జిల్లా అధికారి జిల్లా,మండల ,గ్రామ స్థాయి వరకు సాగులో ఉన్న పంటలు ,వాటి దశను బట్టి ఏ మేరకు ఎరువులు అవసరమో సాంకేతికంగా విశ్లేషణ చేసుకుంటూ ,ఎరువుల ఇండెంట్ పెట్టాలని ఆదేశించారు.పంట కాలం చివరి వరకు ఎరువులను నిల్వ చేయకుండా తగినంత మేర మాత్రమే కోరాలన్నారు .తద్వారా అవసరం ఉన్న చోట ఎరువులను సర్దుబాటు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.




ఎరువుల ప్రారంభ నిల్వలు ఐఎఫ్ఎంస్ , సీఎంఎఐడి,క్షేత్ర స్థాయిలో మూడు చోట్ల ఒకే రకముగా ఉండాలని ఆదేశించారు. అక్టోబర్ 23 కల్లా ఎరువుల అంతిమ నిల్వలను సరిచేసుకోవాలన్నారు . గత ఖరీఫ్ లో యూరియా సరఫరాలో ఇబ్బందులు ఏర్పడిన శ్రీకాకుళం , కృష్ణా, యన్ టి ఆర్ జిల్లా వ్యవసాయ అధికారులను వారి అనుభవాలను సభకు తెలియచేశారు .రబీ నుండి ఎరువుల కొనుగోలుకు తప్పనిసరి గా రాష్ట్ర ప్రభుత్వ తయారీ ఆప్ ద్వారా విక్రయాలు జరపాలని , వాటి పనిచేసే విధానాన్ని ఎస్ ఈ బాలసుబ్రమణ్యం తెలియచేశారు . కృపదాస్ సంయుక్త సంచాలకులు వందన సమర్పణ చేశారు

## ఐటి హబ్‌గా విశాఖి

### గూగుల్ సెంటరు ఏర్పాటు పట్ల హర్షం - నకిలీ మద్యంలో దోషులందరూ జైలుకు : శాప్ చైర్మన్

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :** వైజాగ్‌కు గూగుల్ సెంటర్ రావ డం దేశానికే గర్వకారణమైతే ఏపీకి మరో సువర్ణాధ్యా యం అని శాప్ చైర్మన్ ఏ రవి నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టు బడుల ప్రవాహం మొదలైందని పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే పెట్టుబడి పెడతాం అనే పరిస్థితి ప్రస్తుతం నెలకొందన్నారు. ఒకప్పుడు ఐటీ అంటే హైదరాబాద్, చెన్నై, బెంగళూ రు గుర్తుకు వచ్చేవని, రానున్న రోజుల్లో వైజాగ్ ఐటీ హబ్ గా నిలుస్తుందన్నారు.గూగుల్ డేటా సెంటర్ ఎనౌన్స్ చేయగానే రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపారని, కానీ రాష్ట్ర వినాశనం కోరుకునే వారు మాత్రమే వ్యతిరేకం గా మాట్లాడుతున్నారని విమర్శించారు. వైజాగ్ లో ఈ గూగుల్ సెంటర్ తో ప్రత్యక్షం గా పరోక్షంగా లక్షల మంది ఉపాధి పొందుతారని, దేశానికే తలమానికంగా విశాఖ లో గూగుల్ నిలవనుందన్నారు. పరిశ్రమలను ఎవరు ఆపలేరు అన్నారు. కర్నూ లులో జీఎస్టీ సభ విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. నకి లీ మద్యం పాపం వైసీపీదే అని, మద్యం కుంభకోణంలో ఎవరు ఉన్నా వదిలేది లేదన్నారు., నకిలీ మద్యం తయారుచేసే జనార్ధన్ ఇప్పటికే జైలు కు వెళ్లాడని, ఇంకా ఎవరైతే నకిలీ మద్యం లో పాత్ర ఉందో అందరూ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.




AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

**"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఒల్ప్ ఏప్రిల్ 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది.** అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660000764351, నందేటి జయమ్మ, నందేటి అంజనేయులు | 23-Sep-24 Rs. 8,18,663/- 13-సెప్టెంబర్-24 నాటికి ఎనిమిది లక్షల పద్దెనిది వేల ఆరు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | పెనమకూరు గ్రామం పెనమకూరు గ్రామపంచాయతీ ప్రాంతంలో ఉన్న సర్వే నెం. 292-8 బేరింగ్ డోర్ నెం 2-0లో 140.0 చదరపు గజాల స్థలం తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామ సచివాలయ ఉప రిజిస్ట్రీ కృష్ణా జిల్లా ఉత్తర సరిహద్దులో ఉంది: పశ్చిమాన ప్రొ వర్పర్ల రోడ్, పశ్చిమాన తూర్పు: నాన్‌పర్ల రోడ్డు, విశ్వనాదపల్లి నాగేశ్వరరావు, దక్షిణం: నందేటి సుభా రావు ఆస్తి |
| (Loan A/C No.) 22660000645527, సలగాలి నాగాంజనేయులు, బందెల నిఖిల | 30-Sep-24 Rs. 10,30,614/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల ముప్పై వేల ఆరు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | కాటూరు గ్రామం కాటూరు గ్రామపంచాయతీ ప్రాంతంలో ఉన్న R S నెం 811/6Aలో 145.0 చదరపు గజాల స్థలంలో ఉన్న ఆస్తి ఉయ్యూరు మండలం వుయ్యూరు సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా తూర్పు సరిహద్దులో ఉంది: అల్లూరి తిరుమలరావు ఆస్తి 50.0 పశ్చిమం , ఉత్తరం: గుర్రం సూరి బాబు మరియు ఇతరుల ఆస్తి 60.0 లింకులు , దక్షిణం: పంచాయత్ బజార్ 60.0 లింకులు |
| (Loan A/C No.) 24660000242812, కవిలికట్ట నాగేంద్ర బాబు, కవిలికట్ట సంతోషి కుమారి | 01-Feb-25 Rs. 6,58,261/- 16-జనవరి-25 నాటికి ఆరు లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 13-Oct-25 | 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిపై ఆస్తి, ఆర్.ఎస్.నెం.170, బేరింగ్ డోర్ నెం.5-56, ఆర్ సి సి భవనం, కుమ్మమూరు గ్రామం, కుమ్మమూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, తోట్లవల్లూరు మండలం, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా సరిహద్దులో ఉంది. తూర్పు: ఎ. వెంకటేశ్వరరావు ఆస్తి, పశ్చిమం: ఎం, రాజు ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: కె. సుబ్బారావు ఆస్తి. |
| (Loan A/C No.) 22660000081317 & 23660001375035, కోట జేజి బాబు, కోట సుధారాణి | 29-Apr-25 Rs. 10,61,432/- 25-ఏప్రియల్-25 నాటికి పది లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | ఆ మొత్తం భాగం మరియు స్థిరాస్తి పార్శిల్ సంఖ్య. విస్తీర్ణం 0.03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాలు లేదా 121.40 చదరపు మీటర్ల నివాస స్థలం RCC రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం అందులో ఉంది (R.S. నెం. 426/1A గ్రామ రెవెన్యూ అధికారి, వణుకూరు మరియు గ్రామ సర్వేయర్ జారీ చేసిన సర్టిఫికేట్ ప్రకారం) డోర్. నెం. 7-56, వార్డ్ నెం. 7, పాత అసెస్‌మెంట్ నెం. 1016, పాత డోర్. నెం. 6-38, ప్రస్తుత డోర్. నెం. 6-42, వణుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ ప్రాంతం యొక్క ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 829, పెనమలూరు మండల్ కంకిపాడు సబ్ రిజిస్ట్రీ , కృష్ణా జిల్లా తూర్పు సరిహద్దులుగా ఉంది: గోగులమూడి బాబు రావు మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం: 4 అడుగుల వెడల్పు మరియు 2 అడుగుల ఉత్తర మార్గం, ప్రొకు 2 అడుగుల వెడల్పు దోమవరపు జగ్గమ్మ మరియు ఇతరులు |
| (Loan A/C No.) 23660000575876, మొహమ్మద్ హతీక బేగం, మొహమ్మద్ ఆరిఫ్ బాషా | 08-May-25 Rs. 7,05,620/- 08-మే-25 నాటికి ఏడు లక్షల ఐదు వేల ఆరు వందల ఇరవై రూపాయలు మాత్రమే | 13-Oct-25 | వుయ్యూరు రెవెన్యూ గ్రామం వుయ్యూరు గ్రామ పంచాయితీ ఏరియాలో ఉన్న R S నెం. 135/2Bలో 90.1 చదరపు గజాల స్థలం ప్రకటనపై ఆస్తి ఉయ్యూరు మండలం వుయ్యూరు సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా వీయింగ్ సరిహద్దులో ఉంది. తూర్పు: షేక్ నసీమా బేగం ఆస్తి 48.0 లింక్‌లు, పశ్చిమం: పంచాయతీ బజార్ 44.0 లింక్‌లు, ఉత్తరం: దంపిటల్ పెద వెంకటేసు ఆస్తి 41.0 లింక్‌లు, దక్షిణం: పంచాయతీ బజార్ 40.0 లింక్‌లు |
| (Loan A/C No.) 24630000009342, ములగలపల్లి లక్ష్మి, ములగలపల్లి కుమారస్వామి | 08-May-25 Rs. 12,43,264/- 08-మే-25 నాటికి పన్నెండు లక్షల నలభై మూడు వేల రెండు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | కుమ్మమూరు గ్రామం కుమ్మమూరు గ్రామపంచాయతీ ప్రాంతం తోట్లవల్లూరు మండలం వుయ్యూరు సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా తూర్పు సరిహద్దులో ఉంది: జిల్లా పరిషత్, జిల్లా పరిషత్, జిల్లా పరిషత్ రోడ్డు, జిల్లా పశ్చిమ రూపర్ రోడ్డు, కుమ్మమూరు గ్రామం వద్ద ఉన్న R S నెం 170 సమీపంలోని డోర్ నెం 5-54లో 411.4 చదరపు గజాల స్థలం. బద్దె నాగేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: ములగపల్లి రామ కృష్ణ ఆస్తి |
| (Loan A/C No.) 24660000382587, కొడాలి మార్తమ్మ, కొడాలి నాగేశ్వరరావు | 08-May-25 Rs. 9,54,945/- 08-మే-25 నాటికి తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | సౌత్ వల్లూరు శివారు భద్రిరాజుపాలెం గ్రామం దక్షిణ వల్లూరు గ్రామపంచాయతీ ప్రాంతం తోట్లవల్లూరు మండలం వుయ్యూరు సబ్ రిజిస్ట్రీ వద్ద ఉన్న R S నెం 273-9లో 145.0 చదరపు గజాల స్థలంలో Rcc బిల్డింగ్ మరియు అడ్మెజర్ ఉన్న ఆస్తి: కృష్ణా జిల్లాకు తూర్పు సరిహద్దులో ఉన్న వల్లురు: పశ్చిమాన గాంధీ జిల్లా. వల్లూరి రాగ్ హవమ్మ , దక్షిణం: వల్లూరి అంకుల ఆస్తి |
| (Loan A/C No.) 23660002063595, వేల్పూరి రవి, వేల్పూరి సుప్రియ | 11-Jun-25 Rs. 5,83,573/- 04-జూన్-25 నాటికి ఐదు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | 145.2 చదరపు గజాల స్థలంలో Rcc భవనం ఆస్తి. ఆర్.ఎస్. No.314/2, Asst.No.537, బేరింగ్ డోర్ నం. 3-124 పెనమకూరు గ్రామం వద్ద ఉంది, పెనమకూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, తోట్లవల్లూరు మండలం, వుయ్యూరు సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా సరిహద్దులుగా ఉంది: తూర్పు: ఉత్తరం: వేల్పురి ఆస్తి, సేపర్ జీ, పశ్చిమం: వేల్పురి యొక్క ఆస్తి, ఉత్తరం, పశ్చిమం: శ్రీకాకుళపు పాములు ఆస్తి |
| (Loan A/C No.) 24660001793236, మట్టపూడి సుబ్బారావు, మట్టపూడి ఆషాలత | 11-Jun-25 Rs. 7,58,175/- 04-జూన్-25 నాటికి ఏడు లక్షల యాభై ఎనిమిది వేల నూట డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | 173 చదరపు గజాల విస్తీర్ణంలో నివాస స్థలం, RCC పైకప్పు గల నివాస భవనం, అందులో అన్ని హక్కులతో కూడిన R S నెం, 293-10A డోర్ నెం. 4-741 అసెస్‌మెంట్ నెం. 741 సౌత్‌వల్లూరు గ్రామం భద్రిరాజుపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం తోట్లవల్లూరు మండలం ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కృష్ణ జిల్లా మరియు సరిహద్దు తూర్పు: పచ్చిగల్ల యేలేషా ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: వల్లూరు చందు ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు |
| (Loan A/C No.) 24660001485066, కర్రె మనీష, కర్రె పరంధామయ్య | 11-Jun-25 Rs. 8,55,063/- 04-జూన్-25 నాటికి ఎనిమిది లక్షల యాభై ఐదు వేల అరవై మూడు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | 144 చ.మీ. గజాలు లేదా 120.38 చ.మీటర్ల Rcc & Acc రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌తో పాటు నివాసస్థలం యొక్క మీటర్లు అన్ని హక్కులతో కూడిన R S నెం. 54/7 డోర్ నెం. 1- 186 అసెస్‌మెంట్ నెం. 121 గురివిందపల్లి గ్రామం గుర్విందపల్లి గ్రామ పంచాయితీ ప్రాంతంలో తోట్లవల్లూరు మండలం వుయ్యూరు సబ్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా మరియు సరిహద్దు. తూర్పు: ఇల్లు మద్దుల రోసమ్మ, పడమర: ఇల్లు కర్రె సుబ్బారావు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ఇల్లు ములగలపల్లి వెంకటేశ్వరరావు. |
| (Loan A/C No.) 24660001035874, వేపూరి శివ రామ కృష్ణ, వేపూరి ప్రసన్న | 22-Aug-25 Rs. 10,78,239/- 20-ఆగస్టు-25 నాటికి పది లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే | 13-Oct-25 | 150 చదరపు గజాల విస్తీర్ణం లేదా 125.41 చదరపు మీటర్ల నివాస స్థలం, RCC పైకప్పు గల నివాస భవనంతో సహా, అన్ని హక్కులతో కూడిన R S నెం. 170/7 డోర్ నెం. 2-91/1 అసెస్‌మెంట్ నెం. 124 (217) తోట్లవల్లూరు గ్రామంలో తోట్లవల్లూరు గ్రామ పంచాయతీ ప్రాంతం తోట్లవల్లూరు మండలం ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కృష్ణ జిల్లా మరియు తూర్పున సరిహద్దు: తలారి రామకృష్ణ ఆస్తి, పశ్చిమాన: 6 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం మరియు పెద్దు గోపాలరావు ఆస్తి, ఉత్తరాన: మేకల వీరబాబు ఆస్తి, దక్షిణాన: కొలుకొండ సుబ్బారావు ఆస్తి |
| (Loan A/C No.) 24660001840499, వెలిసెల ఇస్సాకు, అనిత వెలిసెల | 01-Jul-25 Rs. 10,71,992/- 30-జూన్-25 నాటికి పది లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంబై రెండు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | 96.8 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణంతో కూడిన బేరింగ్ డోర్ నెం.1-180, అసెస్‌మెంట్ నెం.180, ఆర్.ఎస్.నెం.102/1 గంగూరు గ్రామం, గంగూరు గ్రామ పంచాయతీ, పెనమలూరు మండలం, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కృష్ణా జిల్లా మరియు సరిహద్దు తూర్పు: ఆస్తి వెలిశాల భీమయ్య మరియు మాలో 5వ వంతు మందికి చెందినది ఉమ్మడి ఆస్తి దాతలు 1-6, పశ్చిమం: ఆస్తి అబ్దుల్ ఖుద్దూస్‌కు చెందినది, ఉత్తరం: ఉమ్మడి ఉమ్మడి మార్గం ప్రక్కనే ఉన్న ఆస్తి అబ్దుల్ ఖుద్దూస్‌కు చెందినది, దక్షిణం: ఆస్తి అబ్దుల్ జాఫర్‌కు చెందినది |
| (Loan A/C No.) 24630000036990, చింతలపూడి నాగ శివయ్య, చింతలపూడి శ్రావణి | 01-Jul-25 Rs. 15,59,060/- 25-జూన్-25 నాటికి పదిహేను లక్షల యాభై తొమ్మిది వేల అరవై రూపాయలు మాత్రమే | 13-Oct-25 | ఆ మొత్తం భాగం మరియు 1/2 స్థల పార్శిల్ పేర్కొనబడని ఉమ్మడి వాటా హక్కు 45 చదరపు గజాలు లేదా మొత్తం 90 చదరపు గజాలు లేదా 37.62 చదరపు మీటర్ల స్థలంలో 75.24 చదరపు మీటర్ల స్థలం RCC రూఫ్డ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు నివాస భవనంతో కలిపి "శ్రీ వెంకట రమణ" పేరు మరియు శైలిలో ఉన్న స్తంభ ప్రాంతంలోని మొదటి అంతస్తు నివాస భవనం 400 చదరపు అడుగుల డెకండ్ ఫ్లోర్ స్తంభం 250 చదరపు అడుగుల R.S.Nos 699/1, 700, 705/1, ప్లాట్ నం.5B, డోర్ నం. 7-1/5A, అసెస్‌మెంట్ నం. 1144001743, వుయ్యూరు గ్రామం, వుయ్యూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, వుయ్యూరు మండలం, వుయ్యూరు సబ్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా మరియు సరిహద్దు. తూర్పు: 1.33 అడుగుల వెడల్పు రోడ్డు 2.మెట్లు మరియు సాధారణ కారిడార్, పశ్చిమం: 1. ప్లాట్ నెం.5Cలోని ఆస్తి, 2. ఓపెన్ టు స్కై, ఉత్తరం: 1. ప్లాట్ నెం.5Aలోని ఆస్తి, 2. ఓపెన్ టు స్కై, దక్షిణం: 1. కాంపౌండ్ వాల్ 2. ఓపెన్ టు స్కై |
| (Loan A/C No.) 23630000098143, కుంభగిరి సుధీర్ కుమార్, కుంభగిరి బాల రమ్య | 25-Feb-25 Rs. 51,96,365/- 24-ఫిబ్రవరి-25 నాటికి యాభై ఒక్క లక్షల తొంబై ఆరు వేల మూడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 13-Oct-25 | 224 చదరపు గజాల విస్తీర్ణం 187.293 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సి భవనంతో కలిపి 442 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో ఉంది, ఇందులో ఆర్ఎస్ నెం. 636/1 అసెస్‌మెంట్ నెం. 1144002244 డోర్ నెం. 11-174 ఉయ్యూరు గ్రామంలోని నగర పంచాయతీ ప్రాంతంలో ఉయ్యూరు సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా తూర్పున సరిహద్దుగా ఉంది: పంచాయతీ బజార్, పశ్చిమాన: సీఎంబీఎం కాంపౌండ్ వాల్, ఉత్తరాన: వల్లూరు వెంకటేశ్వరరావు ఆస్తి, దక్షిణాన: వన్నెంరెడ్డి పూర్ణచంద్ర ఆస్తి |

తేది : 17/10/2025
స్థలం : కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ | తనఖా పెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|---|
| (Loan A/C No.) 23660001076198, దగని రాజ్ కిరణ్, దగని చిరంజీవులు | 04-Apr-25 Rs. 7,53,558/- 26-మార్చి-25 నాటికి యాభై ఒక్క లక్షల తొంబై ఆరు వేల మూడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | 96.6667 చదరపు గజాల భూమిపై ఆస్తి., సర్వే నెం.122లో, బేరింగ్ డోర్ నెం.2-33 బొడ్డపాడు గ్రామం, బొడ్డపాడు గ్రామపంచాయతీ ప్రాంతం, తోట్లవల్లూరు మండలం, బొడ్డపాడు గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా బేరింగ్ బౌండ్ ద్వారా ఉంది. తూర్పు: తాడి వెంకటేశ్వరరావు ఆస్తి, పశ్చిమం: పంచాయతీ బజార్, ఉత్తరం: ఆస్తి శీలం మేరీ, దక్షిణం: పంచాయతీ రోడ్డు |
| (Loan A/C No.) 22660001118602, కుందేటి సుధాకర్ బాబు, కుందేటి రమ్య | 15-May-24 Rs. 12,85,177/- 02-మే-25 నాటికి పన్నెండు లక్షల ఎనభై ఐదు వేల నాట డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | R.S.నెం.125-10లో 86.0.చదరపు గజాలు, 552 చదరపు అడుగులు, అసిస్ట్ నెం.895, బేరింగ్ డోర్ నెం.1-93/1, కుందేరు గ్రామం, కంకిపాడు సబ్, కంకిపాడు మండలం, కంకిపాడు మండలం, కుందేరు గ్రామం వద్ద ఉంది కృష్ణ జిల్లా. తూర్పు: 10 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం, పశ్చిమం: కుండేటి వెంకటేశ్వరరావు మరియు భాస్కరరావు ఆస్తి, ఉత్తరం: కుండేటి రఘునాధ రావు నిష్పత్తి, దక్షిణం: వేణుకూరు రావు నిష్పత్తి |
| (Loan A/C No.) 24660002009687, వనబత్తిన కుమారి, వనబత్తిన శ్రీనివాసరావు | 11-Aug-25 Rs. 3,29,711/- 11-ఆగస్టు-25 నాటికి మూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల పదకొండు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | గొల్లగూడెం గ్రామం గొల్లగూడెం గ్రామపంచాయతీ ప్రాంతం కంకిపాడు మండలం కంకిపాడు సబ్ రిజిస్ట్రీలో రూ. 396/3 అసిస్ట్ నెం. 25 బేరింగ్ డోర్ నెం. 1-25లో 145.2 చదరపు గజాల అడ్మిషన్ కృష్ణా జిల్లా ఉత్తరాన తూర్పు సరిహద్దులో ఉంది: అన్నవ బాల స్వామీ తూర్పు సరిహద్దులో ఉంది: కుమార స్వామి ఆస్తి: మద్ద అంజయ్య ఆస్తి, దక్షిణం: పంచాయితీ రోడ్డు |
| (Loan A/C No.) 23660002292643, గండికోట గోపానాథ్, గండికోట నాగంజలి | 28-Feb-25 Rs. 9,04,462/- 24-ఫిబ్రవరి-25 నాటికి తొమ్మిది లక్షల నాలుగు వేల నాలుగు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | 189.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి ప్రకటనపై ఆస్తి. గజాలు R.S నం. 460/5లో వార్డ్ నెం. 9 బేరింగ్ డోర్ నెం. 9-87 బుద్దవరం గ్రామం బుద్దవరం గ్రామ పంచాయతీ ఏరియా గన్నవరం మండలం గన్నవరం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా వద్ద ఉంది. తూర్పు: పంచాయతీ రావు 40.0 అడుగులు, పశ్చిమం: సదరబోయిన ఏడుకొండలు ఆస్తి 40.0 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 42.6 అడుగులు, దక్షిణం: కాసిం ఇస్రాయేలు ఆస్తి 42.6 అడుగులు. |
| (Loan A/C No.) 24660001946980, కొండ్రు నక్షత్రం, కొండ్రు రాజేష్ | 11-Jun-25 Rs. 8,59,410/- 04-జూన్-25 నాటికి ఎనిమిది లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల పది రూపాయలు మాత్రమే | 14-Oct-25 | 170 చదరపు గజాల విస్తీర్ణం లేదా 142.137 నివాస స్థలం, అందులో RCC పైకప్పు గల నివాస భవనంతో సహా, అన్ని హక్కులతో కూడిన సౌలభ్య హక్కులు రూ. నెం. 91 డోర్ నెం. 2-89 అసెస్‌మెంట్ నెం. 216 కోడూరుపాడు రెవెన్యూ గ్రామం కోడూరుపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం బాపులపాడు మండలం కనుమోలు సబ్ రిజిస్ట్రార్ మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్ కృష్ణ జిల్లా మరియు తూర్పు నుండి పడమర అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణ అడుగులు కొలతతో సరిహద్దుగా ఉంది. పూర్తిగా చదరపు అడుగు తూర్పున కొండ్రు జోజికి చెందినది: పంచాయతీ రోడ్డు, పడమర: ఇల్లు కొండ్రు జోజికి చెందినది, ఉత్తరం: స్థలం మోట్రు బాబు రావుకి చెందినది, దక్షిణం: ఇల్లు కొండ్రు రాధాకి చెందినది. |
| (Loan A/C No.) 23660000150626, పెట్ల జమంలయ్య, పెట్ల ధనలక్ష్మీ | 24-Dec-24 Rs. 5,39,444/- 12-డిసెంబర్-24 నాటికి ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | పరిటాల గ్రామం పరిటాల 2 పంచాయితీ ఏరియాలో ఉన్న సర్వే నెం 509-2 బేరింగ్ డోర్ నెం 10-199లో 95.5208 చదరపు గజాల స్థలంలో ఉన్న ఆస్తి కంచికచెర్ల మండలం పరిటాల2 గ్రామ సచివాలయం సబ్ రిజిస్ట్రీ: కృష్ణా జిల్లా బేరింగ్‌లోని శివాలయ జిల్లా తూర్పు బైరింగ్ బైరౌండ్, శివాలయ పశ్చిమ ప్రాంతం. సిసి రోడ్, ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: వెల్లేపు బాబు రావు ఆస్తి |
| (Loan A/C No.) 22660000884076, కొర్ర నాగేంద్ర బాబు, కొర్ర శివమ్మ | 30-Sep-24 Rs. 6,79,527/- 13-సెప్టెంబర్-24 నాటికి ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | జూపూడి గ్రామంలో 96.8 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం యొక్క ఆస్తి రూ. 43/9 2-62 జూపూడి గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా తూర్పు సరిహద్దులో ఉంది: కొర్రా బాలాజీ ఆస్తి, పశ్చిమం: బజార్, ఉత్తరం: ఈ ఆస్తి మరియు బి దర్శి మధ్య 4 అడుగుల వెడల్పు గల ఉమ్మడి మార్గం, దక్షిణం: బనావత్ మునే ఆస్తి |
| (Loan A/C No.) 24660001395275, దరం గోపాలరావు, దరం సరిత | 08-Jul-25 Rs. 7,34,297/- 08-జూలై-25 నాటికి ఏడు లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల తొంబై ఏడు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | జూపూడి గ్రామం జూపూడి గ్రామ పంచాయతీ ప్రాంతం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ ఉత్తరప్రదేశ్ జిల్లా సరిహద్దులో ఉన్న R.S. నెం. 43/3 బేరింగ్ డోర్ నెం. 3-130 లో 72.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం. తూర్పు: పంచాయతీ రోడ్డు 19.5 అడుగులు, పశ్చిమం: ఇతరుల ఆస్తి 19.5 అడుగులు, ఉత్తరం: బనవతు దుర్గా నాయక్ ఆస్తి 33.5 అడుగులు, దక్షిణం: బనవతు జగన్నాధ్ నాయక్ ఆస్తి 33.5 అడుగులు. |
| (Loan A/C No.) 23660001582235, షేక్ నాగులు, షేక్ మస్తాన్ బీ | 27-Mar-25 Rs. 6,09,953/- 26-మార్చి-25 నాటికి ఆరు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | దాములూరు గ్రామం దాములూరు గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న 96.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి భవనం యొక్క ఆస్తి ఆర్ఎస్ నెం. 5/3 అసిస్టెంట్ నెం. 583 బేరింగ్ డోర్ నెం. 4-97 ఇబ్రహీంపట్నం మండలం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ ఎన్.టి.ఆర్ జిల్లా సరిహద్దు తూర్పు: షేక్ రసూల్ బి ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: షేక్ మస్తాన్ ఆస్తి, దక్షిణం: షేక్ నాగుల్ ఆస్తి |
| (Loan A/C No.) 23660001970545, మొగులూరి వైకుంఠం, మొగులూరి స్వరూపరాణి | 30-Sep-24 Rs. 5,71,798/- 13-సెప్టెంబర్-24 నాటికి ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 14-Oct-25 | కేతనకొండ గ్రామం కేతనకొండ గ్రామపంచాయతీ ప్రాంతంలో ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ ఉప రిజిస్ట్రీ వద్ద ఉన్న సర్వే నెం 83 బేరింగ్ డోర్ నెం 4-42లో 120.5069 చ.గజము గల ఆస్తి మరియు భూమి ప్రమాణం ఎన్టీఆర్ జిల్లా ఉత్తర జిల్లాకు సరిహద్దుగా ఉంది: ప్రొ మోహనతి రోడ్డు, తూర్పు: వెస్ట్: పంచాయితీ రావు మొగులూరి బాలస్వామి, దక్షిణం: పంచాయతీ రోడ్డు |
| (Loan A/C No.) 23660000593122, గరిసెపల్లి శివ నాగ ఫణీంద్ర, సీమ దేవి, గరిసెపల్లి వెంకట రమణ | 11-Jun-25 Rs. 10,53,252/- 04-జూన్-25 నాటికి పది లక్షల యాభై మూడు వేల రెండు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | పొట్టిపాడు గ్రామం, పొట్టిపాడు గ్రామపంచాయతీ ప్రాంతం, ఉంగుటూరు మండలం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, ఉంగుటూరు మండలం, ఆర్.ఎస్.నెం.364/6లో, ఆర్.ఎస్.నెం.364/6లో ఉన్న 193.6 చ.గజాల భూమిపై ఉన్న స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్, కృష్ణా జిల్లా: తూర్పు 4: తూర్పు 4, కృష్ణా జిల్లా. అడుగులు, పశ్చిమం: పంచాయితీ రోడ్డు 29.04 అడుగులు, ఉత్తరం: బర్మావత్ నాగేశ్వరరావు ఆస్తి 53.00 అడుగులు, దక్షిణం: ముక్కు ఆంజనేయులు ఆస్తి, ముక్కు దుర్గారావు 62.3 అడుగులు |
| (Loan A/C No.) 23660001492594, నిమని రాణి, నిమని అవినాష్ | 07-Mar-25 Rs. 7,25,418/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఏడు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే | 14-Oct-25 | 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం యొక్క స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, R.S.No.248/5 లో, అసిస్టెంట్ నెం.407, బేరింగ్ డోర్ నెం.3-111/1 వేల్పూరు గ్రామ గ్రామ పంచాయతీ ప్రాంతం, కంకిపాడు మండలం, కంకిపాడు సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా సరిహద్దులుగా ఉన్నవి: తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కమ్మం లక్ష్మయ్య నిష్పత్తి, దక్షిణం: నిమాని బాసిమ్మ ఆస్తి |
| (Loan A/C No.) 24660000629674, మొగులూరి మాధురి, మొగులూరి నాగరాజు | 04-Apr-25 Rs. 5,74,865/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | కేతనకొండ గ్రామం కేతనకొండ గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న R S నెం 84-2B2 అసిస్టెంట్ నెం 410 బేరింగ్ డో. నెం 3-10 లో 115.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిపై ఆస్తి ఇబ్రహీంపట్నం మండలం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ NTR జిల్లా తూర్పు సరిహద్దులో ఉంది: కంభంపాటి యేసు ఆస్తి 23.0 అడుగులు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు 23.0 అడుగులు, ఉత్తరం: మంద చంద్రశేఖర్ ఆస్తి 45.0 అడుగులు, దక్షిణం: మొగలూరి ఇస్మైల్ ఆస్తి 45.0 అడుగులు |
| (Loan A/C No.) 23660001189985, షేక్ షకీల, షేక్ కరిముల్లా | 08-Jul-25 Rs. 7,82,474/- 08-జూలై-25 నాటికి ఏడు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే | 14-Oct-25 | RCC భవనం యొక్క స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ 235.1 చదరపు గజాల విస్తీర్ణంలో, R.S. నం. 6/1, అసిస్టెంట్ నం. 168, బేరింగ్ డోర్ నం. 1-168 లో ఉంది. దాములూరు గ్రామం, దామలూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, N.T.R. జిల్లా సరిహద్దులుగా ఉన్నవి: తూర్పు: షేక్ హుస్సేన్ ఆస్తి 71.6 అడుగులు, పశ్చిమం: చింతల కోటయ్య ఆస్తి 75.5 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజార్ 26.3 అడుగులు, దక్షిణం: షేక్ పెద్ద ఖాసిం ఆస్తి 31.0 అడుగులు |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-
**అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

## అదరహో అమిత్ షా!

భారతదేశంలో దశాబ్దాలుగా అంతర్గత భద్రతకు పెను సవాలుగా ఉన్న వామపక్ష తీవ్రవాదం లేదా నక్సలిజం ఇప్పుడు తన ముగింపు దశకు చేరుకుందని చెప్పడానికి తాజా పరిణామాలు నిదర్శనం. గత కొన్ని రోజులుగా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో నక్సలైట్ కేడర్లు మరియు అగ్ర నాయకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. కేవలం రెండు రోజుల్లోనే 258 మందికి పైగా సాయుధ మావోయిస్టులు లొంగిపోవడం అనేది నక్సల్ ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బగా పరిగణించబడుతోంది. కేంద్ర ప్రభుత్వం, హోంమంత్రి అమిత్ షా మార్గ దర్శకత్వంలో అనుసరిస్తున్న "దృఢమైన భద్రతా చర్యలు మరియు అభివృద్ధి" అనే ద్వంద్వ విధానం ఎంతగా ఫలితాలను ఇస్తోందో ఈ వరుస లొంగుబాట్లు రుజువు చేస్తున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ విజయాలలో ఛత్తీస్‌గఢ్‌లోని అబుజ్మాడ్ మరియు ఉత్తర బస్తర్ ప్రాంతాలను నక్సల్ రహిత ప్రాంతాలుగా ప్రకటించడం, ఈ పోరాటం చివరి అంకానికి చేరుకుందనడానికి నిదర్శనం.

లొంగిపోయిన వారిలో సాధారణ కేడర్లతో పాటు, అత్యంత ముఖ్యమైన మరియు కీలక స్థానాల్లో ఉన్న నక్సల్ నాయకులు ఉన్నారు. వీరిలో ముఖ్యులు సీపీఐ (మావోయిస్ట్) పార్టీలో అత్యంత కీలకమైన పొలిట్‌బ్యూరో సభ్యుడు మరియు ?6 కోట్ల రివార్డు కలిగిన మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ భూపతి. ఈయన లొంగు బాటును నక్సల్ ఉద్యమం వ్యవస్థాపక పునాది అంతమైందని అధికారులు పేర్కొంటున్నారు. ఈయనతో పాటు, మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు అయిన తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ రూపేష్ మరియు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన రాణిత, భాస్కర్ మాండవి, రాజు సలాం వంటి ప్రముఖ నాయకులు కూడా లొంగిపోయారు. తమ నాయకత్వంపై పెరిగిన నిరాశ, మావోయిస్ట్ సిద్ధాంతం పూర్తిగా మారడం, ముఖ్యంగా ప్రభుత్వాలు అందిస్తున్న కొత్త పునరావాస పథకాలపై నమ్మకం పెరగడం ఈ అగ్రనేతల లొంగుబాటుకు ప్రధాన కారణాలని అధికారులు తెలిపారు. నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అమలు చేస్తున్న జీరో-టాలరెన్స్ విధానం యొక్క ఫలితమే ఈ భారీ లొంగుబాట్లు అని ప్రభుత్వ వర్గాలు మరియు భద్రతా నిపుణులు ప్రశంసిస్తున్నారు. అమిత్ షా పాటిస్తున్న కేంద్ర ప్రభుత్వం భద్రతా ఆపరేషన్లను పెంచడం ద్వారా (2014 నాటి 66 పోలీస్ స్టేషన్ల నుంచి ప్రస్తుతం 612కు పెంచడం వంటి చర్యలు), అలాగే నక్సల్స్ ఆయుధాలు వీడితే రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతామని, వారికి తగిన ఆర్థిక సహాయం, శిక్షణ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం ద్వారా ద్విముఖ వ్యూహాన్ని అమలు చేసింది. ఈ ద్విముఖ వ్యూహం వల్ల గత దశాబ్దంలో నక్సల్ హింసాత్మక సంఘటనలు గణనీయంగా తగ్గాయి. అమిత్ షా ఈ విజయాలను ప్రకటిస్తూ, 2026 మార్చి 31 నాటికి భారతదేశాన్ని నక్సల్ రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఆయన దృఢ సంకల్పం మరియు పక్కా ప్రణాళిక కారణంగానే ఈ భారీ లొంగుబాట్లు సాధ్యమయ్యాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఈ తాజా విజయాలు ఒక కొత్త ఆశను రేకెత్తిస్తున్నాయి. అగ్ర నాయకులు లొంగిపోవడం, అబుజ్మాడ్ వంటి గట్టి స్థావరాలు నక్సల్ రహితంగా మారడం అనేది కేవలం భద్రతా విజయం మాత్రమే కాదు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు భారత రాజ్యాంగంపై ప్రజల నమ్మకం పెరిగిందనడానికి నిదర్శనం. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో చేపట్టిన ఈ మిషన్-మోడ్ ఆపరేషన్, నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి మరియు శాంతికి బాటలు వేస్తోంది. మిగిలిన కొద్దిపాటి నక్సల్స్ కూడా హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసి, నక్సల్ రహిత భారతం అనే లక్ష్యం త్వరలోనే నెరవేరుతుందని ఆశిద్దాం.భారతదేశంలో వామపక్ష తీవ్రవాదం లేదా నక్సలిజం అనేది భారతీయ సమాజం మరియు అంతర్గత భద్రతకు ఒక దీర్ఘకాలిక, తీవ్రమైన ముప్పుగా ఉండేది. ప్రస్తుత భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వం అధికారంలోకి రాకముందున్న దశాబ్దంలో, నక్సల్ ప్రభావం దేశంలోని అనేక రాష్ట్రాల్లో విస్తరించి ఉండేది. ఆ సమయంలో, సుమారు 126 జిల్లాలు ఏదో ఒక స్థాయిలో నక్సల్ కార్యకలాపాలతో ప్రభావితమయ్యాయి, ఇది భారతదేశంలోని ఒక పెద్ద ప్రాంతాన్ని "రెడ్ కారిడార్"గా మార్చింది. నక్సల్స్ ప్రధానంగా మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునేవారు. రోడ్లు, రైల్వే ట్రాక్లు, పాఠశాల భవనాలు మరియు ప్రభుత్వ ఆస్తులను పేలుడు పదార్థాలతో ధ్వంసం చేయడం ద్వారా, ఈ ప్రాంతాలలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయేలా చేశారు.

2004 నుండి 2014 వరకు ఉన్న కాలంలో, నక్సల్ హింసాత్మక సంఘటనలు 16,463 వరకు జరిగాయి. ఈ దాడుల్లో భద్రతా బలగాలకు చెందిన 1,851 మందికి పైగా జవాన్లు అమరులయ్యారు.అపారమైనసంఖ్యలో అమాయక పౌరులు కూడా నక్సల్ల హింసకు బలయ్యారు, ఈ పౌర మరణాలు దాదాపు 4,766 వరకు నమోదయ్యాయి. ఈ నిరంతర హింస కారణంగా, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రమైన భయాందోళనల్లో జీవించేవారు. విద్య, వైద్యం వంటి ప్రాథమిక ప్రభుత్వ సేవలు కూడా మారుమూల ప్రాంతాలకు చేరడం కష్టమయ్యేది. నక్సలైట్ స్థావరాలలో గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పూర్తిగా లేకపోవడంతో, వారు నిస్సహాయతతో వారి ఉద్యమంలో చేరేందుకు బలవంతం చేయబడ్డారు. ఈ విధంగా, నక్సలిజం దేశంలోని బలహీన వర్గాల అభివృద్ధిని అడ్డుకుంటూ, సమాజాన్ని అస్థిరపరిచింది.2014 తర్వాత బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో 'జీరో టాలరెన్స్' అనే స్పష్టమైన విధానాన్ని అనుసరించడం ద్వారా ఈ పరిస్థితిని మార్చడం ప్రారంభించింది. ప్రభుత్వం నక్సల్స్‌పై పోరాడటానికి ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేసింది: భద్రతా చర్యలను తీవ్రతరం చేయడం మరియు అభివృద్ధిని వేగవంతం చేయడం. ముఖ్యంగా, భద్రతా బలగాల స్థావరాల సంఖ్యను గణనీయంగా పెంచారు, వ్యూహాత్మక ప్రాంతాలలో 612 బలమైన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి (2014లో కేవలం 66 మాత్రమే ఉండేవి). డ్రోన్లు మరియు అత్యాధునిక నిఘా పరికరాలను ఉపయోగించి, నక్సల్ ప్రధాన స్థావరాలైన అబుజ్మాడ్ వంటి ప్రాంతాల్లో కూడా నిర్దిష్టమైన ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కఠిన వైఖరితో పాటు, ప్రభుత్వం సమగ్రమైన లొంగుబాటు మరియు పునరావాస విధానాలను ప్రకటించింది. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్లకు ఆర్థిక సహాయం, శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా, వారి సురక్షితమైన భవిష్యత్తుపై నమ్మకం కలిగించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా, 2024 తర్వాత నక్సల్ హింసాత్మక సంఘటనలు 53 శాతం తగ్గాయి. తీవ్రంగా ప్రభావితమైన జిల్లాల సంఖ్య కూడా 126 నుండి కేవలం 12కు తగ్గింది. ముఖ్యంగా, మల్లోజుల వేణుగోపాల రావు వంటి అగ్రనేతలు లొంగిపోవడం, ఉద్యమం బలహీనపడటాన్ని సూచిస్తుంది. ప్రభుత్వం, అభివృద్ధి పథకాలను మరియు మొబైల్ కమ్యూనికేషన్ టవర్లను మారుమూల ప్రాంతాలకు చేర్చడం ద్వారా, గిరిజన ప్రజలకు రాజ్యాంగంపై విశ్వాసాన్ని పెంచింది. ఈ సమగ్ర విధానం ద్వారానే నక్సలిజం ఇప్పుడు తన అంత్య దశకు చేరుకుందని కేంద్రం ప్రకటించింది.భారతదేశం నక్సలిజంపై సాధించిన ఈ చారిత్రక విజయం వెనుక కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక దార్శనికత మరియు దృఢ సంకల్పం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన అనుసరించిన 'జీరో టాలరెన్స్' విధానం, భద్రత, అభివృద్ధి మరియు ఆకర్షణీయమైన పునరావాస పథకాల కలయిక కారణంగానే నక్సల్ ఉద్యమానికి వెన్నెముక వంటి మల్లోజుల వేణుగోపాల రావు వంటి అగ్ర నాయకులను కూడా లొంగిపోయేలా చేసింది. పాత ప్రభుత్వాల విధానాల వల్ల దశాబ్దాలుగా హింసకు గురైన ప్రాంతాలు ఇప్పుడు శాంతి మరియు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. అమిత్ షా గారి నాయకత్వంలో, 2026 మార్చి 31 నాటికి నక్సల్ రహిత భారతం అనే లక్ష్యం కేవలం నినాదం కాకుండా, చేరువలో ఉన్న వాస్తవంగా మారుతోంది. ఆయన కఠిన నిర్ణయాలు, పక్కా ప్రణాళికలతో ఈ నక్సల్ వ్యతిరేక పోరాటాన్ని నిర్ణయాత్మక దశకు చేర్చాయి.

# ఏఐ రేసులో భారత్ ఎక్కడా?



- సరిదిద్దాల్సిన పరిశోధన మరియు నైపుణ్యాలలో లోపాలు
- ఏటా కేవలం 500 మంది కంటే తక్కువ పీహెచ్డీ పట్టభద్రులు
- నీతి ఆయోగ్ వెల్లడించిన ఆందోళన కలిగించే అంశమే
- ఇది దేశ ఏఐ భవిష్యత్తుపై ఎలా ఉండబోతోందన్నదిగులు సర్వత్రా
- స్వదేశీ ఏఐ శాస్త్రవేత్తలు మరియు నిపుణులు అత్యవసరం

తేజస్విని
హైదరాబాద్

కృత్రిమ మేధస్సు రంగంలో భారతదేశం ఎదుర్కొంటున్న పెను ప్రమాదాన్ని నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో స్పష్టంగా వివరించింది. ఏఐ ద్వారా ఆర్థికంగా మరియు సాంకేతికంగా దేశం అభివృద్ధి చెందాలంటే, పరిశోధన మరియు నైపుణ్యం విషయంలో ప్రస్తుతం ఉన్న లోపాన్ని త్వరగా సరిదిద్దుకోవాలని ఈ నివేదిక హెచ్చరించింది. భారతదేశంలో ఏఐ సంబంధిత అంశాలలో ఏటా కేవలం 500 మంది కంటే తక్కువ పీహెచ్డీ పట్టభద్రులు మాత్రమే తయారవుతున్నారని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఈ సంఖ్య ప్రపంచంలోని అగ్రగామి దేశాలైన అమెరికా, చైనాతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది, ఇది దేశ ఏఐ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ తక్కువ సంఖ్య భారతీయ పరిశోధనా వ్యవస్థ యొక్క బలహీనతను సూచి స్తుంది. అత్యున్నత స్థాయి ఏఐ ప్రతిభను పెంచడంలో దేశంలోని విద్యా సంస్థ లు వెనుకబడి ఉన్నాయని నివేదిక పేర్కొంది. మంచి జీతాలు, మెరుగైన పరిశోధనా సౌకర్యాలు మరియు స్పష్టమైన వృత్తిపరమైన మార్గాల కోసం భారతదేశంలోని టాప్ ఏఐ పరిశోధకులలో సుమారు నలభై నాలుగు శాతం మంది విదేశాలలో పనిచేస్తున్నారని నీతి ఆయోగ్ గమనించింది. దీనివల్ల దేశీయంగా ఏఐ అభివృద్ధికి అవస రమైన మేధో సంపత్తి తరలిపోతోందని, ఇది బ్రెయిన్ డ్రెయిన్కు దారితీస్తోందని నివేదిక అభిప్రాయపడింది.

భారతదేశం తన సొంత సమస్యలకు, స్థానిక భాషలకు అనుగుణంగా ఏఐ పరిష్కారాలను రూపొందించడానికి ఏఐ పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డి ) వ్యవస్థను తక్షణమే బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కేవలం విదేశీ టెక్నాలజీలపై ఆధారపడటం వలన భద్రత, గోప్యత మరియు స్థానిక అవసరాల పరిష్కారంలో ఇబ్బందులు ఎదురవుతాయని నివేదిక హెచ్చరించింది. వ్యవసాయం, ఆరోగ్యం మరియు పేదరిక నిర్మూలన వంటి కీలక రంగాలలో ఏఐ సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలంటే, స్వదేశీ ఏఐ శాస్త్రవేత్తలు మరియు నిపుణులు అత్యవసరం. ఈ సవాలును ఎదుర్కోవడానికి మరియు ఏఐ రంగంలో దేశాన్ని ముందుకు నడిపించడానికి భారత ప్రభుత్వం ఇప్పటికే కొన్ని ముఖ్యమైన చర్యలు చేపట్టింది. ఏఐ పరిశోధన మరియు మౌలిక సదుపాయాల కోసం రూ. 10,371.92 కోట్లతో ఇండియా ఏఐ మిషన్ను ప్రారంభించింది. ఈ మిషన్ ద్వారా పరిశోధకులకు, స్టార్టప్లకు ఉపయోగపడేలా అత్యుత్తమ కంప్యూటింగ్ వనరులను (జిపియు /టిపియూ క్లస్టర్లు) ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అంతేకాకుండా, నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు నీతి ఆయోగ్ 'నేషనల్ ఏఐ టాలెంట్ మిషన్' ను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మిషన్ ద్వారా పాఠశాల విద్య నుంచే ఏఐ అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చడం, వృత్తి నిపుణులకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం మరియు అత్యుత్తమ ఏఐ ప్రతిభను భారతదేశంలోనే ఉంచడానికి లేదా ఆకర్షించడానికి సరైన వాతావరణాన్ని కల్పించడం వంటి మూడు ప్రధాన వ్యూహాలను అమలు చేయాలని నివేదిక సిఫార్సు చేసింది. దీనితోపాటు, ఉన్నత విద్యాసంస్థలలో ఏఐ విభాగాలను మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించడం, పీహెచ్డీ ఫెలోషిప్ల సంఖ్యను పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ చర్యల ద్వారా భారతదేశం ఏఐ రంగంలో ప్రపంచ శక్తిగా ఎదగాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది.

భారతదేశం ఏఐ పరిశోధనల విషయంలో వెనుకబడి ఉండటానికి గల కారణాలను నీతి ఆయోగ్ నివేదిక విశ్లేషిస్తూ, ప్రపంచంలోని అగ్రగామి దేశాల పురోగతిని, ముఖ్యంగా అమెరికా మరియు చైనా సాధించిన అసాధారణ అభివృద్ధిని ఒక బెంచ్మార్క్‌గా ప్రస్తావించింది. ఈ రెండు దేశాలు ఏఐ రంగంలో వేల సంఖ్యలో పీహెచ్డీలను సృష్టించడంతో పాటు, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డి) లో బిలియన్ల డాలర్ల పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ భారీ పెట్టుబడుల ద్వారా వారు ప్రపంచ ఏఐ ఆవిష్కరణలలో ఆధిపత్యాన్ని సాధించారు.

అమెరికా యొక్క ఏఐ పురోగతికి దాని బలమైన అకడమిక్ మరియు కార్పొరేట్ పర్యావరణ వ్యవస్థ ప్రధాన ఆధారం. స్టాన్‌ఫోర్డ్, ఎంఐటీ, కార్నెగీ మెలన్ వంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ప్రతి సంవత్సరం అత్యున్నత స్థాయి ఏఐ పీహెచ్డీలు సాధించే విద్యార్థులను తీర్చి దిద్దుతున్నాయి. ఈ సంస్థలు పరిశ్రమలతో గట్టి సంబంధాలను కలిగి ఉన్నాయి. ఫలితంగా, ఇక్కడ జరిగే పరిశోధనలు కేవలం సిద్ధాంతానికే పరిమితం కాకుండా, గూగుల్, ఓపెన్ఏఐ, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల ద్వారా వాణిజ్య ఉత్పత్తులుగా మారుతున్నాయి. అమెరికా ప్రభుత్వం నేరుగా రక్షణ మరియు శాస్త్ర పరిశోధనల కోసం భారీ నిధులు కేటాయిస్తుంది, ఇది ఏఐ లో అత్యాధునిక ఆవిష్కరణలకు మార్గం సుగమం చేసింది. విదేశాల నుండి అత్యుత్తమ ఏఐ ప్రతిభను ఆకర్షించడానికి వీలుగా, అమెరికా ఓపెన్ ఇమ్మిగ్రేషన్ విధానాలను కూడా అమలు చేస్తుంది. ఇవి భారతీయ మేధావులను సైతం తమ దేశంలోకి రప్పించడానికి తోడ్పడుతున్నాయి.

మరోవైపు, చైనా యొక్క ఏఐ అభివృద్ధి పూర్తిగా భిన్నమైన మరియు మిషన్-మోడ్ విధానాన్ని అనుసరిస్తుంది. 2030 నాటికి ఏఐ లో ప్రపంచ నాయకత్వాన్ని సాధించాలని చైనా ప్రభుత్వం ఒక స్పష్టమైన జాతీయ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ లక్ష్యం కోసం, ప్రభుత్వం, పరిశ్రమ మరియు అకడమియా (విద్యాసంస్థలు) అన్నీ ఒకే తాటిపై నడుస్తున్నాయి. చైనాలో ఏఐ పరిశోధనలకు అపారమైన నిధులు లభిస్తున్నాయి. ముఖ్యంగా, యూనివర్సిటీలు మరియు పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని ప్రభుత్వం బలంగా ప్రోత్సహిస్తుంది. టెన్సెంట్, బైదు, ఆలీబాబా వంటి చైనా టెక్ కంపెనీలు ప్రపంచంలోనే అతిపెద్ద బిగ్ డేటా సెట్లను కలిగి ఉన్నాయి, వీటిని ఏఐ మోడళ్లకు శిక్షణ ఇవ్వడానికి విరివిగా ఉపయోగిస్తున్నారు. చైనా 'థౌజండ్ టాలెంట్స్ ప్లాన్' వంటి కార్యక్రమాల ద్వారా విదేశాలలో స్థిరపడిన తమ దేశస్థులను మరియు ఇతర అంతర్జాతీయ నిపుణులను కూడా తిరిగి చైనాకు ఆకర్షించడానికి భారీ ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ వ్యూహాల ఫలితంగా చైనా ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక ఏఐ జర్నల్ పేపర్లను ప్రచురిస్తున్న దేశంగా, మరియు అత్యధిక సంఖ్యలో ఏఐ పేటెంట్లను పొందుతున్న దేశంగా అవతరించింది. చైనా యొక్క పురోగతి వేగం చాలా ఎక్కువగా ఉంది, ఇది తక్కువ వ్యవధిలోనే ఏఐ లో అమెరికాకు గట్టి పోటీని ఇచ్చే స్థాయికి ఎదిగింది. ఈ రెండు దేశాల విజయ రహస్యాన్ని నీతి ఆయోగ్ నివేదిక పరిశీలిస్తూ, భారతదేశం నేర్చుకోవాల్సిన పాఠాలను నొక్కి చెప్పింది. అగ్ర దేశాలు కేవలం సంఖ్యలపై దృష్టి పెట్టడం లేదని, కానీ పరిశోధనా పర్యావరణ వ్యవస్థ, నిధులు మరియు ప్రతిభను నిలుపుకోవడంపై దృష్టి సారించాయని నివేదిక పేర్కొంది. ఉదాహరణకు, అమెరికా మరియు చైనా రెండూ తమ ప్రతిభావంతులకు మెరుగైన పరిశోధనా వాతావరణం, పరిశ్రమ భాగస్వామ్యం మరియు స్థిరమైన నిధులను అందిస్తున్నాయి. ఈ విషయంలో భారతదేశం చాలా వెనుకబడి ఉంది. భారతదేశం కూడా తన లక్ష్యాలను సాధించాలంటే, కేవలం అంకెలను మాత్రమే కాకుండా, నాణ్యమైన పరిశోధ నలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా పీహెచ్డీలకు ప్రోత్సాహకాలు అందించాలని నీతి ఆయోగ్ గట్టిగా సూచించింది. చైనా వలె ఒక స్పష్టమైన, సమన్వయంతో కూడిన జాతీయ ఏఐ వ్యూహం మరియు అమెరికా వలె పటిష్టమైన అకడమిక్-పరిశ్రమ అనుసంధానం ఉంటేనే, భారతదేశం ప్రపంచ ఏఐ పటంపై తనస్థానాన్ని బలోపేతంచేసుకోగలుగుతుందని నివేదికస్పష్టం చేసింది. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం విడుదల చేసిన 2025 ఏఐ ఇండెక్స్ రిపోర్ట్ ప్రకారం, ప్రపంచంలోని అగ్ర దేశాలు కృత్రిమ మేధస్సుపై ఎంత భారీగా పెట్టుబడులు పెడుతున్నాయో పరిశీలిస్తే, భారత్ ముందున్న సవాలు ఎంత పెద్దదో స్పష్టమవుతోంది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశం యొక్క మొత్తం ఏఐ పెట్టుబడి అగ్రగామి దేశాలతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది.ఏఐ రంగం లో అమెరికా తిరుగులేని నాయకత్వం వహిస్తోంది. 2025 సంవత్సరానికి గాను, అమెరికా ఏకంగా 470.9 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్ను ఏఐ పరిశోధనలు మరియు అభివృద్ధికి కేటాయించింది. ఈ నిధులు ప్రధానంగా జనరేటివ్ ఏఐ , సెమీకండక్టర్లు మరియు జాతీయ భద్రతా మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టబడుతున్నాయి. ప్రైవేట్ కంపెనీలు 2024లోనే 109 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి, ఇది ఇతర దేశాలతో పోలిస్తే అసాధారణమైన మొత్తం.

అమెరికా తర్వాత, చైనా 119.3 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రెండవ స్థానంలో ఉంది. చైనా ఈ నిధులను స్వయం-పాలిత వాహనాలు , స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ మరియు హెల్త్‌కేర్ ఏఐ వంటి రంగాలపై కేంద్రీకరిస్తోంది. మూడవ స్థానంలో ఉన్న యునైటెడ్ కింగ్డమ్ (యూకే) కూడా 28.2 బిలియన్ డాలర్లతో ఏఐ భద్రతా పరిశోధన మరియు ప్రజా సేవల్లో ఏఐ అనుసంధానంపై దృష్టి సారించింది. ఈ అగ్రగామి దేశాల పెట్టుబడులతో భారతదేశం యొక్క ఏఐ బడ్జెట్ను పోల్చినప్పుడు, మన దేశం ఎంత వెనుకబడి ఉందో తెలుస్తోంది. స్టాన్‌ఫోర్డ్ నివేదిక ప్రకారం, ఏఐ పెట్టుబడులలో భారతదేశం ఏడవ స్థానంలో ఉంది. 2025 సంవత్సరానికి గాను భారతదేశం కేటాయించిన మొత్తం ఏఐ బడ్జెట్ 11.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ నిధులు ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, విద్య మరియు కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలపై కేంద్రీకరించబడ్డాయి. చైనా (119.3 బిలియన్ డాలర్లు) తో పోలిస్తే భారతదేశం యొక్క పెట్టుబడి దాదాపు 10 రెట్లు తక్కువగా ఉంది. అలాగే, అమెరికా 470.9 బిలియన్ డాలర్ల పెట్టుబడితో పోలిస్తే, భారతదేశం యొక్క 11.1 బిలియన్ డాలర్లు కేవలం ఒక చిన్న భాగం మాత్రమే. భారతదేశం కంటే కెనడా (15.3 బిలియన్ డాలర్లు), ఇజ్రాయెల్ (15.0 బిలియన్ డాలర్లు) మరియు జర్మనీ (11.3 బిలియన్ డాలర్లు) వంటి చిన్న ఆర్థిక వ్యవస్థలు కూడా ఏఐ లో ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నాయి. ఫ్రాన్స్ (9.0 బిలియన్ డాలర్లు), దక్షిణ కొరియా (7.3 బిలియన్ డాలర్లు) మరియు సింగపూర్ (7.3 బిలియన్ డాలర్లు) గణనీయమైన మొత్తాలను కేటాయించాయి.

ఈ అంతర్జాతీయ గణాంకాలు, భారతదేశం ఏఐ రంగంలో ప్రపంచ నాయకత్వాన్ని ఆశిస్తే, పెట్టుబడుల స్థాయిని తక్షణమే పెంచాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. నీతి ఆయోగ్ నివేదిక సూచించిన విధంగా, కేవలం రూ. 10,371.92 కోట్ల (సుమారు 1.25 బిలియన్ డాలర్లు) ఇండియా ఏఐ మిషన్ బడ్జెట్ మాత్రమే సరిపోదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా మొత్తం ఏఐ పెట్టుబడిని బిలియన్ డాలర్ల స్థాయికి పెంచగలిగితేనే, భారతదేశం ఏఐ ప్రమాదం నుంచి బయట పడి, ప్రపంచ ఏఐ పోటీలో నిలబడగలుగుతుందని నివేదిక యొక్క అంతర్లీన సందేశంగా కనిపిస్తోంది. లేకపోతే, భారీ పెట్టుబడులతో దూసుకుపోతున్న అగ్ర దేశాల ముందు, ఏఐ పరిశోధనలలో భారత్ వెనుకబడిపోవడం తథ్యం.

కృత్రిమ మేధస్సు రంగంలో భారతదేశం ఎదుర్కొంటున్న పెను ప్రమాదాన్ని నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో స్పష్టంగా వివరించింది. ఏఐ ద్వారా ఆర్థికంగా మరియు సాంకేతికంగా దేశం అభివృద్ధి చెందాలంటే, పరిశోధన మరియు నైపుణ్యం విషయంలో ప్రస్తుతం ఉన్న లోపాన్ని త్వరగా సరిదిద్దుకోవాలని ఈ నివేదిక హెచ్చరించింది. భారతదేశంలో ఏఐ సంబంధిత అంశాలలో ఏటా కేవలం 500 మంది కంటే తక్కువ పీహెచ్డీ పట్టభద్రులు మాత్రమే తయారవుతున్నారని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఈ సంఖ్య ప్రపంచంలోని అగ్రగామి దేశాలైన అమెరికా, చైనాతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది, ఇది దేశ ఏఐ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

ఈ తక్కువ సంఖ్య భారతీయ పరిశోధనా వ్యవస్థ యొక్క బలహీనతను సూచిస్తుంది. అత్యున్నత స్థాయి ఏఐ ప్రతిభను పెంచడంలో దేశంలోని విద్యా సంస్థలు వెనుకబడి ఉన్నాయని నివేదిక పేర్కొంది. మంచి జీతాలు, మెరుగైన పరిశోధనా సౌకర్యాలు మరియు స్పష్టమైన వృత్తిపరమైన మార్గాల కోసం భారతదేశంలోని టాప్ ఏఐ పరిశోధకులలో సుమారు నలభై నాలుగు శాతం మంది విదేశాలలో పనిచేస్తున్నారని నీతి ఆయోగ్ గమనించింది. దీనివల్ల దేశీయంగా ఏఐ అభివృద్ధికి అవసరమైన మేధో సంపత్తి తరలిపోతోందని, ఇది బ్రెయిన్ డ్రెయిన్కు దారితీస్తోందని నివేదిక అభిప్రాయపడింది.

భారతదేశం తన సొంత సమస్యలకు, స్థానిక భాషలకు అనుగుణంగా ఏఐ పరిష్కారాలను రూపొందించడానికి ఏఐ పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డి ) వ్యవస్థను తక్షణమే బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కేవలం విదేశీ టెక్నాలజీలపై ఆధారపడటం వలన భద్రత, గోప్యత మరియు స్థానిక అవసరాల పరిష్కారంలో ఇబ్బందులు ఎదురవుతాయని నివేదిక హెచ్చరించింది. వ్యవసాయం, ఆరోగ్యం మరియు పేదరిక నిర్మూలన వంటి కీలక రంగాలలో ఏఐ సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలంటే, స్వదేశీ ఏఐ శాస్త్రవేత్తలు మరియు నిపుణులు అత్యవసరం.

ఈ సవాలును ఎదుర్కోవడానికి మరియు ఏఐ రంగంలో దేశాన్ని ముందుకు నడిపించడానికి భారత ప్రభుత్వం ఇప్పటికే కొన్ని ముఖ్యమైన చర్యలు చేపట్టింది. ఏఐ పరిశోధన మరియు మౌలిక సదుపాయాల కోసం రూ. 10,371.92 కోట్లతో ఇండియా ఏఐ మిషన్ను ప్రారంభించింది. ఈ మిషన్ ద్వారా పరిశోధకులకు, స్టార్టప్లకు ఉపయోగపడేలా అత్యుత్తమ కంప్యూటింగ్ వనరులను (జిపియు /టిపియూ క్లస్టర్లు) ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు నీతి ఆయోగ్ 'నేషనల్ ఏఐ టాలెంట్ మిషన్' ను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మిషన్ ద్వారా పాఠశాల విద్య నుంచే ఏఐ అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చడం, వృత్తి నిపుణులకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం మరియు అత్యుత్తమ ఏఐ ప్రతిభను భారతదేశంలోనే ఉంచడానికి లేదా ఆకర్షించడానికి సరైన వాతావరణాన్ని కల్పించడం వంటి మూడు ప్రధాన వ్యూహాలను అమలు చేయాలని నివేదిక సిఫార్సు చేసింది. దీనితోపాటు, ఉన్నత విద్యాసంస్థలలో ఏఐ విభాగాలను మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించడం, పీహెచ్డీ ఫెలోషిప్ల సంఖ్యను పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ చర్యల ద్వారా భారతదేశం ఏఐ రంగంలో ప్రపంచ శక్తిగా ఎదగాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది.భారతదేశం ఏఐ పరిశోధనల విషయంలో వెనుకబడి ఉండటానికి గల కారణాలను నీతి ఆయోగ్ నివేదిక విశ్లేషిస్తూ, ప్రపంచంలోని అగ్రగామి దేశాల పురోగతిని, ముఖ్యంగా అమెరికా మరియు చైనా సాధించిన అసాధారణ అభివృద్ధిని ఒక బెంచ్మార్క్‌గా ప్రస్తావించింది. ఈ రెండు దేశాలు ఏఐ రంగంలో వేల సంఖ్యలో పీహెచ్డీలను సృష్టించడంతో పాటు, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డి) లో బిలియన్ల డాలర్ల పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ భారీ పెట్టుబడుల ద్వారా వారు ప్రపంచ ఏఐ ఆవిష్కరణలలో ఆధిపత్యాన్ని సాధించారు.అమెరికా యొక్క ఏఐ పురోగతికి దాని బలమైన అకడమిక్ మరియు కార్పొరేట్ పర్యావరణ వ్యవస్థ ప్రధాన ఆధారం. స్టాన్‌ఫోర్డ్, ఎంఐటీ, కార్నెగీ మెలన్ వంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ప్రతి సంవత్సరం అత్యున్నత స్థాయి ఏఐ పీహెచ్డీలు సాధించే విద్యార్థులను తీర్చి దిద్దుతున్నాయి. ఈ సంస్థలు పరిశ్రమలతో గట్టి సంబంధాలను కలిగి ఉన్నాయి. ఫలితంగా, ఇక్కడ జరిగే పరిశోధనలు కేవలం సిద్ధాంతానికే పరిమితం కాకుండా, గూగుల్, ఓపెన్ఏఐ, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల ద్వారా వాణిజ్య ఉత్పత్తులుగా మారుతున్నాయి. అమెరికా ప్రభుత్వం నేరుగా రక్షణ మరియు శాస్త్ర పరిశోధనల కోసం భారీ నిధులు కేటాయిస్తుంది, ఇది ఏఐ లో అత్యాధునిక ఆవిష్కరణలకు మార్గం సుగమం చేసింది. విదేశాల నుండి అత్యుత్తమ ఏఐ ప్రతిభను ఆకర్షించడానికి వీలుగా, అమెరికా ఓపెన్ ఇమ్మిగ్రేషన్ విధానాలను కూడా అమలు చేస్తుంది. ఇవి భారతీయ మేధావులను సైతం తమ దేశంలోకి రప్పించడానికి తోడ్పడుతున్నాయి.మరోవైపు, చైనా యొక్క ఏఐ అభివృద్ధి పూర్తిగా భిన్నమైన మరియు మిషన్-మోడ్ విధానాన్ని అనుసరిస్తుంది. 2030 నాటికి ఏఐ లో ప్రపంచ నాయకత్వాన్ని సాధించాలని చైనా ప్రభుత్వం ఒక స్పష్టమైన జాతీయ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ లక్ష్యం కోసం, ప్రభుత్వం, పరిశ్రమ మరియు అకడమియా (విద్యాసంస్థలు) అన్నీ ఒకే తాటిపై నడుస్తున్నాయి. చైనాలో ఏఐ పరిశోధనలకు అపారమైన నిధులు లభిస్తున్నాయి. ముఖ్యంగా, యూనివర్సిటీలు మరియు పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని ప్రభుత్వం బలంగా ప్రోత్సహిస్తుంది. టెన్సెంట్, బైదు, ఆలీబాబా వంటి చైనా టెక్ కంపెనీలు ప్రపంచంలోనే అతిపెద్ద బిగ్ డేటా సెట్లను కలిగి ఉన్నాయి, వీటిని ఏఐ మోడళ్లకు శిక్షణ ఇవ్వడానికి విరివిగా ఉపయోగిస్తున్నారు.

చైనా 'థౌజండ్ టాలెంట్స్ ప్లాన్' వంటి కార్యక్రమాల ద్వారా విదేశాలలో స్థిరపడిన తమ దేశస్థులను మరియు ఇతర అంతర్జాతీయ నిపుణులను కూడా తిరిగి చైనాకు ఆకర్షించడానికి భారీ ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ వ్యూహాల ఫలితంగా చైనా ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక ఏఐ జర్నల్ పేపర్లను ప్రచురిస్తున్న దేశంగా, మరియు అత్యధిక సంఖ్యలో ఏఐ పేటెంట్లను పొందుతున్న దేశంగా అవతరించింది. చైనా యొక్క పురోగతి వేగం చాలా ఎక్కువగా ఉంది, ఇది తక్కువ వ్యవధిలోనే ఏఐ లో అమెరికాకు గట్టి పోటీని ఇచ్చే స్థాయికి ఎదిగింది. ఈ రెండు దేశాల విజయ రహస్యాన్ని నీతి ఆయోగ్ నివేదిక పరిశీలిస్తూ, భారతదేశం నేర్చుకోవాల్సిన పాఠాలను నొక్కి చెప్పింది. అగ్ర దేశాలు కేవలం సంఖ్యలపై దృష్టి పెట్టడం లేదని, కానీ పరిశోధనా పర్యావరణ వ్యవస్థ, నిధులు మరియు ప్రతిభను నిలుపుకోవడంపై దృష్టి సారించాయని నివేదిక పేర్కొంది. ఉదాహరణకు, అమెరికా మరియు చైనా రెండూ తమ ప్రతిభావంతులకు మెరుగైన పరిశోధనా వాతావరణం, పరిశ్రమ భాగస్వామ్యం మరియు స్థిరమైన నిధులను అందిస్తున్నాయి. ఈ విషయంలో భారతదేశం చాలా వెనుకబడి ఉంది.

ఏఐ రంగంలో అమెరికా తిరుగులేని నాయకత్వం వహిస్తోంది. 2025 సంవత్సరానికి గాను, అమెరికా ఏకంగా 470.9 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్ను ఏఐ పరిశోధనలు మరియు అభివృద్ధికి కేటాయించింది. ఈ నిధులు ప్రధానంగా జనరేటివ్ ఏఐ , సెమీకండక్టర్లు మరియు జాతీయ భద్రతా మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టబడుతున్నాయి. ప్రైవేట్ కంపెనీలు 2024లోనే 109 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి, ఇది ఇతర దేశాలతో పోలిస్తే అసాధారణమైన మొత్తం.

అమెరికా తర్వాత, చైనా 119.3 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రెండవ స్థానంలో ఉంది. చైనా ఈ నిధులను స్వయం-పాలిత వాహనాలు , స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ మరియు హెల్త్‌కేర్ ఏఐ వంటి రంగాలపై కేంద్రీకరిస్తోంది. మూడవ స్థానంలో ఉన్న యునైటెడ్ కింగ్డమ్ (యూకే) కూడా 28.2 బిలియన్ డాలర్లతో ఏఐ భద్రతా పరిశోధన మరియు ప్రజా సేవల్లో ఏఐ అనుసంధానంపై దృష్టి సారించింది.ఈ అగ్రగామి దేశాల పెట్టుబడులతో భారతదేశం యొక్క ఏఐ బడ్జెట్ను పోల్చినప్పుడు, మన దేశం ఎంత వెనుకబడి ఉందో తెలుస్తోంది. స్టాన్‌ఫోర్డ్ నివేదిక ప్రకారం, ఏఐ పెట్టుబడులలో భారతదేశం ఏడవ స్థానంలో ఉంది. 2025 సంవత్సరానికి గాను భారతదేశం కేటాయించిన మొత్తం ఏఐ బడ్జెట్ 11.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ నిధులు ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, విద్య మరియు కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలపై కేంద్రీకరించబడ్డాయి.

చైనా (119.3 బిలియన్ డాలర్లు) తో పోలిస్తే భారతదేశం యొక్క పెట్టుబడి దాదాపు 10 రెట్లు తక్కువగా ఉంది. అలాగే, అమెరికా యొక్క 470.9 బిలియన్ డాలర్ల పెట్టుబడితో పోలిస్తే, భారతదేశం యొక్క 11.1 బిలియన్ డాలర్లు కేవలం ఒక చిన్న భాగం మాత్రమే. భారతదేశం కంటే కెనడా (15.3 బిలియన్ డాలర్లు), ఇజ్రాయెల్ (15.0 బిలియన్ డాలర్లు) మరియు జర్మనీ (11.3 బిలియన్ డాలర్లు) వంటి చిన్న ఆర్థిక వ్యవస్థలు కూడా ఏఐ లో ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నాయి. ఫ్రాన్స్ (9.0 బిలియన్ డాలర్లు), దక్షిణ కొరియా (7.3 బిలియన్ డాలర్లు) మరియు సింగపూర్ (7.3 బిలియన్ డాలర్లు) కూడా గణనీయమైన మొత్తాలను కేటాయించాయి.

ఈ అంతర్జాతీయ గణాంకాలు, భారతదేశం ఏఐ రంగంలో ప్రపంచ నాయకత్వాన్ని ఆశిస్తే, పెట్టుబడుల స్థాయిని తక్షణమే పెంచాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. నీతి ఆయోగ్ నివేదిక సూచించిన విధంగా, కేవలం రూ. 10,371.92 కోట్ల (సుమారు 1.25 బిలియన్ డాలర్లు) ఇండియా ఏఐ మిషన్ బడ్జెట్ మాత్రమే సరిపోదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా మొత్తం ఏఐ పెట్టుబడిని బిలియన్ డాలర్ల స్థాయికి పెంచగలిగితేనే, భారతదేశం ఏఐ ప్రమాదం నుంచి బయటపడి, ప్రపంచ ఏఐ పోటీలో నిలబడగలుగుతుందని నివేదిక యొక్క అంతర్లీన సందేశంగా కనిపిస్తోంది. లేకపోతే, భారీ పెట్టుబడులతో దూసుకుపోతున్న అగ్ర దేశాల ముందు, ఏఐ పరిశోధనలలో భారత్ వెనుకబడిపోవడం తథ్యం.ప్రతిభను దేశంలోనే నిలుపుకోవడం మరియు విదేశాల నుంచి అత్యున్నత నైపుణ్యాన్ని ఆకర్షించడం అనేది అత్యంత ముఖ్యమైన అంశం. దీనికోసం, విదేశాలలో స్థిరపడిన అగ్రశ్రేణి భారతీయ కృత్రిమ మేధస్సు శాస్త్రవేత్తలను తిరిగి స్వదేశానికి రప్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రారంభించాలి. వారికి ప్రపంచ స్థాయి జీతభత్యాలు, పరిశోధనలకు పూర్తి స్వేచ్ఛ మరియు అన్ని మౌలిక వసతులు కల్పించాలి. అంతేకాకుండా, అంతర్జాతీయ కృత్రిమ మేధస్సు నిపుణులను భారతదేశంలోని పరిశోధనా కేంద్రాలలో పనిచేయడానికి ఆహ్వానించే విధంగా ప్రత్యేక వీసా విధానాలను రూపొందించాలి. ఈ చర్యల ద్వారా దేశంలోకి ప్రపంచస్థాయి నైపుణ్యం వచ్చి, స్థానిక పరిశోధకులకు శిక్షణ లభిస్తుంది.

కృత్రిమ మేధస్సు పరిశోధనలకు కీలకమైన డేటా లభ్యత మరియు నాణ్యతను పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక జాతీయ బహిరంగ డేటా నిధిని సృష్టించాలి. ఈ నిధిలో ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పర్యావరణం వంటి రంగాలకు సంబంధించిన, గోప్యత ప్రమాణాలు పాటించిన నాణ్యమైన డేటాను పరిశోధకుల కోసం అందు బాటులో ఉంచాలి. దీనికి తోడు, దేశంలోని వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా, ముఖ్యంగా ప్రాంతీయ భాషలలో కృత్రిమ మేధస్సు నమూనాలకు శిక్షణ ఇవ్వడానికి వీలుగా భారీ స్థాయిలో భారతీయ భాషా డేటా నిధుల తయారీకి నిధులు కేటాయించడం చాలా అవసరం. ఈ డేటా లభ్యత లేకపోవడం కూడా పరిశోధనా ఫలితాల నాణ్యతను తగ్గిస్తుంది. కృత్రిమ మేధస్సు సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, భారతదేశం వెంటనే ఒక పటిష్టమైన నియంత్రణ మరియు నైతిక ఫ్రేమ్వర్క్ను రూపొందించాలి. ఈ ఫ్రేమ్వర్క్ కృత్రిమ మేధస్సు వ్యవస్థలలో స్పష్టత, జవాబుదారీతనం మరియు నిష్పాక్షికత వంటి నైతిక ప్రమాణాలు పాటించేలా చూడాలి. కృత్రిమ మేధస్సు దుర్వినియోగాన్ని అరికట్టడానికి మరియు ప్రజలలో ఈ సాంకేతికత పట్ల విశ్వాసం పెంచడానికి ఇటువంటి చట్టపరమైన పునాది అత్యవసరం. దీని ద్వారా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయ కృత్రిమ మేధస్సు డెవలపర్గా గుర్తింపు పొందడానికి అవకాశం ఉంటుంది, ఇది అంతర్జాతీయ సహకారాన్ని పెంచుతుంది.

పీహెచ్డీల సంఖ్యను పెంచడానికి మరియు పరిశోధనలను ప్రోత్సహించడానికి విద్యా వ్యవస్థలో సంస్కరణలు తేవాలి. పరిశోధనల కోసం విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ ప్రక్రియలను సులభతరం చేసి, పరిశోధనా కాలంలో విద్యార్థులకు సమగ్ర ఉపకార వేతనాలను అందించాలి, తద్వారా వారు ఆర్థిక ఇబ్బందులు లేకుండా పరిశోధనలపై దృష్టి పెట్టగలుగుతారు. పీహెచ్డీ విద్యార్థులు పరిశ్రమలలోని వాస్తవ సమస్యలపై పరిశోధనలు చేసేలా పరిశ్రమ-విద్యా సంస్థల సహకారంతో పీహెచ్డీ కార్యక్రమాలను ప్రోత్సహించాలి. అలాగే, సైన్స్ మరియు సాంకేతిక విభాగాలలో అంతర్-విభాగ కృత్రిమ మేధస్సు పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలి, వివిధ రంగాల నిపుణులు కలిసి పనిచేసేలా ప్రోత్సహించాలి.ప్రభుత్వం ఇండియా కృత్రిమ మేధస్సు మిషన్ ద్వారా కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను పెంచుతున్నప్పటికీ, ఈ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ఒక జాతీయ కృత్రిమ మేధస్సు కంప్యూటింగ్ గ్రిడ్ను ఏర్పాటు చేయాలి. దీని ద్వారా దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం మరియు పరిశోధనా సంస్థకు, వారి పరిశోధనా అవసరాన్ని బట్టి, అవసరమైన కంప్యూటింగ్ శక్తిని సులభంగా అందించాలి. ఈ విధానం చిన్న మరియు ప్రాంతీయ సంస్థలలో కూడా కృత్రిమ మేధస్సు పరిశోధనలకు దారులు తెరుస్తుంది. ఈ విధంగా, కేవలం ఆర్థిక పెట్టుబడులతో పాటు, సమగ్రమైన విధానాలు మరియు మౌలిక సదుపాయాల సంస్కరణల ద్వారా మాత్రమే భారతదేశం కృత్రిమ మేధస్సు రంగంలో ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలుగుతుందని నివేదిక స్పష్టం చేసింది.

నీతి ఆయోగ్ నివేదిక భారతదేశం ఏఐ భవిష్యత్తుపై వేసిన 500 మంది పీహెచ్డీల ప్రమాదకర సంఖ్యను గమనించింది. ఈ సంఖ్య అమెరికా, చైనా వంటి అగ్ర దేశాల భారీ పెట్టుబడులు, పరిశోధన వేగంతో పోలిస్తే మన దేశం వెనుకబడి ఉందని సూచిస్తుంది. అయితే, కేంద్రం ఇటీవల ప్రకటించిన ఇండియా ఏఐ మిషన్ మరియు నేషనల్ ఏఐ టాలెంట్ మిషన్ ప్రతిపాదనలు ఈ లోపాన్ని సరిదిద్దేందుకు వేసిన ముఖ్యమైన అడుగులు. ఈ సవాలును అవకాశంగా మార్చుకోవాలంటే, కేవలం నిధులు పెంచడమే కాకుండా, విదేశాల నుండి ప్రతిభను ఆకర్షించడం, పటిష్టమైన డేటా మరియు నైతిక విధానాలను రూపొందించడం వంటి వ్యూహాత్మక చర్యలు తప్పనిసరి. ఈ సమగ్ర విధానం ద్వారానే భారత్ ఏఐ రంగంలో ప్రపంచ శక్తిగా ఎదగగలుగుతుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## డికన్‌స్ట్రక్ట్ స్కిన్‌కేర్ 24 గంటల డర్మథాన్‌కు గిన్నిస్ రికార్డు

డికన్‌స్ట్రక్ట్ స్కిన్‌కేర్ కంపెనీ అక్టోబర్ 10 నుండి 11, 2025 వరకు నిర్వహించిన 24 గంటల 45 నిమిషాల నిడివి గల యూట్యూబ్ లైవ్ ప్రసారంతో 'దీర్ఘకాలిక స్కిన్‌కేర్ లైవ్‌స్ట్రీమ్' కేటగిరీలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు పొందింది. 'డర్మథాన్'గా పిలవబడిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 30,000 మంది పాల్గొన్నారు. మొత్తం 5 లక్షల ప్రత్యక్ష పరస్పర చర్యలు నమోదయ్యాయి, వీటిలో 2 లక్షల స్కిన్‌కేర్ ప్రశ్నలలో 10,000కి పైగా ప్రశ్నలకు ప్రత్యక్ష ప్రసారంలోనే సమాధానం ఇచ్చారు. ఈ దర్మథాన్‌లో 24 మంది డెర్మటాలజిస్ట్‌లు పాల్గొన్నారు. ముఖ్యంగా డాక్టర్ అనుప్రియా గోయెల్, డాక్టర్ నేహా సోలంకీ, డాక్టర్ ఆదిత్య వాలింకర్, డాక్టర్ రాధికా త్రివేది, డాక్టర్ దేవేంద్ర, డాక్టర్ రాశి సోని తదితరులు పాల్గొని మొటిమలు, రంజక పదార్థాలు, సన్‌ప్రొటెక్షన్, పదార్థాల అవగాహన, ప్రారంభ స్కిన్‌కేర్ మార్గదర్శకాలు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. లైవ్ చాట్ ద్వారా ప్రజలు నేరుగా నిపుణులతో సంభాషించారు, ఇది ప్రజల నిజమైన అనుభవాలకు ప్రతిరూపంగా నిలిచింది.

డికన్‌స్ట్రక్ట్ వ్యవస్థాపకురాలు మాలిని అడపురెడ్డి ఈ విజయాన్ని గర్వంగా అభివర్ణించారు. ఆమె ప్రకారం, ఇది కేవలం రికార్డు కాదని, ప్రజల్లో ఉన్న అనేక చర్మ సంరక్షణకు సంబంధించినది సందేహాలను పరిష్కరించేందుకు డెర్మటాలజిస్టులు వీలైనంతగా శాస్త్రీయంగా, సులభంగా మార్గదర్శనం చేయడం ప్రధాన ప్రయోజనమని తెలిపారు. ఇది ప్రజలలో శాస్త్రాధారిత చర్మ సంరక్షణ పట్ల నమ్మకాన్ని పెంచి, నిజమైన అవగాహన ఏర్పడేలా చేసింది. ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సీనియర్ అజడికేటర్ స్వప్నిల్ దంగరికర్ చేతుల మీదుగా అందజేయడం ప్రత్యేకతగా నిలిచింది. ఆయన ప్రకారం, ఈ రికార్డు సాధించటం కష్టమైనదే కాకుండా, దాని ఉద్దేశం ఎంతో ప్రత్యేకమైంది. డెర్మథాన్, ప్రచారంపై కాకుండా, విజ్ఞానం పట్ల దృష్టి పెట్టడం ద్వారా




ఆన్‌లైన్‌లో స్కిన్‌కేర్‌ను చుట్టుముట్టే అపార్థాలు, అపనమ్మకాలను తొలగించేందుకు సహాయపడింది. ఇది ముఖ్యంగా చిన్న పట్టణాల్లో నిపుణుల సేవలు అందుబాటులో లేని ప్రజలకు మార్గదర్శకంగా నిలిచింది.

### ధనత్రయోదశికి ఇన్‌స్టామార్ట్‌లో బంగారం వెండి అందుబాటు




ఈ ధనత్రయోదశి సందర్భంగా ఇన్‌స్టామార్ట్ వినియోగదారులకు తక్షణ డెలివరీ ద్వారా బంగారం, వెండి నాణేలు, ఒక కిలో వెండి ఇటుకలు మరియు వర్ధిల్లిన రత్నాల ఉత్పత్తులను ప్రారంభించింది. కళ్యాణ్ జ్యువెలర్స్, మలబార్ గోల్డ్, ముత్తూట్ ఎగ్జిమ్, ఎంఎంటీసీ-పాంప్, మియా బై తనిష్క్, జోయాలుక్కాస్, గుల్లక్ వంటి ప్రముఖ బ్రాండ్లతో భాగస్వామ్యం ద్వారా శుద్ధమైన 999 హాల్‌మార్క్‌డ్ గల బంగారం, వెండి ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులోకి ఉన్నాయి. బంగారం 0.1 గ్రాముల నుండి 10 గ్రాముల వరకూ, వెండి ఒక కిలో బ్లాక్ వరకూ ఉన్నా, డోర్ డెలివరీతో వినియోగదారులు వేగంగా కొనుగోలు చేయవచ్చు. ఇంకా, మొదటి 10,000 మంది 1 గ్రాము లేదా అంతకంటే ఎక్కువ బంగారు నాణేలు కొనుగోలు చేసిన వారికి ₹100 రాయితీ ప్రత్యేక ఆఫర్‌ను సంస్థ అందిస్తోంది. నగదు లేకుండా పసిడి, వెండి కొనుగోలు చేస్తున్న వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, నాణేలు నిల్వల రుసుములు లేకుండా, ధృవీకృత హాల్‌మార్క్‌తో సరఫరా అవుతున్నాయి. పండుగల సమయంలో ముఖ్య నగరాల్లో వినియోగదారులు ఎక్కువగా విలువైన వస్తువులు ఖరీదు చేస్తున్నారు. గడులు, వంట పాత్రలు, స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి మరిన్ని ఉత్పత్తులను కూడా త్వరిత వాణిజ్యంలో భాగంగా అందుబాటులో ఉంచనున్నారు.

### వెల్కమ్‌హోటల్ బ్రాండ్‌తో ఆంధ్ర, తెలంగాణలో ఐటీసీ హోటల్స్ విస్తరణ



ఐటీసీ హోటల్స్ లిమిటెడ్, దక్షిణ భారతదేశంలో తన విస్తరణలో భాగంగా, హైదరాబాద్ పంజాగుట్ట మరియు నెల్లూరు నగరాల్లో కొత్తగా రెండు హోటళ్లను ప్రారంభించేందుకు ఒప్పందాలు చేసుకుంది. వెల్కమ్‌హోటల్ బ్రాండ్ కింద వచ్చే ఈ హోటళ్లు – హైదరాబాద్‌లో 117 గదులు, 800 చ.మీ. సమావేశ స్థలం కలిగి ఉండగా, నెల్లూరులో 127 గదులు మరియు 2600 చ.మీ. సమావేశ స్థలంతో నిర్మించబడనున్నాయి. ఈ అవకాశంపై స్పందించిన ఐటీసీ హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ చద్దా, "కొత్త నగరాల్లో వృద్ధికి మా లక్ష్యం" అని అన్నారు. డీసీఆర్ హాస్పిటాలిటీ భాగస్వామ్యంపై సంస్థ హర్షం వ్యక్తం చేసింది. డీసీఆర్ గ్రూప్ భాగస్వాములు సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రఘురామ రెడ్డి కూడా ఈ ప్రాంతీయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్, నెల్లూరు వంటి ప్రాధాన్యత కలిగిన నగరాల్లో ఐటీసీ హోటల్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా, స్థానిక ఆతిథ్య రంగం మరింత అభివృద్ధి చెందనుంది.

### క్యాలిబ్రేజ్, పిక్సెలోడ్ సంయుక్తంగా ఏజెంటిక్ ఏఐ ల్యాబ్ ప్రారంభం



హైదరాబాద్‌లో అక్టోబర్ 15న, క్వాలిటీ ఇంజనీరింగ్ సంస్థ క్యాలిబర్ మరియు డిజిటల్ టెస్టింగ్ నిపుణులు పిక్సెలోడ్ కలిసి ఏజెంటిక్ ఏఐ పవర్డ్ ల్యాబ్-ఇన్-ఎ-బాక్స్‌ను ప్రారంభించారు. ఇది ఎంటర్‌ప్రైజ్ స్థాయిలో డిజిటల్ టెస్టింగ్‌ను సురక్షితంగా, వేగంగా, మరియు మేధస్సుతో నిర్వహించేందుకు రూపొందించిన విప్లవాత్మక పరిష్కారం. ఐఓఎస్ మరియు ఆండ్రాయిడ్ వాస్తవ డివైస్‌లపై కృత్రిమ మేధస్సుతో ఈ సొల్యూషన్ ప్లగ్-అండ్-ప్లే విధానంతో, సీఐ/సీడీ ఇంటిగ్రేషన్, ఆడిటింగ్ సిద్ధంగా ఉండే లాగ్స్ మరియు హైబ్రిడ్ స్కేలబిలిటీతో రూపొందించబడింది. ఇది బ్యాంకింగ్, ఆరోగ్య, ప్రభుత్వ రంగాలకు ప్రత్యేకంగా సరిపోతుంది. క్యాలిబర్ ఇండియా ఆపరేషన్స్ హెడ్ ఆధారిత టెస్టింగ్ చేయడం ద్వారా, సంస్థలు గో-టు-మార్కెట్ సమయాన్ని తగ్గించుకోవచ్చు, గోప్యత మరియు ప్రమాణాలను కాపాడుకోగలిగే మధుమూర్తి మాట్లాడుతూ, "ఇది ప్రతి సంస్థకు ఏఐ ఆధారిత టెస్టింగ్‌ను చేరువ చేసే లక్ష్యానికి స్ఫూర్తిగా నిలిచే పటిష్టమైన అడుగు" అని తెలిపారు. పిక్సెలోడ్ సీఈఓ అవినాష్ తివారి ఈ భాగస్వామ్యం ద్వారా సంస్థలు తమ స్వంతంగా టెస్టింగ్‌ను నిర్వహించుకునే అవకాశాన్ని పొందుతాయని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌లో మారియట్ "రోడ్ టు గివ్" కు 11 ఏళ్లు పూర్తి



మారియట్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రారంభమైన "రోడ్ టు గివ్" కార్యక్రమం ఈ సంవత్సరం 11వ వార్షికోత్సవాన్ని హైదరాబాద్‌లో ఘనంగా జరుపుకుంది. మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్‌మెంట్స్ వద్ద నిర్వహించిన 5కె పరుగుతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో నగరంలోని మారియట్ హోటళ్ల నుండి ఉద్యోగులు, భాగస్వాములు మరియు స్థానికులు పాల్గొన్నారు. శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే కాకుండా, సామాజిక బాధ్యతను పోషించేందుకు కూడా ఈ కార్యక్రమం మార్గదర్శకంగా నిలిచింది. ఈ సంవత్సరం 10,000 మందికి పైగా మారియట్ ఉద్యోగులు భారత్ అంతటా పాల్గొని, పరుగులు, నడకలు, సైక్లింగ్ వంటి శారీరక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ క్రమంలో రూ.1 కోటి దానం సేకరించబడగా, ఆ నిధులను చెన్నైకి చెందిన "రైజింగ్ స్టార్ ఔట్‌రీచ్ ఆఫ్ ఇండియా" అనే కుష్టురోగ బాధితులకు విద్య, వైద్య సహాయం మరియు వృత్తి శిక్షణ ద్వారా మద్దతు అందించే సంస్థకు అందించారు. మారియట్ యొక్క "పీపుల్ ఫస్ట్" విలువలను ప్రతిధ్వనిస్తూ, ఈ కార్యక్రమం సేవాభావం, కలిసికట్టుగా ముందడుగు వేయడం వంటి భావనను ప్రోత్సహిస్తోంది.

### హ్యుందాయ్ విస్తరణ దిశగా 2030 నాటికి ₹45,000 కోట్లు పెట్టుబడి



హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 2030 నాటికి ₹45,000 కోట్ల పెట్టుబడితో భారత్‌లో భారీ విస్తరణకు రంగం సిద్ధం చేస్తోంది. ముంబయిలో జరిగిన తొలి ఇన్వెస్టర్ డే కార్యక్రమంలో సంస్థ తన వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను ప్రకటించింది. ఇందులో 26 కొత్త ఉత్పత్తుల ప్రవేశం, ఎంపీవీ మరియు ఆఫ్‌రోడ్ ఎస్‌యూవీ విభాగాల్లో ప్రవేశం, 2027 నాటికి భారత్‌లో తయారీ అయ్యే తొలి డెడికేటెడ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ, మరియు లగ్జరీ బ్రాండ్ "జెనెసిస్" ప్రవేశం వంటి అంశాలు ఉన్నాయి. హ్యుందాయ్ 2030 నాటికి 15% కంటే ఎక్కువ దేశీయ మార్కెట్ వాటాను, 80% యూవీ (ఎస్‌యూవీ తదితర వాహనాలు) వాటా, మరియు 50% కంటే ఎక్కువ క్లీనర్ పవర్‌ట్రెయిన్ (సీఎన్‌జీ, ఎలక్ట్రిక్, హైబ్రిడ్) వాటాను లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ 1.5 రెట్ల ఆదాయ వృద్ధిని ఆశిస్తూ, ₹1 లక్ష కోట్ల టర్నోవర్ సాధించాలని, అలాగే 20%-% 40% డివిడెండ్ పాట్ గైడెన్స్‌ను ప్రకటించింది. గ్రామీణ మార్కెట్ నుండి 30% అమ్మకాల లక్ష్యంగా పెట్టుకుని, భారత్‌లో 85% జిల్లాల వరకు విక్రయ మరియు సేవల నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు తెలిపింది.

### భారత మార్కెట్‌లోకి శామ్‌సంగ్ గెలాక్సీ ఎం17 5జి విడుదల

శామ్‌సంగ్ తాజాగా గెలాక్సీ ఎం17 5జి స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. దీని ప్రారంభ ధర ₹12,499 (4జీబీ + 128జీబీ)గా నిర్ణయించబడింది. 6జీబీ మరియు 8జీబీ వేరియంట్లు వరుసగా ₹13,999, ₹15,499 ధరలకు లభించనున్నాయి. 3 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు ప్రముఖ బ్యాంకులు మరియు ఎన్ బీఎఫ్‌సీల భాగస్వామ్యం ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఈ ఫోన్ 50 ఎంపీ ఓఐఎస్ "నో షేక్" ట్రిపుల్ కెమెరా వ్యవస్థతో ఫోటోలు, వీడియోలలో కంపన లేకుండా కచ్చితమైన చిత్రాలను అందిస్తుంది. 13ఎంపీ సెల్ఫీ కెమెరా, అల్ట్రా వైడ్ మరియు మాక్రో కెమెరాలు దీన్ని ప్రత్యేకతగా నిలిపాయి. గెలాక్సీ ఎం17 5జి లో 6.7 అంగుళాల ఎఫ్‌హెచ్‌డి సూపర్అమోలెడ్ డిస్ప్లే, గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్రొటెక్షన్, ఐపీ54 డస్ట్ - స్ప్లాష్ రెసిస్టెన్స్ ఉన్నాయి. ఇది ఎక్సినోస్ 1330 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది మరియు ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యుఐ 7 పై నడుస్తుంది. 6 సంవత్సరాల ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్‌లు, సెక్యూరిటీ అప్‌డేట్‌లతో అందుబాటులో ఉంది.

## మూడోరోజూ స్టాక్ మార్కెట్‌కు లాభాలు

**ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బ్యాంక్ నిఫ్టీ-సెన్సెక్స్ 84,172 .. నిఫ్టీ కూడా 25,781.50 ల లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వం-రుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. ఉదయం ఐటీ షేర్లలో అమ్మకాలతో స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కార్పొరేట్ ఫలితాలు, విదేశీ మదుపర్ల పెట్టుబడుల రాక వంటి పాజిటివ్ అంశాలతో కాసేపటికే మళ్లీ పుంజుకొన్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 84,172 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని తాకగా.. నిఫ్టీ కూడా 25,781.50 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని అందుకుంది. బ్యాంక్ నిఫ్టీ 57,828.30 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,331.78 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,467.66) నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి 484.53 పాయింట్ల లాభంతో 83,952.19 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 124.55 పాయింట్ల లాభంతో 25,709.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ



ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటెర్నల్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60.46 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4338 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఐసీఐసీఐ లోంబార్డ్ లాభం పెరుగుదల, డివిడెండ్ ప్రకటన

ఐసీఐసీఐ లోంబార్డ్ 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసికంలో ₹820 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది, ఇది గతేడాదితో పోలిస్తే 18.1% పెరిగింది. కంపెనీ ₹6.50 ప్రతి షేరుకి మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. భారత బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ నూతన నిబంధనల ప్రకారం అక్టోబర్ 1, 2024 నుండి దీర్ఘకాలిక ఉత్పత్తులను 1 / ఎన్ పద్ధతిలో లెక్కించడం ప్రారంభమైంది, కాబట్టి గత సంవత్సరాల డేటాతో పోలిక సాధ్యం కాదు. మొత్తం ప్రీమియం ఆదాయం (జీడీపీఐ)లో స్వల్ప తగ్గుదల నమోదైంది. 2025 హాఫ్ ఇయర్‌లో ₹143.31 బిలియన్ల ఆదాయాన్ని సాధించగా, గతేడాది ఇదే సమయంలో ₹144.09 బిలియన్లతో పోలిస్తే 0.5% తక్కువ.




అయితే, కొత్త లెక్కింపు పద్ధతిని పరిగణనలోకి తీసుకోకుండా చూస్తే 4.2% వృద్ధి కనిపిస్తుంది. పొలాలు మరియు పెద్ద మొత్తాల ఆరోగ్య బీమాను తప్పించి చూస్తే వృద్ధి శాతం 3.5% కాగా, పరిశ్రమ మొత్తం వృద్ధి 10.5%గా ఉంది. లాభాలు మరియు నికర లాభాల పరంగా గణనీయమైన వృద్ధి నమోదైంది. పన్ను ముందు లాభం హెచ్ 1 ఆర్థిక సంవత్సరం 2026లో 22.3% పెరిగి ₹20.71 బిలియన్లకు చేరింది. అలాగే, పిఎటి 22.9% పెరిగి ₹15.67 బిలియన్లకు చేరింది. త్రైమాసిక లెక్కల్లో పిఎటి ₹8.20 బిలియన్లుగా ఉంది, ఇది గత ఏడాది ₹6.94 బిలియన్లతో పోలిస్తే 18.1% ఎక్కువ. కంపెనీ యొక్క రిటర్న్ ఆన్ ఎవరేజ్ ఇక్విటీ (రోఏఈ) 20.8%గా ఉంది. సాల్వెన్సీ నిష్పత్తి 2.73గా ఉండి, కనీస అవసరమైన స్థాయి అయిన 1.50 కంటే చాలా ఎక్కువగా ఉంది. అయితే, కాంబైండ్ రేషియో (నష్టాలు మరియు ఖర్చులు) కొద్దిగా పెరిగి 104.0%కి చేరింది, ఇది గత సంవత్సరం 103.2%తో పోలిస్తే అధికం. ఇది ప్రకృతి ప్రమాదాల కారణంగా వచ్చిన నష్టాల వల్ల అని కంపెనీ స్పష్టం చేసింది.

## సాంకేతికతతో గ్లోబల్ సౌత్‌లో ధూమపాన నిర్మూలన లక్ష్యం

టెక్నోవేషన్ 2025 కార్యక్రమంలో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ సంస్థ గ్లోబల్ సౌత్ ప్రాంతాల్లో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ధూమ-పాన రహిత ప్రత్యామ్నాయాల ప్రాముఖ్యతను వివరించింది. ఈ కార్యక్రమం దుబాయ్‌లో జరగ్గా, శాస్త్రం, సాంకేతికతలు ధూమపాన పరిమితికి సహాయపడే సాధనాలుగా ఎలా మారతాయో వివరణ ఇచ్చారు. సంస్థ సీఈఓ జేసెక్ ఓల్జాక్ మాట్లాడుతూ, ధూమపానరహిత భవిష్యత్తు సాధ్యమేనని, కానీ అందుకు అన్ని దేశాల్లో సరైన అవకాశాలు అందుబాటులో ఉండాలని అన్నారు.

జేసెక్ మాట్లాడుతూ, "ఈ రోజుల్లో కొన్ని దేశాల్లో సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా, ఇతర దేశాల్లో ఇంకా అత్యధిక ధూమపాన శాతం కనిపిస్తోంది. ఇది సరిగా కాదు. అందరికీ సమానమైన ప్రాప్తి ఉ




ఒడాలి" అని అన్నారు. ప్రజల జీవన విధానాల్లో మార్పు రావాలంటే, శాస్త్రీయ ఆధారాలున్న పరికరాలు అందుబాటులోకి రావాలని, ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, సామాజిక సంస్థలు, వినియోగదారులు కలిసి పని చేయాలని సూచించారు.

దక్షిణ ఆసియా, ఆఫ్రికా ప్రాంతాలకు సంబంధించి అధ్యక్షుడు ఫ్రెడెరిక్ డె విల్డే మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రజలు సిగరెట్ వల్ల కలిగే హానిని బాగా అర్థం చేసుకోలేరు, అలాగే ధూమ-పాన రహిత పరికరాల ఖర్చు అధికంగా ఉండటం వల్ల అవి అందరికీ చేరడం కష్టం అని అన్నారు. అందుకే, ప్రజల ఆదాయ స్థాయిని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఉత్పత్తుల శ్రేణిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

వ్యాఖ్యాత టొమాసో డి జియోవన్ని మాట్లాడుతూ, సరిగ్గా సమాచారాన్ని పంచుకోకపోతే అపోహలు, పాత విధానాలు కొనసాగుతాయని చెప్పారు. ప్రజారోగ్యం కోసం కొత్త విధానాలు, వాస్తవాధారిత నిర్ణయాలు అవసరమని, తద్వారా ప్రజలు మంచి ఎంపికలు చేసుకోగలుగుతారని వివరించారు. ఈ ప్రయాణం శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధిని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది.

## టాటా నెక్సాన్ సెప్టెంబర్ 2025లో భారతంలో టాప్ కార్

టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాలు తన నెక్సాన్ కారును సెప్టెంబర్ 2025లో భారత దేశంలో అత్యధికంగా విక్రయమైన కారుగా ప్రకటించింది. ఇది భారతదేశంలో మొదటిసారి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన ఎస్‌యూవీగా నిలిచింది. ప్రస్తుతం ఇందులో ఆధునిక అదాస్ సేఫ్టీ టెక్నాలజీని జోడించడం వలన ప్రయాణికులకు మరింత భద్రత కల్పిస్తోంది. అదాస్ సాంకేతికతలో ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, ఫార్వర్డ్ కొలిజన్ వార్నింగ్, లేన్ కీప్ అసిస్టెంట్, ట్రాఫిక్ సైన్ రీకగ్నిషన్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి.

ఇవి డ్రైవర్ మౌలిక జాగ్రత్తలను పెంపొందించి




ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ సాంకేతికతతో నెక్సాన్ ప్రయాణాలను మరింత సురక్షితంగా, స్మార్ట్‌గా మార్చుతోంది. టాటా నెక్సాన్ యొక్క తాజా ఎడిషన్ "రెడ్ చడార్క్" ను పరిచయం చేసింది. ఇది పెట్రోల్, డీజిల్, సిఎన్జీ శక్తి వాహనాలుగా లభిస్తుంది.

కారులో ఎరుపు రంగు ప్రత్యేక డిజైన్లు, పియానో బ్లాక్ గ్రిల్లే, ఎరుపు రంగు లెదర్ సీట్లు వంటి అలంకరణలు కలిగి ఉంది, ఇది కారుకు ఆకర్షణీయమైన రూపాన్ని ఇస్తుంది. టాటా మోటార్స్ అధిపక్షుడు శ్రీ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ, నెక్సాన్ భద్రత, ప్రదర్శన, డిజైన్ లో కొత్త ప్రమాణాలను సృష్టించి భారతీయ వినియోగదారుల విశ్వాసాన్ని పొందిందని తెలిపారు.

జీఎస్టీ సవరణలతో కూడిన ఈ ఉత్పత్తి భారత మార్కెట్లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని, నెక్సాన్ భవిష్యత్తులో కూడా ప్రగతిని కొనసాగిస్తుందని చెప్పారు.

## విప్రో ఫైనాన్షియల్ ఫలితాలు, భారీ డీల్స్ విజయం

విప్రో లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2025కి ముగిసిన త్రైమాసికంలో గ్లోబల్ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ $4.7 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ బుక్ చేసింది, వీటిలో $2.9 బిలియన్ భారీ డీల్స్ యాజమాన్యం సాధించింది, ఇది గత సంవత్సరం కంటే 90.5% పెరుగుదల.

మొత్తం ఆదాయం కాంటెంట్ కరెన్సీ పరంగా తేడాతో 0.3% పెరిగింది మరియు నికర ఆదాయం 1.2% యో వృద్ధిని నమోదు చేసింది. ఆపరేటింగ్ మార్జిన్ 17.2% వద్ద ఉంది, ఇది గత సంవత్సరం కంటే 0.4% విస్తరించింది. ఆపరేటింగ్ క్యాష్ ఫ్లో నికర ఆదాయానికి 103.8% గా నిలిచింది. విప్రోని ప్రధానంగా యూరప్, ఆప్మియా వంటి మార్కెట్లలో రవాణా పెరుగుదల తో, ఎ.ఐ ఆధారిత సేవల పై దృష్టి పెట్టడం ద్వారా వ్యాపారాన్ని మరింత బలోపేతం చేసింది.

కంపెనీ వివిధ రంగాల్లో ముఖ్యమైన మల్టీ-ఇయర్ ఒప్పందాలను సాధించింది, వీటిలో క్లౌడ్ మైగ్రేషన్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎ.ఐ ఆధారిత పరిష్కారాలు ఉన్నాయి.

ముఖ్యంగా ఆరోగ్య, ఫైనాన్స్, రిటైల్, టెలికాం రంగాల్లో విప్రో తన కస్టమర్లకు ఆధునిక సాంకేతిక పరిష్కారాలు అందిస్తోంది. విప్రో సీఈఓ శ్రీ శ్రీని పల్లియా మరియు సీఫ్ఓ శ్రీమతి అపర్ణ అయ్యర్ మాట్లాడుతూ, సంస్థ రాబోయే త్రైమాసికంలో కూడా వృద్ధి కొనసాగుతుందని, ఎ.ఐ ఆధారిత సేవల ద్వారా వినియోగదారులకు మరింత విలువ కల్పిస్తుందని తెలిపారు. విప్రో తన వ్యూహాన్ని మె-రుగుపరిచే దిశగా పలు రంగాల్లో ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు.

## 276 కోట్ల కస్టమర్ సందర్శనలతో అన్ని రికార్డులను చెరిపేసింది!

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 లో 276 కోట్లు కస్టమర్ సందర్శనలు నమోదయ్యాయి ఇప్పటి వరకు ఎన్నడూ లేనివి. 70% మంది వినియోగదారులు 2వ, 3వ శ్రేణి పట్టణాల నుంచి వచ్చారు. ప్రైమ్ సభ్యులకు 60% ఎక్కువగా అదే రోజు డెలివరీలు అయ్యాయి. కొత్త ప్రైమ్ సభ్యులలో 70% ప్రజలు పట్టణేతర ప్రాంతాలనుంచే ఉన్నారు.

ఖరీదులో తగ్గుదల, డిజిటల్ చెల్లింపుల్లో పెరుగుదల. ఈ ఉత్సవ కాలంలో వినియోగదారులు ₹1,000 కోట్లకుపైగా పొదుపు చేసారు బ్యాంక్ ఆఫర్లు, జీఎస్టీ ప్రయోజనాలు, క్యాష్‌బ్యాక్ రివార్డ్స్ ద్వారా. 25% ఆర్డర్లు యుపిఐ ద్వారా జరిగాయి. నో కాస్ట్ ఈఎంఐ వాడకం 10% పెరిగింది. గిఫ్ట్ కార్డుల కొనుగోళ్లు 42% పెరగడం, డిజిటల్ గిఫ్టింగ్ పై వినియోగదారుల మొగ్గు పెరిగిన దృష్టాంతం.

విక్రేతల విజయం, చిన్న వ్యాపారాలకు పెద్ద వేదిక: ఈ సంవత్సరం అత్యధిక సంఖ్యలో విక్రేతలు అమ్మకాలు చేశారని కంపెనీ వెల్లడించింది. వీరిలో ఎక్కువమంది చిన్న పట్టణాలనుంచి వచ్చారు. 'అమెజాన్ బజార్'లో 2 ఎక్స్ సెల్లర్ పెరుగుదలతో పాటు 15ఎక్స్ మంది ₹1 లక్షకి పైగా అమ్మకాలు నమోదు చేసుకున్నారు. 18 రాష్ట్రాల్లో అత్యధిక విక్రేతలు ₹1 లక్షకు పైగా అమ్మకాలు సాధించారు.

స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, హోమ్ అప్లయన్సులు, ఫ్యాషన్, ఆర్గానిక్ గ్రాసరీస్, బ్యూటీ ఉత్పత్తులు, మేడ్ ఇన్ ఇండియా బ్రాండ్స్ తదితర విభాగాల్లో భారీ అమ్మకాలు నమోదయ్యాయి. రెండు చక్రాల వాహనాలు 105% పెరిగాయి, ల్యాబ్-గ్రోన్ డైమండ్ జువెలరీ 390% వృద్ధి చెందింది. అవుట్డోర్ లివింగ్, స్మార్ట్ హోమ్ సొల్యూషన్స్, సేఫ్టీ గాడ్జెట్లపై వినియోగదారుల ఆసక్తి గణనీయంగా పెరిగింది. ఈ ఫెస్టివల్ సీజన్ ద్వారా అమెజాన్ భారత దేశపు అన్ని ప్రాంతాల వినియోగదారులకు, వ్యాపారులకు ఒక గొప్ప షాపింగ్ అనుభవాన్ని అందించింది.

## పీఎన్‌బీ మెట్‌లైఫ్ పెన్షన్ ఫండ్ - భద్రమైన రిటైర్మెంట్‌కు నూతన మార్గం

పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, పాలసీబజార్‌తో కలిసి, యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లలో భాగంగా పెన్షన్ కన్జంప్షన్ ఫండ్‌ను ప్రారంభించింది. ఈ నూతన పెట్టుబడి అవకాశాన్ని అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 31, 2025 వరకు అందుబాటులో ఉంచారు. ఈ సమయం తర్వాత యూనిట్లు కేటాయించబడతాయి. ప్రారంభ యూనిట్ ధరను రూ.10గా నిర్ణయించారు. దీర్ఘకాలిక పెట్టుబడిదారుల కోసం ఇది మంచి అవకాశం కానుంది. ఈ ఫండ్ ప్రధానంగా భారతదేశంలో పెరుగుతున్న వినియోగ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రూపకల్పన చేయబడింది. ప్రజల ఆదాయాల్లో పెరుగుదల, పట్టణీకరణ, డిజిటల్ రంగాల విస్తరణ వంటి అంశాల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక సంపద సాధించే లక్ష్యంతో దీనిని ప్రవేశపెట్టారు. పరిశోధన ఆధారంగా చురుకైన నిర్వహణ పద్ధతులు ఈ ఫండ్ ప్రత్యేకత. సాంప్రదాయ పొదుపు మార్గాల్లో మార్పుల నేపథ్యంలో ఇది సురక్షిత మార్గంగా నిలుస్తుంది.

వినియోగదారులు పీఎన్‌బీ మెట్‌లైఫ్ స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్, స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్ ప్రో వంటి యూనిట్ లింక్డ్ ప్లాన్ల ద్వారా ఈ పెన్షన్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. పదవీవిరమణ తర్వాత ఆర్థిక భద్రత కోసం దీని ద్వారా ఒక స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడే అవకాశం ఉంది. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది లాభదాయకంగా ఉండే అవకాశముంది.

పీఎన్‌బీ మెట్‌లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ముఖ్య కార్యనిర్వాహక అధికారి సమీర్ బన్సాల్ మాట్లాడుతూ, రిటైర్మెంట్ కోసం పెట్టుబడి అంటే జీవితంలో తీసుకునే కీలక ఆర్థిక నిర్ణయాల్లో ఒకటి అన్నారు.

ఇదే సమయంలో, పాలసీబజార్ ప్రతినిధి సర్బవీర్ సింగ్ మాట్లాడుతూ, దీర్ఘకాలిక వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారానే జీవనశైలిని కొనసాగించగలమని అభిప్రాయపడ్డారు.

### జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌కి ప్రథమార్థంలో ₹177 కోట్లు లాభం

జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఆర్థిక సంవత్సరం 26 ప్రథమార్థానికి ₹177 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఇది ₹222 కోట్ల వేగవంతమైన ప్రొవిజన్‌ను కలిగి ఉన్నప్పటికీ సాధించబడిన స్థిరమైన ప్రదర్శనగా పేర్కొనవచ్చు. బ్యాంక్ యొక్క స్థూల రుణ పోర్టుఫోలియో (జిఎల్‌పి) ₹31,655 కోట్లకు చేరింది, వార్షిక ప్రాతిపదికన 20% వృద్ధిని సాధించింది. డిపాజిట్లు ₹32,532 కోట్లకు పెరిగాయి, ఇది 31% సంవత్సరం వృద్ధిని సూచిస్తుంది. బ్యాంక్ రుణ గ్రంథంలో 73% సురక్షిత రుణాలే ఉండగా, ఈ సురక్షిత పుస్తకం 34% వృద్ధిని సాధించింది. బ్యాంక్ యొక్క స్థూల ఎన్‌పిఎ స్థాయి 2.8%, నికర %చీూూ% స్థాయి 0.9% వద్ద నిలిచాయి. క్యాపిటల్ అడిక్వసీ రేషియో (సిఎఆర్) 20.7% కాగా, లిక్విడిటీ కవరేజ్ రేషియో (ఎల్‌సిఆర్) 170% గా ఉంది. జన బ్యాంక్ వ్యయ పరిమితి నియంత్రణ, రుణ నాణ్యత మెరుగుదల, మరియు సురక్షిత రుణాలపై దృష్టితో భవిష్యత్తులో క్రెడిట్ ఖర్చులు తగ్గుతాయని భావిస్తోంది. మైక్రో ఫైనాన్స్ రంగంలో అనుకున్న మేరకు పునరుద్ధరణ జరిగితే, భవిష్యత్తులో లాభదాయకత మరింత మెరుగవుతుందని బ్యాంక్ ఆశిస్తోంది.

### మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచే దిశగా స్ట్రైడ్స్-ఇన్సెప్టా భాగస్వామ్యం

స్ట్రైడ్స్ ఫార్మా సైన్స్ లిమిటెడ్ మరియు ఇన్సెప్టా ఫార్మాస్యూటికల్స్ కలిసి మహిళల ఆరోగ్య పరిరక్షణలో కీలక అడుగు వేశారు. ఇన్సెప్టా అభివృద్ధి చేసిన సబ్‌క్యూటేనియస్ డిపో మెడ్రోక్సీప్రోజెస్టెరాన్ అసిటేట్ అనే త్రైమాసిక గర్భ నిరోధక మందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రీఅక్వాలిఫికేషన్ లభించింది. ఇది మొట్టమొదటి డబ్ల్యూహెచ్‌ఓ మంజూరైన జనరిక్ వెర్షన్ కావడం విశేషం. ఈ ఔషధాన్ని "మెడోజెన్ సబ్ క్యూ" బ్రాండ్ పేరుతో స్ట్రైడ్స్ ఆఫ్రికాలో మార్కెట్ చేయనుంది. మహిళలు సులభంగా ఉపయోగించగలిగే ఈ మందు, వైద్యుల సాయం లేకుండానే సరైన శిక్షణ అనంతరం స్వయంగా ఇంజెక్ట్ చేసుకునే అవకాశం కలిగిస్తుంది. దీనివల్ల మహిళలు తమ గర్భ నిరోధక ఎంపికలపై అధిక నియంత్రణ కలిగి ఉండగలుగుతారు. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్ల మందికి పైగా మహిళలు ఆధునిక గర్భనిరోధక పద్ధతుల యాక్సెస్ లేకపోవడం నేపథ్యంలో, ఈ ప్రీఅక్వాలిఫైడ్ జనరిక్ ప్రొడక్ట్ అందుబాటులోకి రావడం, చాలా ముఖ్యమైన ముందడుగుగా మారింది. స్ట్రైడ్స్ ఇప్పటికే ఆఫ్రికాలో తమ మహిళల ఆరోగ్య విభాగాన్ని విస్తరిస్తూ, విటాఫర్, ఎల్-జెస్ట్ వంటి బ్రాండ్లను విజయవంతంగా అందిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా స్ట్రైడ్స్ తన గ్లోబల్ సహకార వ్యూహాన్ని, నియంత్రణా నిపుణతను, ఆఫ్రికాలో తమ బలమైన ఉనికిని వినియోగించుకుంటూ మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా ముందుకు సాగుతోంది.

### అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయం 2026 ప్రవేశాలకు ప్రారంభం

అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయం బెంగళూరు మరియు భోపాల్ క్యాంపసులలో 2026 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను ప్రకటించింది. ఈ విశ్వవిద్యాలయం సమానత్వం, న్యాయం మరియు స్థిరత్వం అనే విలువలపై ఆధారపడి విద్యను సమాజంలో మార్పు కోసం సాధనంగా ఉపయోగించేందుకు కట్టుబడి ఉంది. ఇక్కడ అందించే పీజీ, యూజీ ప్రోగ్రామ్‌లు విద్యార్థులకు గట్టి అకడమిక్ బేస్‌తో పాటు సమాజంతో అనుసంధానం కలిగిన ప్రాయోగిక అనుభవాన్ని అందిస్తాయి. విద్యార్థులు తత్వాన్ని సాధనతో అనుసంధానించడంతో పాటు సమాజానికి ప్రయోజనకరమైన దిశగా పనిచేసే సామర్థ్యాన్ని పొందగలుగుతారు. విద్య అంటే కేవలం డిగ్రీ కాదు, అది జీవిత లక్ష్యాన్ని తెలుసుకునే ప్రక్రియ అని విశ్వవిద్యాలయం నమ్ముతుంది. విద్య, అభివృద్ధి, ఆర్థికశాస్త్రం, ఆరోగ్య మరియు స్థిరత్వం వంటి రంగాల్లో పీజీ కోర్సులుబీ హ్యూమానిటీస్, సైన్స్ మరియు సామాజిక శాస్త్రాల్లో యూజీ కోర్సులను విశ్వవిద్యాలయం అందిస్తోంది. సమాజానికి చైతన్యం కలిగించే యువతను తయారు చేయడమే ప్రధాన లక్ష్యంగా, విద్యార్థులను ప్రశ్నించడానికీ, ఆచరించడానికీ, మార్పుకు మార్గదర్శులవ్వడానికీ ప్రోత్సహిస్తుంది.

### జెట్టై రీస్ట్రక్చరింగ్ పథకం సింగపూర్ కోర్టు ఆమోదం

జెట్టై ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిష్ఠాత్మక సింగపూర్ హైకోర్టు ఆమోదంతో వజిర్‌ఎక్స్ రీకవరీలో ముఖ్యమైన పురోగతి సాధించింది. 95.7% క్రెడిటర్లు పథకానికి మద్దతు ప్రకటించిన తర్వాత, ఈ నిర్ణయం వజిర్‌ఎక్స్ వేదిక తిరిగి ప్రారంభానికి మార్గం సిద్ధం చేసింది. వజిర్‌ఎక్స్ వ్యవస్థ 10 వ్యాపార దినాల్లో తిరిగి ప్రారంభమవుతుంది మరియు క్రెడిటర్లకు టోకెన్ పంపిణీ జరుగుతుంది. భద్రతా పటిష్టత కోసం బిట్‌గోతో భాగస్వామ్యం కూడా చేశారు.

### స్కూట్ విస్తరిస్తోంది దక్షిణపూర్వ ఆసియా నెట్‌వర్క్

సింగపూర్ ఎయిర్లైన్స్ యొక్క లో-కాస్ట్ బ్రాండ్ స్కూట్ డిసెంబర్ 2025 నుండి ఇండోనేషియాలోని లాబువాన్ బాజో, మెదాన్, పాలెంబాంగ్, సెమరాంగ్ నగరాలకు కొత్త రూట్లు ప్రారంభిస్తోంది. ఈ మార్గాల ద్వారా స్కూట్ ఇండోనేషియాలో తన ప్రస్థానాన్ని బలపరిచేసుకుంటోంది. అదనంగా,




బ్యాంకాక్, బాలి, జకార్తా, కొ సుమాయి, కొటా కినబాలు, పెనాంగ్ వంటి ప్రాముఖ్యమైన గమ్యస్థలాలకు విమాన సేవలు పెంచుతూ, ప్రయాణీకుల డిమాండ్‌ను తీర్చేందుకు సిద్ధమవుతోంది. దీని ద్వారా దక్షిణపూర్వ ఆసియాలో స్కూట్ యొక్క వారం వారీ విమానాల సంఖ్య 120కు పెరిగి, మొత్తం 83 గమ్యస్థలాలను 18 దేశాలలో సేవలందిస్తుంది.

### టాటా మోటార్స్ ప్రారంభం: కొత్త ఎల్‌పిఓ 1822 బస్సు చాస్సీ



టాటా మోటార్స్ కమర్షియల్ వాహనాలు భారతీ-య అంతర్జిల్లా ప్రయాణాన్ని మార్చేందుకు కొత్త టాటా ఎల్‌పిఓ 1822 బస్సు చాస్సీని పరిచయం చేసింది. ఈ చాస్సీ పూర్తి ఎయిర్ సస్పెన్షన్‌తో సౌకర్యవంతమైన, శబ్దం, కంపనం తక్కువగా ఉండే ప్రయాణాన్ని అందిస్తుంది. 36 నుంచి 50 సీటర్ల వరకు అనుకూలీకరణతో నౌకాదళం ఆపరేటర్లకు లాభదాయకమైన, సమర్థవంతమైన పరిష్కారం ఇది. 5.6-లీటర్ కమిన్స్ డీజిల్ ఇంజిన్ శక్తివంతమైన పనితనంతో పాటు ఇంధన దక్షతను కలిగిస్తుంది. ఫ్లీట్ ఎడ్జ్ కనెక్టెడ్ వాహన ప్లాట్‌ఫారమ్ నాలుగేళ్ల ఉచిత సభ్యత్వంతో ప్రయాణ నిర్వాహకులకు మెరుగైన నిర్వహణ సౌకర్యాలు అందిస్తుంది. టాటా మోటార్స్ భారత అంతర్జిల్లా ప్రయాణ రంగంలో నూతన ప్రగతి దిశగా ముందుకెళుతోంది.

### డిజిటల్ మోసంపై హెడీఎఫ్‌సీ బ్యాంక్ సూచనలు

హెడీఎఫ్‌సీ బ్యాంక్ డిజిటల్ మోసానికి బలైపోతే తీసుకోవాల్సిన మూడు కీలక చర్యలను 'ఎల్బీడబ్ల్యు' అనే సులభమైన సూత్రంగా ప్రవేశపెట్టింది. ఇందులో మొదటగా, నేరశాస్త్ర సంస్థలకు 1930 హెల్ప్‌లైన్ లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని, తరువాత బ్యాంక్‌కు తక్షణమే అనధికార లావాదేవీలు తెలియజేసి




కార్డులు, యుపిఐ, నెట్ బ్యాంకింగ్ ను బ్లాక్ చేయించుకోవాలని, చివరగా, పరికరాలను పూర్తిగా క్లియర్ చేసి పాస్‌వర్డ్‌ను మార్చుకోవాలని సూచించింది. ఈ చర్యలు డబ్బు తిరిగి పొందడంలో సహాయపడతాయని, భవిష్యత్తులో మోసాల నుండి రక్షణ కల్పిస్తాయని బ్యాంక్ పేర్కొంది. బ్యాంక్ సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది.

### ఆంధ్రా-తెలంగాణలో దీపావళి బస్సు బుకింగ్‌లు 39% పెరుగుదల

దీపావళి పండుగ సమయానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బస్సు బుకింగ్‌లలో 39% వృద్ధి రెడ్‌బస్ డేటా ప్రకారం గమనించబడింది. 15 నుంచి 27 అక్టోబర్ 2025 వరకు ఈ సంవత్సరం బుకింగ్‌లు గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాదు-బెంగళూరు, విజయవాడ-హైదరాబాదు, విశాఖపట్నం మార్గాలపై ప్రయాణం అధికంగా ఉంది. ప్రయాణికులలో 62% ఎసి బస్సులను, 59% స్లీపర్ బస్సులను ఎంచుకున్నారు. పురుషులు 64% మరియు మహిళలు 36% ప్రయాణం చేస్తున్నట్లు ఉన్నది. పెద్ద నగరాలతో పాటు చిన్న పట్టణాలు, గ్రామాల నుండి కూడా పండుగల సందర్భంగా ప్రయాణం జోరుగా ఉన్నది. రెడ్‌బస్ ఈ ప్రయాణాలను సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రెడ్‌బస్ అందించిన ఈ ట్రెండ్‌లు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో పండుగ వేళ ప్రయాణాలు పెరుగుతోందని సూచిస్తున్నాయి. ప్రజలు రాష్ట్రాల లోపల మరియు వెలుపల ఎలా ప్రయాణాలు చేస్తున్నారో ఇది హైలైట్ చేస్తుంది.

సూర్య
విజయవాడ
శనివారం
18 అక్టోబర్ 2025





"సృజనాత్మకత అంటే తప్పులు చేయడానికి మిమ్మల్ని మీరు అనుమతించడం. కళ అంటే దేన్ని ఉంచుకోవాలో తెలుసుకోవడం."
- స్కాట్ ఆడమ్స్



"గొప్ప పనులు చిన్న చిన్న విషయాల శ్రేణి ద్వారా జరుగుతాయి."
- విన్సెంట్ వాన్ గోగ్



"సృజనాత్మక జీవితాన్ని గడపడానికి, మనం తప్పు చేశామనే భయాన్ని కోల్పోవాలి."
- జోసెఫ్ చిల్టన్ పియర్స్

# నీతీశ్ నాయకత్వంలోనే ఎన్‌డిఏ పోటీ

## ఫలితాల తర్వాతే సీఎం అభ్యర్థిపై నిర్ణయం

**కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా :** పట్నా : బిహార్‌లోని ఎన్డీఏలో చీలికలు ఉన్నాయనే ఊహాగానాలను కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తోసిపుచ్చారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ అధినేత, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీఏ పోటీ చేస్తుందని వెల్లడించారు. ఎన్నికల తర్వాతే బీజేపీ, దాని మిత్ర పక్షాలు సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తాయని స్పష్టం చేశారు. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత ఎన్డీఏ గత రికార్డులన్నింటినీ బద్దలు కొడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన కీలక విషయాలను వెల్లడించారు.

**'ఎన్నికల ఫలితాల తర్వాతే సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తాం'**

"నీతీశ్ కుమార్ మళ్లీ బిహార్ ముఖ్యమంత్రి అవుతారా? లేదా? అని నిర్ణయించేది నేను కాదు. ప్రస్తుతానికి, మేము నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల బరిలో దిగుతున్నాం. ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీఏ పక్షాలన్నీ కలిసి కూర్చుని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయిస్తాయి. 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధాని మోదీని నీతీశ్ కలిశారు. జేడీయూ కంటే ఎక్కువ సీట్లు గెలుచుకున్న బీజేపీకి చెందిన అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కానీ మేము ఎల్లప్పుడూ మా కూటమిని గౌరవించాం. నీతీశ్ కుమార్ సంపాదించుకున్న గౌరవం, ఆయన సీనియారిటీ ఆధారంగా ఆయనకే బిహార్ పగ్గాలు అప్పగించాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

**నీతీశ్ ఆరోగ్యంపై అమిత్ షా క్లారిటీ**

అలాగే తరచుగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ కూటములు మార్చడంపైనా అమిత్ షా స్పందించారు. నీతీశ్ను భారత సోషలిస్ట్ రాజకీయాల్లో కీలక వ్యక్తిగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల నీతీశ్కు దీర్ఘకాలంగా ఉన్న వ్యతిరేకతను హైలైట్ చేశారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ పాలనను గట్టిగా వ్యతిరేకించి నీతీశ్ కుమార్ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమంలో చేరారని గుర్తు చేసుకున్నారు. అలాగే నీతీశ్ ఆరోగ్య పరిస్థితిపై విపక్షాలు పదేపదే చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా వివరణ ఇచ్చారు. తాను నీతీశ్తో ముఖాముఖిగా మాట్లాడానని, ఫోన్లో కూడా సంభాషించానని, ఆ సమయంలో బిహార్ సీఎంలో ఎలాంటి అనారోగ్య సమస్యలను గమనించలేదన్నారు. వృద్ధాప్యం కారణంగా కొన్ని సమస్యలు తలెత్తవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే సీఎం నీతీశ్ మాత్రమే కాదు, ఆయన బృందం కూడా పరిపాలనా వ్యవహారాలను నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.

**ఆర్జేడీ, లాలూపై విమర్శలు**

అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, మహాఘట్ బంధన్పై అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలూ పాలనను చూసిన బిహార్ ప్రజలు, మళ్లీ తమ రాష్ట్రంలో మహాఘట్ బంధన్ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మిత్రదేశాలను తక్కువగా చూస్తుందని దుయ్యబట్టారు. ఇతర పార్టీలను తక్కువ చేసి చూడడం వల్ల కాంగ్రెస్ కూడా చిన్నదిగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ కు ఉన్న ఈ అహంకారమే ఆ పార్టీని బిహార్ నుంచి బంగాల్ వరకు అన్ని రాష్ట్రాలలో పట్టును కోల్పోయేలా చేసిందన్నారు.



**ఎన్డీఏ దూకుడు– మహాఘట్ బంధన్ డీలా!**

243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్లో రెండు దఫాల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 6, 11న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. అదే నెల 14న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఇప్పటికే ఎన్డీఏ కూటమి సీట్ల సర్దుబాటును పూర్తి చేసుకుని తమ అభ్యర్థులను ప్రకటించి దూకుడు ప్రదర్శిస్తోంది. బీజేయూ, జేడీయూ చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. చిరాగ్ పాసవాన్ కుచెందిన ఎల్జేపీ (రామ్ విలాస్) 29 స్థానాల్లో, హిందుస్థానీ అవామ్ మోర్చా, ఆర్ఎల్ఎం చెరో 6 స్థానాల్లో పోటీ చేస్తాయి. అయితే మొదటి విడత నామినేషన్ దాఖలకు గడువు ఆఖరి రోజైనా ఇంకా ఇండియా కూటమి మధ్య సీట్ల సర్దుబాటు కొలిక్కి రాకపోవడం గమనార్హం. సీట్ల సర్దుబాటుపై లాలూకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారు. ఇరువురు నేతలు సీట్ల ఒప్పందంపై చర్చించారు.

## ఉప రాష్ట్రపతి నివాసానికి బాంబు బెదిరింపులు



చెన్నై: తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. కొన్ని రోజులుగా ప్రముఖుల ఇళ్లు, ప్రధాన కార్యాలయాలకు బాంబు బెదిరింపులు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఉప రాష్ట్రపతి సీ పీ రాధాకృష్ణన్ నివాసమే లక్ష్యంగా ఈ బెదిరింపులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం చెన్నై లోని ఉప రాష్ట్రపతి నివాసంలో బాంబు అమర్చినట్లు రాష్ట్ర డీజీపీ కార్యాలయానికి మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది ఆయన ఇంటికి చేరుకొని తనిఖీలు చేయగా.. ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదని అధికారులు తెలిపారు. దీంతో ఇది బూటకపు బెదిరింపుగా నిర్ధరించారు. ఇక, ఈ మెయిల్ పంపిన వారిని పట్టుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

**పరీక్ష ఎగ్గొట్టేందుకు.. బాంబు బెదిరింపులు**

పరీక్ష ఎగ్గొట్టేందుకు ఓ విద్యార్థి ఏకంగా పాఠశాలలో బాంబు ఉందంటూ బెదిరింపులకు పాల్పడిన ఘటన దిల్లీలో చోటుచేసుకుంది. గురువారం విశాల్ భారతి పబ్లిక్ స్కూల్కు ఈ–మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు తనిఖీలు చేయగా.. ఎలాంటి పేలుడు పదార్థాలు దొరకలేదు. దీంతో ఇది బూటకమైనదిగా పేర్కొన్నారు. మెయిల్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేయగా.. బెదిరింపులకు పాల్పడింది ఆ పాఠశాల్లోని విద్యార్థి అని తేలింది. దీంతో అతడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించారు. పరీక్షలకు భయపడే తాను ఇలా చేశానని విద్యార్థి అంగీకరించాడు. దీంతో పోలీసులు బాలుడిని మందలించి ఇంటికి పంపించేశారు.

## అమెరికాతో సౌదీ అరేబియా రక్షణ ఒప్పందం



న్యూఢిల్లీ పాకిస్థాన్– సౌదీ అరేబియాల మధ్య ఇటీవల వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సౌదీ అరేబియా అగ్రరాజ్యం అమెరికా తో రక్షణ ఒప్పందం చేసుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈమేరకు ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. సౌదీ అరేబియా ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ మరికొన్ని రోజుల్లో వైట్హౌస్ సందర్శనకు వస్తున్నారు. ఆ సమయంలో ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. సౌదీ ప్రిన్స్ వచ్చినప్పుడు ఓ ఒప్పందంపై సంతకాల గురించి చర్చలు జరిగాయని, కానీ వాటి వివరాలు అస్పష్టంగా ఉన్నాయని ట్రంప్ పరిపాలనలోని సీనియర్ అధికారి తెలిపారు. దీని తర్వాత యూఎస్– ఖతార్ల మధ్య కీలక ఒప్పందం జరిగింది. అలాంటిదాన్నే ఇప్పుడు సౌదీతోనూ చేసుకునేందుకు అగ్రరాజ్యం సిద్ధమైనట్లు సమాచారం. 2,000 తోమహాక్ క్షిపణులతో పుతిన్పై గురి: ట్రంప్ హెచ్చరిక ఇక, సౌదీతో చేసుకొనే ఈ రక్షణ సహకారం తమ ప్రాంతీయ వ్యూహానికి బలమైన పునాది అని అమెరికా విదేశాంగ అధికారులు పేర్కొన్నారు. ఈ రక్షణ ఒప్పందం కథనంపై అటు వైట్హౌస్ గాని.. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ అరేబియా ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ల మధ్య ఇటీవల కీలక ఒప్పందం జరిగింది. రెండు దేశాల్లో దేనిపైనైనా శత్రువు దాడి జరిపితే అది ఇద్దరి పైనా జరిగిన దాడిగా భావిస్తామని, అప్పుడు ఇరువురూ ప్రత్యర్థితో పోరాడాలన్నది ఆ ఒప్పందం సారాంశం.

# 'దళితుడి కుటుంబాన్ని నేరస్థుల్లా చూస్తున్నారు

## న్యాయం చేయాల్సిందే' రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ : ఉత్తర్ప్రదేశ్లోని రాయ్బరేలీలో మూక దాడిలో హత్యకు గురైన దళిత వ్యక్తి హరి ఓం వాల్మీకి కుటుంబాన్ని లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కలిశారు. బాధితుడి కుటుంబాన్ని నేరస్థుల్లా చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని ఇంట్లోనే బంధించిందంటూ వ్యాఖ్యానించారు. బాధితుడి కుటుంబసభ్యులను గౌరవించాలని కోరారు. హరి ఓం వాల్మీకి కుటుంబసభ్యుల్లోకి ఒకరికి వైద్య చికిత్స అవసరం ఉన్నా, అధికారుల చర్యల కారణంగా దానిని పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. "ఆ కుటుంబం నేరం చేయలేదు. వారిపై నేరం జరిగింది. కానీ వారిని నేరస్థులుగా చూస్తున్నారు. వారిని ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వడం లేదు. వారిని బెదిరిస్తున్నారు. వారు అడుగుతున్నదల్లా న్యాయం మాత్రమే. ఆ ఇంట్లో ఓ అమ్మాయికి ఆపరేషన్ చేయవలసి ఉంది, కానీ ప్రభుత్వం వారిని నిర్బంధించడం వల్ల అది జరగలేదు" అని రాహుల్ గాంధీ తెలిపారు.

**నేరస్థులపై చర్యలు తీసుకోవాలి!**



ఆ తర్వాత న్యాయం పాటించాలని, కానీ కుటుంబాన్ని గౌరవించాలని ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ను రాహుల్ గాంధీ కోరారు."దేశం లో దళితులపై దారుణాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి గారిని న్యాయం చేయాలని నేను కోరుతున్నాను. వారిని (కుటుంబాన్ని) గౌరవించాలి. నేరస్థులపై చర్యలు తీసుకోవాలి. వారిని రక్షించకూడదు" అని ఆయన అన్నారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నిరంతర మద్దతును అందించి, సాధ్యమైనంత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

**న్యాయం కోసం పోరాడుతాం: రాహుల్ గాంధీ**

"నేను మృతుడి కుటుంబాన్ని కలుసుకుని వారి మాట విన్నాను. కాంగ్రెస్ పార్టీ, నేను ఆ కుటుంబానికి సాధ్యమైనంత సహాయం అందించడానికి మా వంతు ప్రయత్నం చేస్తాం. దేశంలో దళితులపై ఎక్కడ దారుణాలు జరిగినా, కాంగ్రెస్ అక్కడ ఉంటుంది. మేం సాధ్యమైనంత సహాయం అందిస్తాం. న్యాయం కోసం పోరాడుతాం" అని రాహుల్ గాంధీ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దొంగగా అనుమానిస్తూ హరి ఓం వాల్మీకిపై ఇటీవల గ్రామస్థులు దాడికి పాల్పడ్డారు.

ఆ ఘటనలో దళిత వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. జిల్లాలోని ఉంచహార్ అనే నగర పంచాయితీలో ఈ నెల 1 రాత్రి జరిగిన దాడికి సంబంధించిన వీడియో వైరల్గా మారింది. దళిత వ్యక్తిని గ్రామస్థులు తీవ్రంగా కొడుతున్న దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి.

# డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు..

## పెద్ద ముప్పుగా మారాయంటూ సుప్రీం ఆందోళన



న్యూఢిల్లీ : డిజిటల్ అరెస్టులు . ఇటీవల సైబర్ నేరగాళ్లు ఎంచుకొన్న కొత్త పంథా ఇదే. దీని పేరు చెప్పి అవతలి వ్యక్తులను భయాందోళనకు గురిచేస్తూ.. పెద్ద మొత్తంలో సొమ్ములు కాజేస్తున్నారు. దేశంలో ఈ డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి. తాజాగా ఈ మోసాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సుమోటోగా తీసుకున్న ఓ కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సీబీఐలకు వారి స్పందన తెలపాలని న్యాయస్థానం ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. హరియాణా లోని అంబాలాకు చెందిన 73 ఏళ్ల ఓ మహిళ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్కి ఫిర్యాదు పత్రం రాశారు. అందులో.. తనను డిజిటల్ అరెస్టు చేయమని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారన్నారు. రూ.కోటి ఇస్తే ఈ అరెస్టు నుంచి బయటపడొచ్చని వారు బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపారు. కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లుగా నకిలీ పత్రాలు చూపించి నేరగాళ్లు సొమ్ములు కాజేయడాన్ని సీజేఐతో సహా సీనియర్ న్యాయమూర్తులు తీవ్రంగా పరిగణించారు. అంబాలా కేసును న్యాయస్థానం సుమోటోగా తీసుకోగా.. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం శుక్రవారం దీనిపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు సంబంధించి నకిలీ సంతకాలు, సుప్రీం, హైకోర్టులు ఆదేశాలు జారీ చేసినట్లు పత్రాలు చూపించి ఇలాంటి నేరాలకు పాల్పడటం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసం దెబ్బతింటుందని ధర్మాసనం పేర్కొంది. వీటిని సాధారణమైన మోసాలుగా పరిగణించలేమని వ్యాఖ్యానించింది. ఇలాంటి నేరాలను బయటపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర పోలీసుల మధ్య సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. ఇక, అంబాలా కేసుకు ఇప్పటివరకు జరిగిన దర్యాప్తుపై స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాలని అటార్నీ జనరల్ను, స్థానిక సైబర్ క్రైమ్ విభాగానికి సూచించింది. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి స్పందన తెలియజేయాలని కేంద్రం, సీబీఐలను సుప్రీంకోర్టు ఆదేశించింది.

# హైదరాబాద్ నుంచి వచ్చి ఎవరేం చేయలేరు

## ఎంఐఎం పార్టీపై ప్రశాంత్ కిషోర్ విమర్శలు

పట్న : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అన్ని రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అదే సమయంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. జోకిహాట్ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ లోక్సభ ఎంపీ సర్ఫరాజ్ ఆలం జన్సురాజ్ పార్టీలో చేరారు. దీంతో ఆయనను స్వాగతించిన ప్రశాంత్ కిషోర్ పలు వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీపై విమర్శలు గుప్పించారు. అయితే సర్ఫరాజ్ ఆలం చేరిక సీమాంచల్లో భయ రాజకీయాల నుంచి అభివృద్ధి రాజకీయాలకు మారడాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు. సర్ఫరాజ్ ఆలం నాయకత్వంలో, జన్సురాజ్ సీమాంచల్ ప్రాంతంలో సుదీర్ఘ వారసత్వాన్ని కొనసాగిస్తారని తెలిపారు. సీమాంచల్కు చెందిన ముస్లిం మాత్రమే ఆ ప్రాంత మనోవేదనలను అర్థం చేసుకోగలడని ప్రశాంత్ కిషోర్ చెప్పారు.

**హైదరాబాద్ నుంచి వచ్చే ఎవరూ ఏం చేయలేరు!**

అంతే కానీ హైదరాబాద్ నుంచి వచ్చే ఎవరూ ఏం చేయలేరని ఎంఐఎంపై పరోక్షంగా విమర్శలు చేశారు. బిహార్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ, ఇండీ బ్లాక్లు అధిక ధరలకు సీట్లు అమ్ముకుంటున్నాయని ఆరోపించారు. సీట్లు అమ్మడానికి పోటీలో ఉన్నందున కూటములలో అంతర్గత కలహాలు ఉన్నాయని చెప్పారు.

**చట్టబద్ధంగా సవాలు చేస్తా!**

బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరిపై ప్రశాంత్ కిషోర్ తన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ఆయన ఎన్నికల అఫిడవిట్ను ప్రస్తావిస్తూ, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడో లేదో, 1995 హత్య కేసులో పాత్ర ఏమిటో స్పష్టం చేసి ఉండాలని అన్నారు. సామ్రాట్ అఫిడవిట్లో లోపాలు, అక్రమాలకు చట్టబద్ధంగా సవాలు చేస్తానని ప్రశాంత్ కిషోర్ తెలిపారు."ఈరోజు, సామ్రాట్ చౌదరి అప్డేట్ చేసిన అఫిడవిట్ను విడుదల చేశారు. గతంలో, సామ్రాట్ చౌదరిని 10వ తరగతి ఎప్పుడు ఉత్తీర్ణుడయ్యాడని అడిగినప్పుడు, దానిని అఫిడవిట్లో చదవవచ్చని ఆయన అన్నారు. ఈరోజు నేను దానిని చదవడానికి ప్రయత్నిస్తున్నానుయ కానీ 10వ తరగతి ఎప్పుడు ఉత్తీర్ణుడయ్యాడో ఎక్కడా చెప్పలేదు. కామరాజ్ విశ్వవిద్యాలయంలో PFC (ప్రీ-ఫౌండేషన్ కోర్సు) పూర్తి చేశానని కూడా చెప్పుకుంటున్నారు. PFC అనేది తమిళం మాట్లాడే వారి కోసం, ఏదేమైనా 10వ తరగతి ఉత్తీర్ణుడయ్యాడోరో లేదో ఇంకా స్పష్టం చేయలేదు" అని ఆయన అన్నారు.

**ఇదే సరైన వేదిక: ఆలం**

సీమాంచల్ ప్రాంతానికి చెందిన దివంగత ఆర్జేడీ నాయకుడు తస్లీమ్ ఉద్దీన్ కుమారుడైన సర్ఫరాజ్ ఆలం, జన్సురాజ్లో చేరాక పలు వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిషోర్ దార్శనికతతో బిహార్ను మార్చాలని సంకల్పించిన జన్సురాజ్ పార్టీకి వందనం చేస్తున్నట్లు తెలిపారు. సీమాంచల్ ప్రజల కోసం పోరాడటానికి తన తండ్రి స్వప్నాన్ని కొనసాగించేందుకు ఇది సరైన వేదిక అని పేర్కొన్నారు.




**పాత దాల్–చట్నీ రాజకీయాలే!**

ఆ తర్వాత ఆర్జేడీపై విమర్శలు గుప్పించారు సర్ఫరాజ్ ఆలం. తనకు చాలా కాలంగా ఒక రకమైన ఊపిరిముట్టని వాతావరణం కట్టిపడేస్తోందని, అక్కడ అదే పాత దాల్–చట్నీ రాజకీయాలే కొనసాగుతున్నాయంటూ వ్యాఖ్యానించారు. తన తండ్రి తస్లీమ్ ఉద్దీన్ గురించి ప్రస్తావిస్తూ, సీమాంచల్లో సామాజిక న్యాయం, సమానత్వాన్ని నిర్ధారించడానికి సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. ప్రస్తుతం బిహార్లో విద్యారంగం క్షీణించిందని, అవినీతి బాగా పెరిగిందని ఆరోపించారు సర్ఫరాజ్. పేదరికాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన అన్నారు.

## ఏకకాలంలో భారత్, అఫ్గాన్‌తో యుద్ధానికి సిద్ధం



న్యూఢిల్లీ: భారత్పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనలు చేసింది. అఫ్గానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేశారు .తాలిబన్తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. ఖ్వాజా ఆసిఫ్ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్న ఎదురుకాగా... ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను" అని చెప్పారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. "వారివల్ల పాక్కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలి" అని వ్యాఖ్యలు చేశారు. "పాక్ ఉగ్రవాద సంస్థలకు ఆతిథ్యమిచ్చి వారి కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగువారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటు. అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాలపై సార్వభౌమత్వాన్ని చెలాయించడం పాక్కు కోపం తెప్పిస్తోంది" అని భారత విదేశాంగశాఖ మండిపడింది.

# హెచ్ 1బీ వీసా ఫీజులపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టులో సవాల్

- లక్ష డాలర్లకు హెచ్ 1బీ వీసా ఫీజు పెంచేసిన అమెరికా ప్రభుత్వం
- దీన్ని వ్యతిరేకిస్తూ యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టులో కేసు
- ఇది ట్రంప్ అధికార పరిధిని మించినదని దావా




న్యూఢిల్లీ: యూఎస్ హెచ్ 1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై చాలానే గందరగోళం రేగింది. భారత్, చైనా దేశాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురైంది. దాంతో పాటూ లాటరీ విధానాన్ని తీసేస్తామని కూడా ప్రకటించింది ట్రంప్ ప్రభుత్వం. దీని వలన అమెరికాలో ఉన్న టెక్ కంపెనీలే నష్టపోతాయన్నది వాస్తవం. అయితే ఇప్పటి వరకూ ఏ కంపెనీ కూడా ట్రంప్ ను హెచ్ 1బీ వీసాల విషయమై ప్రశ్నించలేదు.

**చాలా కష్టమౌతోంది..**

అయితే ఇప్పుడు 3లక్షల మంది వ్యాపారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న యూస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై దావా వేసింది. ఆయన అధికార పరిధికి మించి నిర్ణయాన్ని తీసుకున్నారని అందులో ఉటంకించింది. డీసీలోని ఫెడరల్ కోర్టులో ఈ దావా ఫైల్ అయింది. కాంగ్రెస్ తీసుకొచ్చిన సంక్లిష్టమైన వీసా వ్యవస్థను ఇది దెబ్బతీస్తోందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆందోళన వ్యక్తం చేసింది. దీని వలన చాలా కంపెనీలు నష్టపోతున్నాయని...తక్కువ నైపుణ్యం కలవారిని నియమించుకోవాల్సి వస్తుందని చెబుతోంది. అంతేకాదు ఈ నిర్ణయం వలన హెచ్–1బీ ఉద్యోగులను బలవంతంగా తగ్గించుకొనే పరిస్థితి ఏర్పడింది. ఇది వారి పెట్టుబడిదారులతో పాటు కస్టమర్లు, సొంత ఉద్యోగులపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోందని వాదించింది.

**ఛాంబర్ ఆఫ్ కామర్స్..**

అమెరికాలో ఉన్న మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, మెటా, వాల్ మార్ట్ వంటి దిగ్గజ సంస్థలతో సహా దేశంలోనే అత్యధిక కంపెనీల సభ్యత్వం కలిగిన వ్యాపార సంస్థల లాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇదిపోరాటంలోకి దిగితే ఎదురు నిలబడడం కాస్త కష్టమే. ఇప్పటి వరకు టెక్ కంపెనీలు విడిగా ట్రంప్ హెచ్ 1బీ వీసా ఫీజు పెంపుపై వ్యతిరేకత వ్యక్తం చేయలేదు. కానీ ఇప్పుడు వారు ఛాంబర్ ఆఫ్ కామర్స్ తో కలిసి పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. ఒకవేళ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గనుక కేసు వేస్తే, ట్రంప్ తో వీరు కోర్టులో పోరాడటం ఇది రెండోసారి అవుతుంది. ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలను నిలిపివేశారు. అప్పుడు కూడా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆయనపై ఫెడరల్ కోర్టు కేసు వేసి గెలిచింది. ఫెడరల్ కోర్టు ట్రంప్ ఆదేశాలను రద్దు చేసింది.ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై దాదాపు అన్ని కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హెచ్ 1బీ వీసాతో టెక్ కంపెనీలు తక్కువ జీతాలకు విదేశీ ఉద్యోగులను నియమించుకుంటున్నాయని...దాని వలన అమెరికాలో జనాలకు ఉద్యోగాలు తక్కువ అయిపోతున్నాయన్నది ట్రంప్ వాదన. ఇప్పుడు తాను తీసుకున్న నిర్ణయంవలన అమెరికా ప్రజలతో పాటూ టెక్ కంపెనీలు కూడా సంతోషిస్తాయని అన్నారు.

కానీ నిజానికి అవన్నీ కూడా ఈ నిర్ణయంపై విపరీతమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కంపెనీల సామర్థ్యం తగ్గిపోయే అవకాశం ఉందని భయపడుతున్నాయి. అందుకే ఇప్పుడు ఛాంబర్ ఆఫ్ కామర్స్ తో కలిసి పోరటానికి సిద్ధమయ్యాయని తెలుస్తోంది. దీంతో పాటూ పలు సంఘాలు కూడా హెచ్ 1బీ వీసా ఫీజులకు వ్యతిరేకంగా కోర్టులను ఆశ్రయించాయి.

## గ్రీన్ కార్డ్ లాటరీలో 2028 వరకు భారతీయులకు నోఛాన్స్




వాషింగ్టన్: ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీ లో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. 2021లో, 93,450 మంది భారతీయులు అమెరికాకు వలస రాగా.. 2022లో ఈ సంఖ్య 1,27,010గా ఉంది. ఇది అమెరికాకు వస్తున్న దక్షిణ అమెరికన్ (99,030), ఆఫ్రికన్ (89,570), యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు.ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి.

**వలసదారుల పెరోల్ ఫీజు 1,000 డాలర్లు..**

పెరోల్ ఫీజు పై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది.ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ–పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు.

## గుజరాత్ క్యాబినెట్ పునర్వ్యవస్తీకరణ

- జడేజా భార్యకు మంత్రిపదవి
- హర్ష్ సంఘవికి డిప్యూటీ సీఎం బాధ్యతలు
- మంత్రి మండలిలోని అమాత్యుల సంఖ్య 26



లక్నో : గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్తీకరించారు. 19మంది ఎమ్మెల్యేలను మంత్రివర్గంలో చేర్చుకున్న ఆయన హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న హర్ష్ సంఘవికి డిప్యూటీ సీఎం బాధ్యతలను అప్పగించారు. ఫలితంగా ముఖ్యమంత్రితో కలిపి గుజరాత్ మంత్రి మండలిలోని అమాత్యుల సంఖ్య 26కు చేరింది. గుజరాత్ రాజ్ భవన్లో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ కొత్త మంత్రులు, కేబినెట్ హోదాకు పదోన్నతి పొందినవారందరితో పాటు సహాయ మంత్రుల నుంచి స్వతంత్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన వారందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన హర్ష్ సంఘవి ముంజర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా సహాయ మంత్రిగా ఒక ఆశ్చర్యకరమైన ఎంట్రీ ఇచ్చారు.

# ఉక్రెయిన్ పై రష్యా అతిపెద్ద డ్రోన్ల దాడి..

## కీవ్ సహా 8 ప్రాంతాలలో అంధకారం



న్యూఢిల్లీ : ఎవరెన్ని చెప్పినా..ఆను మాత్రం అనుకున్నది సాధించే వరకు పట్టు వదలను అన్న ట్టు తయార య్యారు రష్యా అధ్యక్షుడు పుతిన్.వేల మంది ప్రాణాలు పోతున్నా..ఉక్రెయిన్తో యుద్ధాన్ని ముగించడం లేదు. అమెరికా అధ్యక్షుడు ఈరోజు కూడా పుతిన్తో మాట్లాడా..యుద్ధ ముగింపు దిశగా అడుగులు పడుతున్నాయి అని ప్రకటించారు. కానీ అక్కడ పరిస్థితి చూస్తూ మాత్రం వేరేలా ఉంది. రష్యా..ఉక్రెయిన్ పై వరుసపెట్టి దాడులు చేస్తూనే ఉంది.

**300 కి పైగా డ్రోన్లు, 37 క్షిపణులతో దాడి.**

తాజాగా మరోసారి ఉక్రెయిన్ పై విరుచుకుపడింది రష్యా . 300 కి పైగా డ్రోన్లు, 37 క్షిపణులను మోహరించింది. దీని కారణంగా ఉక్రెయిన్ రాజధాని కీవ్ తో సహా ఎనిమిది ప్రాంతాలు అంధకారంలో కూరుకుపోయాయి. రష్యా వదిలిన బాంబుల దాడికి ఆ దేశ విద్యుత్ గ్రిడ్ నాశనం అయిపోయింది. దీంతో ఉక్రెయిన్ లో ఎనిమిది ప్రాంతాలు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ఉక్రెయిన్ జాతీయ ఇంధన సంస్థ ఉక్రెనెర్గో తెలిపింది. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ ఇంధన సంస్థ డిటిఈకె , రాజధాని కైవ్లో కూడా విద్యుత్ అంతరాయాలు ఉన్నాయని చెప్పింది. ఇలా రష్యా మౌలిక సదుపాయాలను దెబ్బ తీయడం ఈ నెలలో ఇది ఆరవసారని తెలిపింది. రష్యా రాత్రిపూట ఉక్రెయిన్పై 300 కి పైగా డ్రోన్లు, 37 క్షిపణులను ప్రయోగించిందని అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. క్లస్టర్ మందుగుండు సామగ్రిని ఉపయోగించి, అత్యవసర సిబ్బంది, గ్రిడ్ మరమ్మతులలో పనిచేస్తున్న ఇంజనీర్లను చంపడానికి రష్యా పదేపదే దాడులు చేస్తోందని ఆయన ఆరోపించారు.రష్యా ప్రధాన లక్ష్యాల్లో ఉక్రెయిన్ విద్యుత్ గ్రిడ్ ఒకటి చెబుతున్నారు. అంతకు ముందు రష్యా ఆర్థిక వ్యవస్థ, యుద్ధ ప్రయత్నాలకు కీలకమైన చమురు శుద్ధి కర్మాగారాలు, సంబంధిత మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ ప్రతీకారం తీర్చుకుంది. అందుకే ఇప్పుడు రష్యా విద్యుత్ గ్రిడ్ లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది.

**ట్రంప్, జెలెన్స్కీ భేటీ..**

మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ శుక్రవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్తో ఓవల్ ఆఫీసులో భేటీ కానున్నారు. ఇందులో అమెరికా నుంచి క్రూయిజ్ క్షిపణులు, వాయు రక్షణ వ్యవస్థలు, ఉమ్మడి డ్రోన్ ఉత్పత్తి ఒప్పందాలను కోరనున్నారు. దాంతో పాటూ తోమహాక్ క్షిపణుల గురించి కూడా ఇరు దేశాధినేతలూ చర్చించనున్నారు. అలాగే రష్యాపై కఠినమైన అంతర్జాతీయ ఆర్థిక ఆంక్షలను కూడా విధించాలని జెలెన్...ట్రంప్ ను కోరనున్నారు.



“ఒరిజినాలిటీ అంటే వివేకవంతమైన అనుకరణ తప్ప మరొకటి కాదు.”ు
వోల్టేర్



“వైఫల్యం లేకుండా ఆవిష్కరణ మరియు సృజనాత్మకత లేదు. కాలం.”
బ్రెనే బ్రౌన్



“సృజనాత్మకత యొక్క ముఖ్యమైన అంశం విఫలమవడానికి భయపడకపోవడం.”
ఎడ్విన్ ల్యాండ్

# వీర విధేయులకు గుర్తింపు ఎప్పుడు ?

● వారి త్యాగాలను గుర్తించాలంటున్నకేడర్ ● పదవుల కేటాయింపులో ప్రతీసారీ నిరుత్సాహమే.
● ఉమా, వర్మ, శ్రీధర్ల పరిస్థితిపై అంతర్గతంగా చర్చ



ఎం.గణేశ్, సూర్య ప్రధాన ప్రతినిధి : వీరు పార్టీకి వీర విధేయులు. పసుపు చొక్కాతోనే రాజకీయ జీవితం ప్రారంభించారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు వెన్ను చూపలేదు. కార్యకర్తలకు జెండా పట్టుకోవడానికి బయపడిన రోజుల్లో వారికి ముందు నిలిచారు. పార్టీతోనే తమ జీవనం అనే రీతిలో వ్యవహరించారు. అధికారం వచ్చిన తరువాత కూడా శృతి మించి వ్యవహరించలేదు. నిబద్ధత కలిగిన ఈ నేతలు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో తెరమరుగయ్యారు. జనసేన, బీజేపీ పొత్తుల కారణంగా, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని సీట్ల కేటాయింపు వలన మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్నికోల్పోయారు. సీటు రాకపోయినా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారు. తమ నియోజకవర్గంలో మరో వ్యక్తి శాసన సభ్యునిగా గెలిస్తే, రాజకీయంగా వెనుక పడిపోతామనే విషయాన్ని కూడా పక్కన పెట్టి అభ్యర్థుల గెలుపునకు పని చేశారు. కూటమి అభ్యర్థులు అక్కడ గెలిచిన తరువాత నియోజకవర్గాల్లో అవమానాలు ఎదురొన్నారు. ప్రాధాన్యత లేకపోయినా, తమ అనుయాయులకు పనులు కాపోయినా అధినేత నారా చంద్రబాబు పిలుపు కోసం సంయమనంతో ఎదురు చూస్తున్నారు. ఏదొచ్చినా సమయం రాక పోయింది. ఇంకా తమ నేత సేవలకు గుర్తింపు రావడం లేదనే బాధ వారి అనుయాయుల్లో కలుగుతోంది. అసహనంతో, ఆగ్రహంతో కార్యకర్తలు, అనుయాయులు ఉన్నప్పటికీ వారిని సముదాయిస్తునే ఉన్నారు. వారిలో ఒకరు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మరొకరు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు పోటీ చేసే అవకాశం కల్పించిన ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, భాష్యం ప్రవీణ్ కోసం సీటును త్యాగం చేసిన కొమ్మలపాటి శ్రీధర్ . వివరాలు ఇవి.గత ఎన్నికల్లో టికెట్టు త్యాగం చేసిన ఈ ముగ్గురు నేతలకు నియోజకవర్గాల్లో బలమైన కేడర్ ఉంది. పార్టీలోనూ మంచి పేరుంది. వివాద రహితులుగా గుర్తింపు ఉంది. ప్రభుత్వం ఏర్పాటు అయిన తరవాత వీరి త్యాగానికి తగిన రీతిలో గుర్తింపు ఉంటుందని పార్టీ నుంచి హామీ కూడా ఉంది. అయితే ఈ నెల కాలంలో పదవుల కేటాయింపు సమయంలో అనేక సార్లు వీరి పేర్లు తెరమీదకు వచ్చాయి. ఇదిగో మా నేతకు ఎమ్మెల్సీ వచ్చేసింది...ఇదిగిదిగా పలానా నామినేటెడ్ పోస్టు వచ్చేసిందని ఆ నేతల అభిమానులు, అనుయాయులు సంబర పడేవారు. తీరా ఈ నేతలకు కాకుండా వేరే వారికి పదవులు లభించడంతో అభిమానుల్లో తీవ్ర నిరాశ ఎదురైంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మైలవరం నియోజకవర్గానికి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు కంచుకోట. మేటరు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి ఇరిగేషన్ కు సంబంధించిన వచ్చిన ప్రతీ విమర్శకు ధీటుగా సమాధానం చెప్పేవారు. సాగునీటి వనరులు, ప్రాజెక్టుల మీద పూర్తిగా అవగాహన పెంచుకుని వాటిపై అనర్గళంగా ప్రసంగించేవారు. మంత్రిగా సమర్ధంగానే పని చేశారనే పేరు తెచ్చుకున్నారు. దీనికితోడు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలోనూ పేరు పెట్టి పిలిచే స్థాయిలో ఆయనకు కార్యకర్తలతో సంబంధాలు ఉన్నాయి. ఎన్నికల కోసం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్న సమయంలో ఆ నియోజకవర్గం సీటును వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కు పార్టీ కేటాయించింది. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా దేవినేని ఉమా వ్యవహరించారు. ఎన్నికల తరువాత పదవుల కేటాయింపు సమయంలో ప్రతీసారి ఉమా పేరు తెరపైకి వచ్చేది. అయితే ఇప్పటి వరకు ఎటువంటి పదవి లభించలేదు. అయినా పార్టీ పిలుపు కోసం ఆయన ఎదురు చూస్తున్నారు. ఇక గుంటూరు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన కొమ్మలపాటి శ్రీధర్ పరిస్థితి కూడా దాదాపు ఇలానే ఉంది. 2009, 2014 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి టిడిపి తరపున వరుస విజయాలు





దక్కించుకున్నారు. కొన్ని ప్రత్యేక రాజకీయ కారణాల దృష్ట్యా గత ఎన్నికల్లో భాష్యం ప్రవీణ్ కోసం టికెట్ త్యాగం చేశారు. అయితే పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు అయిపోయినా ఇప్పటివరకు కొమ్మలపాటి శ్రీధర్ విషయంలో పార్టీ నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం కొమ్మలపాటి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. ఇక పిఠాపురం నియోజవర్గానికి చెందిన ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన రికార్డు ఉంది. ఇప్పటి రాజకీయ పరిస్థితిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందడం అంటే ఆషామాషీ కాదు. అటు వంటి నేతకు సీటు ఇవ్వకుండా జనసేనాని పవన్ కళ్యాణ్ కు ఇచ్చారు. పొత్తులో భాగంగా ఈ సీటు కేటాయింపు జరిగింది. ఆ నియోజకవర్గం నుంచి పవన్ గెలిచే అవకాశాలు అధికంగా ఉండటంతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు పవన్ కు సీటు కేటాయించారు. గెలుపు కోసం వర్మ తీవ్రంగా పని చేశారు. అయితే గెలిచిన తరువాత గుర్తింపు రాకపోగా,అనేక సందర్భాల్లో అవమానాలకు గురయ్యారు. ఇప్పటి వరకు ఏ పదవి రాకపోవడంతో ఆయన అనుచరులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇలాంటి నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఉన్నప్పటికీ వివాద రహితులుగా ఉన్న వీరిని పార్టీ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సీనియర్ల అభిప్రాయం. ఎన్ని వత్తిడిలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని పార్టీ కోసం పని చేసిన రికార్డు వీరికి ఉంది.ప్రభుత్వం అమరావతి నిర్మాణంతోపాటు అనేక ఐటీ కంపెనీలు, ఇతర సంస్థలను ఏపీకి తీసుకువస్తుంది. పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. పార్టీ, ప్రభుత్వానికి ప్రజల పట్ల సానుకూల వాతావరణం కనపడుతోంది. ఇటువంటి సమయంలో ఈ తరహా నేతలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. అది ఆ పార్టీ నేతలకు ప్రయోజనం చేకూరడం కంటే పార్టీకే మంచి పేరును తెచ్చిపెడుతుందనటంలో అతిశయోక్తి లేదు.

# పోలవరం నిర్వాసితులకు దీపావళి కానుక

● రు.2,100 కోట్లు విడుదల ● గత పాలనలో నీటి పారుదల రంగం నిర్వీర్యం
● పోలవరానికి 16 నెలల్లో రు.12,157 కోట్లు విడుదల . ● ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి శాసనసభ సమావేశాల అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత 16 నెలల్లో జలవనరుల శాఖ, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు విషయంలో సాధించిన అద్భుత ప్రగతిని ప్రజల దృష్టికి తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు నీటి పారుదల రంగానికి చేసిన కృషిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లలేకపోయామన్న ఉపముఖ్యమంత్రి మాటల్లో వాస్తవం ఉందన్నారు..

కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే స్ఫూర్తితో పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం విషయంలో గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని దారుణాన్ని ప్రజలు గమనించారని చెప్పారు.. అయితే కూటమి ప్రభుత్వం కేవలం 16 నెలల పాలనలో, నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేసిందని చెప్పారు.. గత సంక్రాంతికి రూ. 1000 కోట్లు, తాజాగా దీపావళి సందర్భంగా రూ. 1100 కోట్లు కలిపి మొత్తం ?2,100 కోట్లను విడుదల చేసింది. అదే విధంగా ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం నుండి ఈ 16 నెలల్లోనే ?12,157 కోట్లు సాధించడం జరిగిందన్నారు.

గతంలో 2014-2019 మధ్య చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 72% పూర్తయిన పోలవరం ప్రాజెక్టును, వైఎస్సార్సీపీ ప్రభుత్వం కేవలం 1.5% నుండి 2% మాత్రమే పూర్తి చేసి విధ్వంసానికి గురిచేసిందని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేయడంతో ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు దాదాపు 86% పూర్తయింది. ఈ కృషిలో భాగంగా గత ప్రభుత్వం నిలిపివేసిన ఎడమ కాలువ పనులను రూ. 1200 కోట్లతో తిరిగి ప్రారంభించాం. కుడి కాలువ సామర్థ్యాన్ని 22,000 క్యూసెక్కులకు పెంచాం. వైఎస్సార్సీపీ పాలనలో దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ను రూ. 990 కోట్లతో పునర్నిర్మిస్తున్నాం. పనుల తీరును పరిశీలించిన విదేశీ నిపుణుల బృందం కూడా ప్రశంసించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి గారు కృషి చేస్తున్నారు.గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో నీటి పారుదల రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. పోలవరాన్ని కేవలం చంద్రబాబు నాయుడు గారికి పేరు రాకూడదనే ఏకైక లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి ‘రివర్స్ టెండరింగ్’ పేరుతో రివర్స్ చేసి పనులు నిలిపివేశారు. దీని ఫలితంగా అత్యంత కీలకమైన డయాఫ్రమ్ వాల్ నాశనమైంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులతో సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రాజెక్టులను గాలికి వదిలేశారు. అంతేకాక, అక్రమ ఇసుక దందా కోసం అన్నమయ్య ప్రాజెక్టు గేట్లను ఎత్తకుండా వరదల్లో ముంచి 42 మంది మరణానికి కారణమయ్యారు. పులిచింతల, తుంగభద్ర వంటి ప్రాజెక్టులకు కనీస నిర్వహణ లేకపోవడంతో గేట్లు కూడా కొట్టుకుపోయాయి. ఈ విధ్వంసకర పాలనకూ, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి ధోరణికీ ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పోలవరం పూర్తి, అమరావతి ఆవిష్కరణ, పెట్టుబడుల ప్రవాహంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో యువనేత లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల సహకారంతో రాష్ట్రంలో సువర్ణ అధ్యాయం మొదలైంది. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధ్యమనే నమ్మకం ఈరోజు రాష్ట్ర ప్రజలకు కలిగింది. భవిష్యత్తులోనూ మరెన్నో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రాజధాని పరిధిలోని నవులూరులో విద్య, వైద్య సంస్థలు

● గ్రామ సభలో రైతుల వినతి
● ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం
● తక్షణ సమస్యల పరిష్కారానికి సీఆర్డీఏ కమిషనర్ చర్యలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులతో నిర్వహించే “సిఆర్డిఏ గ్రామసభ” నవులూరు గ్రామంలో జరిగింది. నవులూరులో నిర్వహించిన గ్రామసభలో కమిషనర్ కె.కన్నబాబు పాల్గొన్నారు. గ్రామంలోని రైతులు ల్యాండ్ పూలింగ్ ప్రక్రియలో తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి కమిషనర్ కి వివరించారు.స్థానిక రైతులు వెల్లడించిన పలు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిఆర్డిఏ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. సదరు సభలో సిఆర్డిఏ అధికారులు సమస్యలను పరిష్కరించే విధానంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.అమరావతి నిర్మాణంలో రైతులు, భూయజమానులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ గారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కమిషనర్ గారు, సిఆర్డిఏ అధికారుల విజ్ఞప్తికి రైతుల నుంచి సానుకూల స్పందన లభించింది. నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీ భూసేకరణ విధానం, 22ఏ భూములు తదితర అంశాలపై రైతులు చెప్పిన పలు సమస్యలను సావధానంగా విన్నారు. కొన్ని సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించారు. మిగిలిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ గారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కమిషనర్ గారు, సిఆర్డిఏ అధికారుల విజ్ఞప్తికి రైతుల నుంచి సానుకూల స్పందన లభించింది. గ్రామసభలో డైరెక్టర్- ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, సామాజిక సంక్షేమ విభాగ అమరావతిలోని పలు గ్రామాలలో ప్రముఖ విద్యా, వైద్యసంస్థలు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో నవులూరులో సైతం ఈ తరహా ప్రముఖ సంస్థలను ఏర్పాటు చేయాలని, గ్రామంలో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని గ్రామస్తులు సిఆర్డిఏ అధికారులను కోరారు. స్థానిక రైతులు వెల్లడించిన పలు ఇతర అంశాలపై క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిఆర్డిఏ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. సదరు సభలో సిఆర్డిఏ అధికారులు సమస్యలను పరిష్కరించే విధానంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.అమరావతి నిర్మాణంలో రైతులు, భూయజమానులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ గారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కమిషనర్ గారు, సిఆర్డిఏ అధికారుల విజ్ఞప్తికి రైతుల నుంచి సానుకూల స్పందన లభించింది. గ్రామసభలో డైరెక్టర్- ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ వి.రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.భీమారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోకేష్ ముంబై పర్యటన విజయవంతం



ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాట్కైన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోందని, ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు ఇక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, ఆయన నాయకత్వంపై ఉన్న నమ్మకమే దీనికి కారణమని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ప్రతిష్ఠాత్మక ‘సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్’ నేపథ్యంలో, ముంబైలోని తాజ్ ప్యాలెస్ హోటల్లో పారిశ్రామికవేత్తలతో సిఐఐ ఏర్పాటు చేసిన రోడ్ షోలో లోకేశ్ పాల్గొన్నారు. నవంబర్లో విశాఖలో నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ముంబయిలో నిర్వహించిన రోడ్ షో లో పలువురు పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ నైపుణ్యం పోర్టల్ ను నవంబర్ లో ప్రారంభించబోతున్నామన్నారు. దీనిద్వారా పరిశ్రమదారులు, యువత, స్కిల్ భాగస్వాములు ఒకే వేదికపైకి వస్తారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కేజీ టు పీజీ వరకు కరిక్యులమ్ సమూల మార్పులు తెస్తామని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు భారత్లో.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. యూఏఈతో మా భాగస్వామ్యం చాలా బలంగా ఉంది. త్వరలో ముఖ్యమంత్రి యూఏఈ వెళ్లి అక్కడ పరిశ్రమదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. దీనిద్వారా ఇరుదేశాల నడుమ సహకారాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తున్నాం. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో వెనక్కి వెళ్లిన సింగపూర్ తిరిగి తమ ఒప్పందాలను పునరుద్ధరించింది.వ్యవసాయాధార రాష్ట్రమైన ఏపీలో హార్టీకల్చర్, పంట వైవిధ్యీకరణపై దృష్టిపెట్టాం. రాయలసీమలో అరటి, మామిడి వంటి వాటిని పంటలను ప్రోత్సహిస్తున్నాం. అదే సమయంలో డ్రాగన్ ఫ్రూట్, కర్జూరం వంటి పంటలపై ప్రయోగాలు కొనసాగుతున్నాయి. మత్స్య ఉత్పత్తుల్లో దేశంలోనే అగ్రగామిగా ఉన్నాం. డెయిరీ, అరకు కాఫీ, మిర్చి, పసుపు వంటి వ్యవసాయాధార పరిశ్రమల్లో కూడా భారీ పెట్టుబడులను ఆకర్షించాం. రైతు జీవన నాణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏపీలో స్టార్టప్ ల ప్రోత్సాహకానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ప్రత్యేక మెంటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నోడ్లో ఒక పెద్ద పరిశ్రమకు అనుసంధానంగా స్టార్టప్లను ప్రోత్సహిస్తున్నామని లోకేష్ వివరించారు. ఉక్కు, మెడికల్ డివైస్, ఫార్మా, క్రీడా రంగాల వారీగా ప్రోత్సహించడం, విద్యాసంస్థలను రప్పించచడానికి ప్రత్యేక హబ్ లను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రానికి స్పష్టమైన స్టార్టప్ పాలసీ ఉంది. ఇందుకు ఇంక్యుబేటర్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తోంది. ఐటీ రంగంలో 35 శాతం గ్లోబల్ టాలెంట్ భారతదేశానిది కాగా, దేశంలో 40శాతం ఐటీ నిపుణులు ఏపీ నుంచే తయారవుతున్నారు. విశాఖపట్నం, అమరావతిలో బిట్స్, విట్, ఎస్ఆర్ఎం, ఐఐటీ వంటి సంస్థలు వస్తున్నాయి. నైపుణ్యం ప్లాట్ ఫాం ద్వారా మనకు తక్షణమే అవసరమైన నిపుణులు అందుబాటులో ఉంటారు. పరిశ్రమలకు ఏం అవసరమో తెలియజేస్తే వారికి అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ చెప్పారు.అలాగే పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. డేటాసెంటర్ ఏర్పాటు కోసం కేంద్రంతో మాట్లాడి పాలసీలో మార్పులు తెచ్చామని, క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని ఆయన వివరించారు. కియా సంస్థకు ఇచ్చిన ప్రోత్సాహకాలను అనుబంధ పరిశ్రమలకు కూడా అందించి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రస్తుతం ఫార్చ్యూన్ 500 కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్ రాబోతోందని.. వేగవంతమైన వ్యాపార కార్యకలాపాలకు ( స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ఆర్సెలార్ మిత్తల్ ప్లాంటు నిదర్శనమన్నారు. ఆ కంపెనీకి జూమ్ కాల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ పనులు ఈ ఏడాది నవంబరు నెలలో ప్రారంభమవుతున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ స్టీల్స్ సంయుక్తంగా రూ.1.47 లక్షల కోట్ల పెట్టుబడితో భారీ స్టీల్ ప్లాంట్ను ఏర్పాటు చేయనున్నాయి.మొదటి దశలో రూ.70వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2033 నాటికి దక్షిణాదిలోనే అతిపెద్ద ఉక్కు ఉత్పత్తి కేంద్రంగా అవతరించనుంది. ఈ ప్లాంట్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నక్కపల్లి మండలంలో 2,020 ఎకరాల భూమిని దీని కోసం కేటాయించారు. ఈ ఒప్పందం ప్రకారం, ఆర్సెలార్ మిత్తల్ రెండు దశల్లో ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయనుంది. ఈ ప్లాంట్ పూర్తయితే, విశాఖ ఉక్కుతో కలిసి ఉమ్మడి విశాఖ ప్రాంతంలో ఏటా 25.1 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తితో దక్షిణాదిలో అగ్రస్థానంలో నిలిచే అవకాశం ఉంది. రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం అత్యంత సానుకూలంగా ఉందని, ప్రపంచ దిగ్గజ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయని అన్నారు. టెక్నాలజీ రంగంలో మరో పెద్ద ముందడుగు వేస్తూ, ఈ నెల 14న ఒక గిగావాట్ సామర్థ్యమున్న గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేకంగా డేటా సెంటర్ పాలసీలో మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో విశాఖకు ముంబై కంటే రెట్టింపు సామర్థ్యం గల శక్తిమంతమైన సబ్మెరైన్ కేబుల్స్ వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల ఒప్పందం కుదిరిన తర్వాత, ఆ ప్రాజెక్టును తమదిగా భావించి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెట్టుబడుల ఒప్పందం పూర్తయితే, ఆ ప్రాజెక్టును ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి, అన్ని విధాలా సహాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. 3,500 ఎకరాల్లో ఏరోస్పేస్ సిటీని అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పెట్టుబడులతో ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్కు పెట్టుబడులు వెల్లువెత్తడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ట్రాక్ రికార్డే ప్రధాన కారణమని లోకేశ్ అన్నారు. “గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సైబరాబాద్ను నిర్మిస్తే, అది ఇప్పుడు తెలంగాణకు పవర్ హౌస్గా మారింది. అదేవిధంగా, విభజిత ఏపీలో వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా మోటార్స్ ఫ్యాక్టరీని తీసుకురావడంతో, ఆ జిల్లా తలసరి ఆదాయం మూడు రెట్లు పెరిగింది. ఈ నమ్మకంతోనే ఫార్చ్యూన్ 500 కంపెనీలు సైతం మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి” అని ఆయన పేర్కొన్నారు.యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు కేవలం 99 పైసలకే ఎకరా చొప్పున భూములు కేటాయించామని తెలిపారు. తమ ప్రభుత్వ సమర్ధ పాలన వల్ల గత 17 నెలల్లోనే విద్యుత్ ఛార్జీలను యూనిట్కు 13 పైసలు తగ్గించగలిగామని గుర్తుచేశారు. రాష్ట్రంలో కేవలం పెట్టుబడులు ఆకర్షించడమే కాకుండా, క్లస్టర్ల వారీగా అభివృద్ధిపై దృష్టి సారించామని లోకేశ్ .

## 23 నుండి ఆర్టీసీలో ఆందోళనలు

● ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతుల జి.ఓ విడుదల జాప్యం పై ఆగ్రహం
● సుమారు 6000 మంది సిబ్బందికి పదోన్నతులు ఇవ్వడంలో జాప్యం
● ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయం



అమరావతి, అక్టోబర్ 17: ఏ.పి.పి.టీ.డి (ఆర్టీసీ) ఉద్యోగుల పదోన్నతులపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారే ఆగస్టు 28 న అనుమతులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వంలో కొంతమంది ఉన్నతాధికారుల వైఖరితో జాప్యం జరుగుతున్నందున ఈ నెల 23 నుండి రాష్ట్ర వ్యాప్తంగా 129 డిపోలలో నాలుగు వరుస షాపుల వద్ద ఎర్రబ్యాడ్జీలు దరించి ధర్నాలు చేపట్టబోతున్నామని ఏపీపీటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య లు ఇక్కడ ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. ఆర్టీసీ విలీనం అనంతరం గత ఆరు సంవత్సరాలుగా వివిధ విభాగాల్లో వేలాది మంది ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నప్పటికి ఇప్పటికీ ఇంకా జాప్యం జరుగుతుండడంతో ఇప్పటికే సుమారు 2000 మంది ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తూనే రిటైర్ అయిపోయి అర్హతలను నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఆర్టీసీ సిబ్బందికి విలీనంకు ముందున్న పాత పద్దతుల్లోనే పనిష్ మెంట్ల%ఇ%పై సడలింపులు అనుమతులు ఇవ్వాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి మేరకు గౌ ఆర్టీసి వి.సి యం.డి ద్వారక తిరుమలరావు ప్రభుత్వానికి సిఫారసు చేయగా టి.ఆర్ బి అధికారులు, రవాణాశాఖ మంత్రి గారు అనుమతించి చివరకు సిఎం నుంచి అనుమతులు ఇచ్చినప్పటికీ జీవిడి లో కొంతమంది అధికారులు అవలంబిస్తున్న వైఖరి వలన ప్రస్తుతం అసిస్టెంట్ మెకానిక్ నుండి సూపరిండెంట్ కేటగిరి వరకు అన్ని అర్హత గల సుమారు 6000 మంది సిబ్బందికి పదోన్నతులు ఇవ్వడంలో జాప్యం జరగడం వలన ఉద్యోగులలో తీవ్ర నిరుత్సాహం నెలకొందని అందువలనే ఈనెల 23 నుండి ఆందోళనా కార్యక్రమాలు చేపట్టబోతున్నామని పలిశెట్టి దామోదరరావు,జి.వి.నరసయ్య అన్నారు.

## అన్యాక్రాంత భూముల గుర్తింపు

● భూముల రక్షణకు సర్వే
● అధికారులను అభినందించిన వక్ఫ్ బోర్డు చైర్మన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండలం దేవాడ గ్రామంలో ఎన్టీపీసీ సింహాద్రి ఆధీనంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను ప్రభుత్వ కార్యదర్శి అల్ప సంఖ్యాక సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు సర్వే చేయగా ఎ. 319.10 సెంట్లు భూమి ఎన్టీపీసీ వద్ద అన్యాక్రాంతమైన భూమిని గుర్తించటం జరిగిందన్నారు. దీనితో ఇప్పటి వరకు రాష్ట్రంలోని అన్యాక్రాంతమైన మొత్తం 479 ఎకరాల వక్ఫ్ భూములను పరిరక్షించటం జరిగింది. రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను పరిరక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ శ్రీ అబ్దుల్ అజీజ్ సిబ్బందిని వక్ఫ్ బోర్డ్ సీఈవో షేక్ మహమ్మద్ అలీ, సర్వే కమిషనర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయంలో కమిషనర్ శ్రీమతి షేక్ షిరీన్ బేగం, సిబ్బందిని పుష్ప గుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా అసిస్టెంట్ సర్వే కమిషనర్ ఆఫ్ వక్ఫ్ శ్రీ వై. తోయజాక్షరావు, సర్వేయర్లు జి. శివ నాగేశ్వరరావు, రౌతు హనుమంతు, బి. ఆర్. వి. శివ లను వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ అభినందించారు.

## రాష్ట్రంలో భారీ మద్యం కుంభకోణం

● బార్లు, బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్ల ముసుగులో దందా
● నకిలీ మద్యం వ్యాపారంతో విచ్చలవిడిగా దోచేస్తున్నారు
● ప్రభుత్వంపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఫైర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో ప్రభుత్వ అండదండలతోనే నకిలీ, అక్రమ మద్యం వ్యాపారం సాగుతోందని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్లు, బార్ల ముసుగులో మద్యపాన ప్రియుల కడుపుకొట్టి టీడీపీ నాయకులు కళ్లు చెదిరే స్థాయిలో భారీగా దోచుకుంటున్నారని నాని మండిపడ్డారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో తయారు చేసే నకిలీ మద్యం అమ్ముకునేందుకు వీలుగానే అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే రూ.99 ల లిక్కర్ సేల్స్ ఆపేశారని ఆరోపించారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయని కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబే అంగీకరించారని, లిక్కర్ షాపుల్లో 25 శాతం డిజిటల్ పేమెంట్స్ జరుగుతున్నాయనే దానికి ఆధారాలతో నిరూపింగలరా అనిం సవాల్ చేశా

## సేనతో సేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం

రాజకీయ వ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేస్తాం : పవన్ కళ్యాణ్



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే అవకాశం ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా “సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం” అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమం జనసేన పార్టీ నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ యువకులు తమకు నచ్చిన అంశాలను ఎంచుకుని సేవలు అందించడానికి ఈ వేదిక కల్పించనుందన్నారు. మార్పు కోరుకుంటే రాదని, ప్రయత్నిస్తే మార్పు వస్తుందని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు కోడ్ స్కాన్ చేసి, లేదా ఈ లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ “ఎక్స్” లో శుక్రవారం ట్వీట్ పోస్ట్ చేశారు.



# మూసివేత దిశగా
# మావోల సామ్రాజ్యం

**వరుస లొంగు బాటలో అగ్ర నేతలతో పాటు కేడర్**
**ఆయుధాలతో సహా సామగ్రినీ అప్పగిస్తున్న నక్సల్స్**

**మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు 60 మంది లొంగిపోయారు. ఆయన బాటలోనే మరో అగ్రనాయకుడు. కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న కూడా లొంగిపోయారు. ఆయనతోనూ 170 మంది లొంగిపోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఛత్తీస్గఢ్లో కీలక నేతలు రూపేష్, రనిత సహా 140 మంది మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు మావోలపై కేంద్రం ఉక్కుపాదం మోపడంతో పాటు వరుస ఎన్ కౌంటర్లతో నక్సల్ బరీ దద్దరిల్లుతుండటంతో అగ్ర నేతలు నేలకొరుగుతున్న దశలో ఏం చేయాలో తోచని కేడర్‌కు సర్ది చేప్పలేకనే తాము కూడా లొంగిపోతేనే భవిష్యత్ జీవనం భేషుగ్గా ఉంటుందన్న భావనతో అగ్ర నేతలు లొంగుబాటు బాట పడుతున్నట్టు కనిపిస్తోంది. అగ్రనేతలు, కేడర్ తో సహా ప్రభుత్వాలకు ఆయుధాలు అప్పగించి లొంగిపోతుండటంతో ఇక దేశంలో మావోల శకం ముగిసినట్టే నన్న వాదనలు వినిపిస్తున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే**



భారతదేశంలో దశాబ్దాలుగా అంతర్గత భద్రతకు పెను సవాలుగా ఉన్న మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు పూర్తిగా ముగింపు దశకు చేరుకుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' మావోయిస్టులపై ఉక్కుపాదం మోపింది. ఓ వైపు అణచివేత.. మరోవైపునిరాశ, నిస్పృహకు లోనైన మావోయిస్టులు భారీగా లొంగిపోతున్నారు. దీంతో వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సల్ రహిత భారత్ను సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కనిపిస్తోంది.మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్లో భాగంగా భద్రతా బలగాలు మావోయిస్టుల ప్రధాన స్థావరాలైన దండకారణ్యం, అబూజ్మడ్, కర్రెగుట్టల వంటి అటవీ ప్రాంతాల్లో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్లు (FOB) ఏర్పాటు చేశాయి. అధునాతన నిఘా పరికరాలు, డ్రోన్లు, శాటిలైట్ ఇమేజింగ్లను ఉపయోగించి మావోయిస్టుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వ్యూహాత్మక దాడులను తీవ్రతరం చేశాయి. ఈ ఆపరేషన్ వల్ల కొంతకాలంగా మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లింది. అనేక మంది ముఖ్య నాయకులు ఎన్కౌంటర్లలో మరణించడం, భారీ సంఖ్యలో కేడర్ లొంగిపోవడంతో ఉద్యమం తీవ్ర సంక్షోభంలో పడింది. ముఖ్యంగా ఛత్తీస్గఢ్, తెలంగాణ సరిహద్దుల్లో ఈ అణచివేత మరింత పదునుగా సాగుతోంది.

కాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వరుస ఆపరేషన్లతో మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది.దీంతో లొంగుపోక తప్పడం లేదు. మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరపాలని పదే పదే యత్నించినా అది విఫలం కావడంతో ఇక లొంగుబాటు ఒక్కటే సరైన మార్గమని ఎంచుకున్న మావోయిస్టులు వందల సంఖ్యలో జన జీవన స్రవంతిలోకి వచ్చేస్తున్నారు. ప్రభుత్వ అష్టదిగ్బంధనం, భద్రతా బలగాల పటిష్టమైన చర్యల నేపథ్యంలో మావోయిస్టు అగ్రశ్రేణి నాయకులు సైతం లొంగుబాటు బాట పట్టడం ఉద్యమానికి అతిపెద్ద ఎదురుదెబ్బగా పరిణమించింది. మావోయిస్టు పొలిట్బ్యూరో సభ్యుడైన మల్లోజుల వేణుగోపాల రావు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపోవడం ఒక కీలక పరిణామం. కేంద్ర కమిటీ సభ్యుడు, ముఖ్య వ్యూహకర్త తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న/రూపేశ్ కూడా ఛత్తీస్ గఢ పోలీసుల ముందు లొంగిపోయారు. ఆయనతో పాటు 130 మందికి పైగా మావోయిస్టులు భారీగా ఆయుధాలతో పోలీసులకు సరెండర్ అయ్యారు. ఇలాంటి కీలక నాయకులు, వ్యూహకర్తలు లొంగిపోవడం లేదా మరణించడం వల్ల మావోయిస్టు పార్టీలో నాయకత్వ శూన్యత ఏర్పడింది. వేలాది మంది కేడర్ జనజీవన స్రవంతిలో కలిసేందుకు మొగ్గు చూపడం, 2025లో ఒక్క ఛత్తీస్గఢ్లోనే రికార్డు స్థాయిలో మావోయిస్టులు లొంగిపోవడం, ఉద్యమం అంతర్గత సంక్షోభాన్ని, దాని అంతిమ దశను సూచిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించింది. వరుస విజయాలు, భారీ లొంగుబాట్లు ఈ లక్ష్యానికి చేరువవుతున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ఒకప్పుడు దేశంలోని 126 జిల్లాల్లో ప్రభావం చూపిన నక్సలిజం, ఇప్పుడు కేవలం 18 జిల్లాలకు పరిమితమైంది. హింసాత్మక సంఘటనలు కూడా గణనీయంగా తగ్గాయి.అయితే, మావోయిస్టుల సమస్యకు శాంతి చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని, 'ఆపరేషన్ కగార్' పేరిట జరుగుతున్న సాయుధ దాడులు అమాయక ఆదివాసీలపై హింసను పెంచుతున్నాయని పౌర సంఘాలు, మానవ హక్కుల సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, హింసను పూర్తిగా నిలిపివేసి, శాశ్వత పరిష్కారం కోసం చర్చలకు రావాలనే వాదన కూడా తెరపైకి వస్తోంది.మొత్తం మీద ప్రభుత్వ పటిష్ట చర్యలు, మావోయిస్టుల అంతర్గత బలహీనతలు కలసి ఉద్యమాన్ని పతనావస్థకు తీసుకువచ్చాయి. ఈ వేగంతో ముందుకు సాగితే, నక్సలిజం త్వరలోనే భారతదేశ చరిత్రలో ఒక అధ్యాయంగా మిగిలిపోయే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మల్లోజుల లొంగు 'బాట'

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసుల ఎదుట 60మందితో కలిసి మంగళవారం లొంగిపో యారు. భార్య తారక్క మావోయిస్టు పార్టీలో అగ్రనాయకత్వంలో పనిచేసిన కిషన్జీ అలియాస్ మల్లోజుల కోటేశ్వరరావుకు వేణుగోపాల్ తమ్ముడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లికి చెందిన ఈ ఇద్దరూ 70వ దశకంలో పీపుల్స్ వార్ గ్రూప్ ద్వారా విప్లవోద్యమంలోకి ప్రవేశించారు. 2011లో ఎన్కౌంటర్లో కిషన్జీ మృతి చెందిన తర్వాత వేణుగోపాల్ను పశ్చిమ బెంగాల్లోని ఆపరేషన్ గ్రీన్హంట్కు వ్యతిరేకంగా జరుగుతున్న లాల్గఢ్ ఉద్యమానికి నాయకునిగా నియమించారు.మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగిపోవడంతో మావోయిస్టు పార్టీ తన సైద్ధాంతిక బలాన్ని మాత్రమే కాకుండా దక్షిణ బస్తర్లోని కమ్యూనికేషన్లు, ప్రజల సంబంధాన్ని కూడా కోల్పోయింది. 70ఏళ్ల వేణుగోపాల్ రావు మావోయిస్టు పార్టీకి సైద్ధాంతిక అధిపతిగా, అదేవిధంగా ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి కమ్యూనికేషన్ నిపుణుడిగా కొనసాగారు. ఈ క్రమంలో ఛత్తీస్గఢ్ అడవుల్లో ఉంటూ బయట ప్రపంచంతో కమ్యూనికేషన్ను అనుసంధాని ంచడంలో కీలక భూమిక పోషించారని నిఘా వర్గాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లికి చెందిన వేణుగోపాల్ రావు బీకాం గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. పెద్దపల్లి జిల్లా సాయుధ రైతాంగ పోరాటంతో అన్న మల్లోజుల కోటేశ్వ్రరావు అలియాస్ కిషన్జీతో మల్లోజుల వేణుగోపాల్రావు తుపాకీ పట్టారు. నాలుగు దశాబ్దాలుగా పీడిత ప్రజల పక్షాన అన్నదమ్ములు అడవుల్లో పోరు సాగించారు. 2011 నవంబర్ 24న కిషన్ జీ పోలీసుల ఎన్ కౌంటర్ లో మరణించారు. అన్న మరణం తరువాత ఉద్యమ పంథాలోనే మల్లోజుల వేణుగోపాల్ రావు కొనసాగారు. నాలుగు దశాబ్దాల తర్వాత ప్రస్తుతం మావోయిస్టు పార్టీని వీడారు. కొడుకులు ఎప్పుడు వస్తారో అని ఎదురు చూసి రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మల్లోజుల వేణుగోపాల్ రావు తల్లి మధురమ్మ మరణించింది. వేణుగోపాల్ రావు లొంగుబాటుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చర్చ జరుగుతుంది.ఆయుధాలను వదిలేసి శాంతి చర్చలకు వెళ్లాలని ఈ ఏడాది సెప్టెంబరులో మల్లోజుల వేణుగోపాల్ రావు ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆయన ప్రకటనకు మావోయిస్టు పార్టీ నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ మద్దతు ఇవ్వగా.. హిడ్మా, దేవ్జీ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా వేణుగోపాల్ 22 పేజీల సుదీర్ఘ లేఖను ఈ మధ్య విడుదల చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ లేఖను మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఆయుధాలను సరెండర్ చేయాలని ఆయన్ని ఆదేశించింది. ఈ లేఖల యుద్ధం కొనసాగుతున్న తరుణంలోనే ఆయన పోలీసులకు లొంగిపోవడం గమనార్హం. ఆయన ఆయుధాలు వదిలేసినట్లు గచ్చిరోలి అధికారిక వర్గాలు ధృవీకరించాయి.



## నక్సలిజానికి వ్యతిరేకం



దేశంలో నక్సలిజానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి భారీ విజయం లభించింది. ఛత్తీస్గఢ్, మహా రాష్ట్ర రాష్ట్రాల్లో కేవలం 258 మంది నక్సలైట్లు లొంగిపో యారు. ఈ కీలక పరిణామంపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటన చేశారు. "లొంగి పోవా లనుకునే వారికి ఎల్లప్పుడూ స్వాగతం ఉంటుంది. కానీ ఆయుధాలు పట్టుకుని తిరిగేవారిపై మా భద్రతా బలగాలు కఠిన చర్యలు తీసుకుంటాయి" అని హెచ్చరించారు.ఇంకా మిగిలి ఉన్న నక్సలైట్లు కూడా హింసను వీడి శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.హింసా మార్గాన్ని వీడి, భారత రాజ్యాంగంపై విశ్వాసం ప్రకటిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం గమనార్హం.

## చారిత్రాత్మకమైన రోజు : సీఎం



ఇదిలా ఉండగా మావోల లొంగుబాటు గురించి ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఇదివరకే మీడియాతో మాట్లాడారు. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిసే వారిని ప్రశంసించారు. మావోల లొంగుబాటు ఛత్తీస్గఢ్కే కాదు, మొత్తం దేశానికే చారిత్రాత్మకమైన రోజని అభివర్ణించారు. రాజ్యాంగంపై నమ్మకం చూపిస్తూ పెద్ద సంఖ్యలో నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి చేరనున్నట్లు తెలిపారు. ఆయుధాలు వదిలి లొంగిపోయేవారిని తాము స్వాగతిస్తున్నామని, అలాగే వారికి నైపుణ్యం, పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుదిముట్టిస్తామని హెూంమంత్రి ఇదివరకే ప్రకటించారు. ఆపరేషన్ కగార్ చేపట్టి విస్తృతంగా కూబింగ్ చర్యలు నిర్వహించారు. మావోలు ఆయుధాలు వదిలి లొంగిపోవాలని, లేదంటే వారికి భద్రతా బలగాలు సరియైన సమాధానం చెబుతాయన్నారు.

**లొంగిపోయిన వారిలో వివిధ కేడర్లు**

తాజాగా ఆశన్నతో పాటు లొంగిపోయిన వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. వీరిలో ఒకరు కేంద్ర కమిటీ సభ్యుడు, నలుగురు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 21 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 61 మంది ఏరియా కమిటీ సభ్యులు, 98 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. మిగిలిన 22 మంది ఇతర కేడర్లకు సంబంధించిన వారున్నారు. అతిపెద్ద లొంగుబాటుతో ఛత్తీస్గఢ్ ప్రాంతంలో శాంతి, అభివృద్ధి ప్రయత్నాలు వేగవంతం అవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఒకప్పుడు భారతదేశంలో వామపక్ష తీవ్రవాదానికి కంచుకోటగా ఉన్న బస్తర్ డివిజన్, ఇకపై అభివృద్ధి పదంలో నడుస్తుందని వారు తెలిపారు.

## లొంగుబాట కాదన్న ఆశన్న

మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న లొంగిపోయారు. ఆశన్నతో పాటు 208 మంది మావోయిస్టులు ఛత్తీస్గఢ్ సీఎం, హెూంమంత్రి సమక్షంలో లొంగిపోయారు. మావోయిస్టులు అందరూ సీఎం విష్ణుదేవ్ సమక్షంలో ఆయుధాలను అప్పగించారు. ఆశన్న బీజాపూర్ మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యుడుగా పని చేశారు. లొంగుబాటు నేపథ్యంలో ఆశన్న సహచరులను ఉద్దేశించి చివరి ప్రసంగం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలను వదిలిపెడుతున్నాం అని, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీలో ఉండలేమన్నారు.'ఎవరికి వారే తమ రక్షణ కోసం ఇప్పుడు పోరాటం చేసుకోవాలి. ఆయుధాలను వదిలిపెడుతున్నాం తప్ప తమ పంథాలు మర్చిపోము. జనజీవన స్రవంతిలో కలిసిపోయి ప్రజల కోసం పోరాటం చేస్తాం. సహచరులందరూ ఎక్కడ వారు అక్కడ లొంగిపోవడం మంచిది. ఎవరైనా లొంగిపోవాలనుకుంటే నన్ను కాంటాక్ట్ చేయండి. ఇది లొంగుబాటు కాదు.. జనజీవన స్రవంతిలో కలుస్తున్నామని ప్రభుత్వం ఒప్పుకుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట వరకే జనజీవ స్రవంతిలో కలుస్తున్నాం. ఉద్యమంలో ఎంతోమంది అమరులైనారు వారందరికీ జోహార్లు' అని ఆశన్న సహచరులను ఉద్దేశించి మాట్లాడారు. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. ప్రస్తుతం ఆయన వయసు 60 ఏళ్లపైనే. 40 ఏళ్ల క్రితం పీపుల్స్వార్ ఉద్యమం వైపు ఆశన్న ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు 1 నుంచి 5వ తరగతి వరకు లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో చదివారు. హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్లో సెకండరీ విద్య పూర్తి చేశారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ ఆర్ఎస్యూకి నాయకత్వం వహించారు. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆశన్న 25 ఏళ్ల వయసులో అజ్ఞాతంలోకి వెళ్లారు.

**తెలుగు రాష్ట్రాల్లో కీలక దాడుల సూత్రధారి:** 1989లో అజ్ఞాతంలోకి వెళ్లారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన అనేక కీలక దాడుల్లో ఆయనకు ప్రమేయం ఉంది. 1999లో హైదరాబాద్లో ఐపీఎస్ అధికారి ఉమేశ్ చంద్ర హత్య, 2000లో ఘట్కేసర్ వద్ద మాజీ హెూంమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హత్య కేసుల్లో ఆయన నిందితుడు. 2003లో తిరుపతి అలిపిరి వద్ద అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై జరిగిన క్లెమోర్ మైన్స్ దాడికి నాయకత్వం వహించింది కూడా ఆశన్న బృందమే.



## తగ్గిన హింస - పరిమితమైన నక్సలిజం

2025లో ఒక్క ఛత్తీస్గఢ్లోనే రికార్డు స్థాయిలో మావోయిస్టులు లొంగిపోవడం, ఉద్యమం అంతర్గత సంక్షోభాన్ని, దాని అంతిమ దశను సూచిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించింది. వరుస విజయాలు, భారీ లొంగుబాట్లు ఈ లక్ష్యానికి చేరువవుతున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. ఒకప్పుడు దేశంలోని 126 జిల్లాల్లో ప్రభావం చూపిన నక్సలిజం, ఇప్పుడు కేవలం 18 జిల్లాలకు పరిమితమైంది. హింసాత్మక సంఘటనలు కూడా గణనీయంగా తగ్గాయి. అయితే, మావోయిస్టుల సమస్యకు శాంతి చర్చల ద్వారా నే పరిష్కారం సాధ్యమని, 'ఆపరేషన్ కగార్' పేరిట జరుగుతున్న సాయుధ దాడులు అమాయక ఆదివాసీలపై హింసను పెంచుతున్నాయని పౌర సంఘాలు, మానవ హక్కుల సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ నేపథ్యంలో, హింసను పూర్తిగా నిలిపివేసి, శాశ్వత పరిష్కా రం కోసం చర్చలకు రావాలనే వాదన కూడా తెరపైకి వస్తోంది .మొత్తం మీద ప్రభుత్వ పటిష్ట చర్యలు, మావోయిస్టుల అంతర్గత బలహీనతలు కలసి ఉద్యమాన్ని పతనావస్థకు తీసుకువచ్చాయి. ఈ వేగంతో ముందుకు సాగితే, నక్సలిజం త్వరలోనే భారతదేశ చరిత్రలో ఒక అధ్యాయంగా మిగిలిపోయే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ఆసీస్‌తో భారత్ వన్డే సిరీస్

## హెడ్‌టు హెడ్(రోకో) రికార్డులు ఇవే!



భారత్- ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డే మ్యాచ్ల సిరీస్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం టీమ్‌ఇండియా ఇప్పటికే ఆస్ట్రేలియాకు చేరుకొని ప్రాక్టీస్ మొదలు పెట్టేసింది. సిరీస్లో భాగంగా తొలి మ్యాచ్ ఆదివారం పెర్త్ వేదికగా జరగనుంది. యువ కెప్టెన్ శుభ్మన్ గిల్ సారథ్యంలో సిరీస్ను దక్కించుకోవాలని టీమ్‌ఇండియా గట్టి పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో ఆసీస్- భారత్ మధ్య గతంలో జరిగిన వన్డే సిరీస్ల ఫలితాలపై ఓలుక్కేద్దాం.

భారత్ ఆస్ట్రేలియా ఇప్పటివరకు భారత్- ఆస్ట్రేలియా మధ్య మొత్తం 152 వన్డే మ్యాచ్లు జరిగాయి. ఈ మ్యాచ్లలో భారత క్రికెట్ జట్టు 58 మ్యాచ్లలో విజయం సాధించగా, ఆస్ట్రేలియా 84 మ్యాచ్లలో విజయం సాధించింది. మరో పది మ్యాచ్లు డ్రాగా ముగిశాయి. ఈ లెక్కన వన్డేల్లో భారత్పై ఆసీస్ స్పష్టమైన ఆధిక్యంలో కనిపిస్తుంది. కానీ ఇప్పుడున్న టీమ్‌ఇండియా అత్యంత పటిష్ఠంగా ఉంది. ఈ ఫలితాలన్ని గతం. కానీ, ఈసారి పోటీ హెూరాహెూరీగా ఉండడం ఖాయం.

**చివరి వన్డే ఎప్పుడు, ఎక్కడ జరిగిందంటే?**

ఈ రెండు జట్ల మధ్య చివరి వన్డే 2025 మార్చి 4న ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్లో జరిగింది. ఈ మ్యాచ్ హెూరాహెూరిగా సాగింది. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలిచింది. తొలి ఇన్నింగ్స్లో ఆస్ట్రేలియా 264 పరుగులు చేయగా, అనంతరం భారత్ 48.1 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ మ్యాచ్లో భారత్ నుంచి విరాట్ కోహ్లీ టాప్ స్కోరర్గా నిలిచాడు. అతడు 84 పరుగులు బాదాడు. బౌలింగ్లో మహ్మద్ షమీ 3 వికెట్లతో సత్తా చాటాడు.

భారత్- ఆస్ట్రేలియా మధ్య గత 5 వన్డే సిరీస్లు

భారత్- ఆస్ట్రేలియా మధ్య జరిగిన చివరి 5 వన్డే సిరీస్ల ఫలితాలపై ఓ లుక్కేస్తే, టీమ్‌ఇండియా 2 సిరీస్లు నెగ్గింది. మరో 3 సిరీస్లో ఆస్ట్రేలియాదే పైచేయి అయ్యింది. ఆస్ట్రేలియా 2019, 2021, 2023లో వన్డే సిరీస్లో నెగ్గగా, భారత్ 2020లో భారత్ 5 మ్యాచ్ల %ాణ×% సిరీస్ను 2-1తో గెలుచుకుంది. ఆ తర్వాత 2023లో వన్డే ప్రపంచ కప్కు ముందు 3 మ్యాచ్ల సిరీస్ జరిగింది. దీనిని భారత్ 2- 1 తేడాతో దక్కించుకుంది.

2019- 5 మ్యాచ్ల సిరీస్- 3-2తో ఆసీస్ విజయం
2020- 5 మ్యాచ్ల సిరీస్- 3-1తో భారత్ గెలుపు
2021- 3 మ్యాచ్ల సిరీస్- 2-1తో ఆసీస్ విక్టరీ
2023- 3 మ్యాచ్ల సిరీస్- 2-1తో ఆసీస్ విజయం
2023- 3 మ్యాచ్ల సిరీస్- 2-1తో భారత్ గెలుపు

రో-కో ఈజ్ బ్యాక్ : కాగా, ఈ సిరీస్లో స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే అందరి దృష్టి ఉంది. టీ20, టెస్టు ఫార్మాట్కు రిటైర్మెంట్ ఇచ్చేసిన నేపథ్యంలో ఈ ఇద్దరూ దాదాపు 5 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్లో బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో రో-కో ద్వయం ఎలా ప్రదర్శన ఇస్తుందో అని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.

# అరుదైన రికార్డుకు అడుగు దూరంలో కోహ్లీ!

### ఈ జాబితాలో ఇప్పటికే భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్



ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఆల్టైమ్ రికార్డ్ ఊరిస్తోంది. ఆదివారం(అక్టోబర్ 19) నుంచి ఆసీస్ తో ప్రారంభమయ్యే మూడు వన్డేల సిరీస్లో కోహ్లీ సెంచరీ సాధిస్తే ఇంటర్నేషనల్ క్రికెట్లో ఒక ఫార్మాట్లో అత్యధిక శతకాలు చేసిన బ్యాటర్గా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటికే ఈ రికార్డు సమం చేసిన కోహ్లీ.. అధిగమించేందుకు ఒక్క సెంచరీ దూరంలో ఉన్నాడు.ఆదివారం పెర్త్ వేదికగా జరిగే తొలి వన్డేలో కోహ్లీ సెంచరీ చేస్తే.. ఈ అరుదైన రికార్డ్ తన ఖాతాలో పడనుంది. ప్రస్తుతం ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను టెస్ట్లో 51 సెంచరీలతో టాప్లో ఉండగా విరాట్ కోహ్లీ.. 51 వన్డే సెంచరీలతో ఈ రికార్డు సమం చేశాడు. ఆ తర్వాత సచిన్ వన్డేల్లో 49, జాక్వస్ కల్లీస్ టెస్ట్లో 45 , రికీ పాంటింగ్ టెస్టుల్లో 41 శతకాలతో కొనసాగుతున్నారు.అయితే మూడు ఫార్మాట్లలో మాత్రం 100 సెంచరీలతో సచిన్ టాప్ ప్లేసులో ఉన్నాడు. ఆ తర్వాత 82 సెంచరీలతో కోహ్లీ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆసీస్ తో జరిగే వన్డే సిరీస్లో కోహ్లీ సెంచరీ చేస్తే.. ఆస్ట్రేలియా గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన విదేశీ బ్యాటర్గా విరాట్ నిలుస్తాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఆ దేశంతో 5 శతకాలతో శ్రీలంక మాజీ క్రికెటర్ కుమార సంగక్కర, హిట్ మ్యాన్ రోహిత్ శర్మతో కోహ్లి సమంగా ఉన్నాడు. మరో సెంచరీ చేస్తే వారిని కోహ్లీ అధిగమిస్తాడు.

# అరిన్ టిట్మస్ స్విమ్మింగ్‌కు గుడ్‌బై

బ్రిస్బేన్: అరిన్ ఎలిజబెత్ టిట్మస్ ఆస్ట్రేలియన్ స్విమ్మర్. అలాంటి... ఇలాంటి... స్విమ్మర్ కాదు. చాంపియన్... ఆహా... అంతకుమించే! ఈ అమ్మడు వయసు 25... పతకాల సంఖ్య బోలెడు. ఒలింపిక్స్, ప్రపంచ చాంపియన్షిప్, కామన్వెల్త్ గేమ్స్లాంటి ప్రతిష్టాత్మక క్రీడల్లో 32 పతకాలు. ఇందులో స్వర్ణాలే 18 అంటే... చాంపియన్ కాదు అంతకుమించి అనడంలో అతిశయోక్తి ఉండదేమో! మరో మెగా ఈవెంట్ లాస్ ఏంజెలిస్%-%2028 ఒలింపిక్స్కు సన్నద్ధమవుతుందనుకుంటే... ఆశ్చర్యకరంగా రిటైర్మెంట్ ప్రకటించింది. తన బంగారు క్రీడా భవిష్యత్తును పాతికేళ్లకే ముగించింది. గురువారం తన ఇన్స్టాగ్రామ్లో వీడియో సందేశంతో ఫాలోవర్లతో పాటు అభిమానుల్ని విస్మయపరిచింది. 'నేనెప్పటికీ స్విమ్మింగ్నే ప్రేమిస్తాను. చిన్నప్పటి నుంచే అదే నా లోకం. అయితే అదే మొత్తం జీవితం కాదని ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. నా జీవితంలో స్విమ్మింగ్ కంటే ప్రధానమైనవి కూడా ఉన్నాయని ఈ మధ్యే గ్రహించాను. అందుకే ఇక చాలనుకుంటున్నా. ఇక్కడితోనే ఆటకు గుడ్బై చెప్పాలనుకుంటున్నా' అని ఆస్ట్రేలియన్ స్టార్ స్విమ్మర్ వీడియోను పోస్ట్ చేసింది. గతేడాది జరిగిన పారిస్ ఒలింపిక్స్లో అమెరికా గ్రేట్ కేటీ లెడెకీ, కెనడా స్టార్ సమ్మర్ మెకింటోష్ లను వెనక్కి నెట్టి మరీ టిట్మస్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్ టైటిల్ను నిలబెట్టుకుంది. ఈ ముగ్గురు కూడా దిగ్గజ స్విమ్మర్లు. అంతర్జాతీయ పోటీల్లో రికార్డులు నెలకొల్పినవారే కావడంతో పారిస్ ఈవెంట్లో గెలుపెవరిదనే అంచనాలు ఆకాశన్నంటాయి. చివరకు అరిన్ టిట్మసే 'బంగారు చేప'గా నిలిచింది. తన రిటైర్మెంట్ సందేశంలోనూ ఈ పోటీనే తన ఫేవరెట్ ఈవెంట్గా పేర్కొంది. హేమాహేమీలతో దీటైన పోటీని ఆస్వాదించినట్లు చెప్పింది. పారిస్ ఈవెంట్కు ముందు, ఆ తర్వాత కొన్ని ఆరోగ్య సమస్యల్ని సైతం ఎదుర్కొన్నట్లు అరిన్ చెప్పింది. 2023లో కూడా ఆమెకు శస్త్రచికిత్స చేసి ట్యూమర్లు తొలగించారు. అయితే ఏడాదిలోపే ఈ 'ఆపరేషన్'ను అధిగమించి పతకాల ఆపరేషన్ను విజయవంతం చేసుకుంది. తన 25 ఏళ్ల జీవితంలో 18 ఏళ్లు కొలనులోనే గడిచిందని ఆమె చెప్పుకొచ్చింది.

**అరిన్ ఘనతలివే...**

తొమ్మిదేళ్ల క్రితం అంటే 16 ఏళ్ల ప్రాయంలోనే అరిన్ టిట్మస్ అంతర్జాతీయ పతకాల వేట



మొదలైంది. 2016లో మాయిలో జరిగిన జూనియర్ పాన్ పసిఫిక్ చాంపియన్షిప్లో ఆమె రజతం, కాంస్యం నెగ్గింది. ఇక సీనియర్ కేటగిరీలో అయితే బంగారు పతకాల మోతే మోగించింది. 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, ఫ్రీస్టయిల్, 4200 మీటర్ల రిలే ఈవెంట్లలో 2018, 2022 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాలు నిలబెట్టుకుంది. హాంగ్జౌ (2018), గ్వాంగ్జు (2019) ప్రపంచ చాంపియన్షిప్లలోనూ టైటిల్స్ను నిలబెట్టుకుంది. టోక్యో ఒలింపిక్స్లో విశ్వక్రీడల బరిలో దిగిన ఆమె 200 మీటర్లు, 400 మీటర్ల విభాగాల్లో బంగారు పతకాలు గెలిచిన ఆమె పారిస్లో నిలబెట్టుకుంది.

# తెలుగు టైటాన్స్ మరో ఓటమి



న్యూఢిల్లీ: ప్లేఆఫ్స్ రేసులో ఉన్న తెలుగు టైటాన్స్కు వరుస పరాజయాలు కుంగదీస్తున్నాయి. టైబ్రేక్కు దారితీసిన గత మ్యాచ్లో బెంగాల్ వారియర్స్ చేతిలో ఓడిన తెలుగు టైటాన్స్ గురువారం జరిగిన పోరులో యు ముంబా చేతిలో 26-33తో పరాజయం పాలైంది. టైటాన్స్ జట్టులో ఆల్రౌండర్, కెప్టెన్ విజయ్ మలిక్ (10) ఒంటరి పోరాటం చేశాడు. రెయిడింగ్లో 17 సార్లు కూతకెళ్లి 9 పాయింట్లు తెచ్చాడు. ప్రత్యర్థి రెయిడర్ను టాకిల్ చేసి మరో పాయింట్ సాధించాడు. సహచరుల్లో భరత్ (5) మాత్రమే మెరుగ్గా ఆడాడు. డిఫెండర్లు అంకిత్ 3, అవి దుహన్, శుభమ్ షిండే చెరో 2 పాయింట్లు చేశారు. యు ముంబా తరఫున రెయిడర్ అజిత్ చౌహాన్ (8) రాణించాడు. ఇతనికి సహచరులు సందీప్ (4), రింకూ (4), అమిర్ మొహమ్మద్ (3), పర్వేశ్ (3)లను చక్కని సహకారం లభించింది. ప్రస్తుతం 8 విజయాలతో మూడో స్థానంలో ఉన్న తెలుగు టైటాన్స్కు ఈ సీజన్లో ఇక మూడే మ్యాచ్లు మిగిలున్నాయి. టైటాన్స్ రేపు పుణేరి పల్టన్తో పోటీపడుతుంది. అనంతరం 19న గుజరాత్, 22న ఆఖరి పోరులో హరియాణా స్టీలర్స్తో తలపడుతుంది. పాట్నా , హరియాణా గెలుపు అంతకుముందు హెూరాహెూరీగా జరిగిన తొలి మ్యాచ్లో మూడుసార్లు చాంపియన్ అయిన పట్నా పైరేట్స్ టైబ్రేక్లో బెంగళూరు బుల్స్ను గెలుపొందింది. నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరుజట్లు 32%-%32 స్కోరుతో సమంగా నిలిచాయి. టైబ్రేక్లో పట్నా 6%-%5తో పైచేయి సాధించింది. పట్నా కెప్టెన్ అయాన్ రెయిడింగ్లో చెలరేగాడు. 20 సార్లు కూతకెళ్లిన అతను 14 సార్లు పాయింట్లతో వచ్చాడు. మిగతా వారిలో రెయిడర్ అంకిత్ కుమార్ (5), డిఫెండర్ నవ్దీప్ (4) రాణించారు. బెంగళూరు బుల్స్ తరఫున అలీ రెజా మీర్జాయిన్ (17) ఒక్కడే శ్రమించాడు. అనంతరం జరిగిన మూడో మ్యాచ్లో హరియాణా స్టీలర్స్ 53-26తో యూపీ యోధాస్పై ఘన విజయం సాధించింది. స్టీలర్స్ జట్టులో శివమ్ (15), జైదీప్ (6), సాహిల్ నర్వాల్ (4) రాణించారు. యూపీ తరఫు గగన్ గౌడ (7), భవానీ రాజ్పుత్, హితేశ్ చెరో 3 పాయింట్లు చేశారు. నేటి మ్యాచ్లో బెంగాల్ వారియర్స్తో పట్నా పైరేట్స్, తమిళ్ తలైవాస్తో దబంగ్ ఢిల్లీ, జైపూర్ పింక్పాంథర్స్తో యూపీ యోధాస్ తలపడతాయి.

# ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. స్టార్ ఆల్ రౌండర్ దూరం



భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్ లో తొలి మ్యాచ్ పెర్త్లోని ఆప్టస్ స్టేడియంలో జరగనుంది. అయితే ఈ మ్యాచ్కు ముందే ఆస్ట్రేలియా జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ గాయం కారణంగా ఈ మ్యాచ్కు దూరమయ్యాడు. పూర్తి వివరాల్లోకి వెళితే..

ఆసీస్, భారత్ మధ్య అక్టోబర్ 19 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. దీని కోసం ఇరు జట్లు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే రెండు జట్ల టీంలను ప్రకటించారు. ఈ క్రమంలో ఈ మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ గాయం కారణంగా జట్టుకు దూరం అయ్యాడు. ఈ ఊహించని పరిణామ్ ఆసీస్ జట్టుకు ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే చాలా మంది ఆటగాళ్లు గాయాల కారణంగా తమ జట్టుకు దూరమయ్యారు.ఇప్పుడు ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా మూడు మ్యాచ్ ల సిరీస్ నుంచి తప్పుకున్నాడు. ట్రైనింగ్ సమయంలో గ్రీన్ స్వల్పంగా గాయపడ్డాడు. దీంతో అతడు ప్రాక్టీస్ చేయలేకపోయాడు. ఇప్పుడు అతడి స్థానంలో టాప్ ఆర్డర్ బ్యాట్సమన్ మార్నస్ లాబుస్చాగ్నేను తీసుకొచ్చారు. కాగా మొదట మార్నస్ లాబుస్చాగ్నేను ఆస్ట్రేలియా జట్టు నుంచి తప్పించారు. కానీ దేశవాళీ క్రికెట్లో అతని అద్భుతమైన ప్రదర్శన ఇప్పుడు అతనికి అవకాశం తెచ్చిపెట్టింది.కామెరాన్ గ్రీన్ఇ టీవలే తన వెన్నుగాయం నుంచి కోలుకుని బౌలింగ్ లోకి తిరిగి వచ్చాడు. ఇంతలో ఇప్పుడు కొత్త గాయం ఆస్ట్రేలియాకు పెద్ద దెబ్బే అని చెప్పాలి. గ్రీన్ తన చివరి వన్డేలో అద్భుతమైన ప్రదర్శన చేశాడు. దాదాపు 118లి పరుగులు చేసి జట్టుపై భారీ ఆశలు పెంచుకున్నాడు. ఇదిలా ఉంటే ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. "కామెరాన్ గ్రీన్ గాయం స్వల్పమే. అతను ఈ నెలాఖరు నాటికి దేశీయ క్రికెట్కు తిరిగి రావచ్చు. అనంతరం అతను వచ్చే నెలలో ఇంగ్లాండ్తో జరిగే మొదటి యాషెస్ టెస్ట్కు సిద్ధం కావచ్చు." అని తెలిపింది.ఆసీస్ వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్లెట్, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్చాగ్నే, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్.2, 3 మ్యాచ్లకు మాత్రమే ఆడమ్ జంపా, అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్ ఆడనున్నారు.భారత్ వన్డే జట్టు: శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ సిరాజ్, హర్షిత్ సిరాజ్, హర్షిత్ రానా, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్) మరియు యశస్వి జైస్వాల్.

వన్డే షెడ్యూల్:
అక్టోబర్ 19 - మొదటి వన్డే, పెర్త్లో
అక్టోబర్ 23 - రెండవ వన్డే, అడిలైడ్
అక్టోబర్ 25 - మూడవ వన్డే, సిడ్నీ

# మహిళా క్రికెట్ వ్యూయర్ షిప్ రికార్డ్



మహిళల క్రికెట్కు ఆదరణ అనూహ్యంగా పెరుగుతోంది. ప్రస్తుతం జరుగుతున్న వన్డే ప్రపంచకప్లో భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్కు ప్రేక్షకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), జియో హాట్స్టార్ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఈ మ్యాచ్ను ఏకంగా 2.84 కోట్ల మంది వీక్షించారు. వాచ్టైమ్ పరంగా చూస్తే ఇది 187 కోట్ల నిమిషాలుగా నమోదైంది. మహిళల క్రికెట్ చరిత్రలో ఇదే అత్యధిక వ్యూయర్షిప్ కావడం విశేషం.ప్రస్తుత ప్రపంచకప్లో తొలి 13 మ్యాచులను సుమారు 6 కోట్ల మంది చూడగా, మొత్తం వీక్షణ సమయం 700 కోట్ల నిమిషాలు దాటింది. గత ప్రపంచకప్తో పోలిస్తే వాచ్టైమ్ ఏకంగా 12 రెట్లు పెరగడం మహిళల క్రికెట్కు పెరుగుతున్న క్రేజ్కు నిదర్శనంగా నిలుస్తోంది. చిరకాల ప్రత్యర్థులైన పాకిస్థాన్తోనే కాకుండా, ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్కు కూడా మంచి ఆదరణ లభించింది. ఈ మ్యాచ్ను దాదాపు 48 లక్షల మంది వీక్షించారు.లీగ్ దశలో టీమిండియా ఇంకా ఇంగ్లండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్లతో కీలకమైన మ్యాచ్లు ఆడాల్సి ఉంది. సెమీ ఫైనల్స్కు చేరాలంటే ఈ మ్యాచ్లలో గెలవడం భారత్కు చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో రాబోయే మ్యాచులకు వ్యూయర్షిప్ మరింత పెరిగి మరిన్ని రికార్డులు నమోదయ్యే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ టోర్నీలో ఇప్పటివరకు భారత్ నాలుగు మ్యాచ్లు ఆడి రెండింటిలో గెలిచి, రెండింటిలో ఓటమి పాలైంది.

# సంక్షోభంలో పాకిస్తాన్ క్రికెట్

## కెప్టెన్‌గా సల్మాన్ అఘా తొలగింపు

ఈ మధ్య కాలంలో పాకిస్తాన్ జట్టు ఎవరితోనూ గెలిచిన దాఖలాలు లేవు. ఆ దేశం అసలు క్రికెట్ ఆడుతున్నదే చాలా తక్కువ. వారితో మ్యాచ్లు ఆడడానికి చాలా దేశాలు ఇష్టపడడం లేదు. దానికి తోడు ఆడిన సీరీస్లు, టోర్నీల్లో కూడా పాక్ జట్టు గెలవడం లేదు. దీంతో పాక్ జట్టు సంక్షోభంలో కూరుకుపోయింది. టీమ్ మొత్తాన్ని మారిస్తేగానీ వీలులేదని పీసీబీ ఆలోచిస్తోంది. ఇందులో భాగంగా ముందుగా కెప్టెన్ పదవి నుంచి సల్మాన్ అఘాను తప్పించారు. తదుపరి కెప్టె ఆల్ రౌండర్ షాదాబ్ ఖాన్ను నియమించనున్నారు. ఇతను కూడా ప్రస్తుతానికి టీ20 కెప్టెన్ గా వ్యవహరిస్తాడు.

కెప్టెన్గా సల్మాన్ అఘా ఫెయిల్ :2026లో టీ20 వరల్డ్ కప్ కు భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యం వహించనున్నాయి. దీని కోసం పీసీబీ తమ జట్టును ఇప్పటినుంచే సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం భుజం శస్త్రచికిత్సలో ఉన్న షాదాబ్...దాని నుంచి కోలుకోగానే అతను టీ20 టీమ్కు కెప్టెన్గా నియమించబడతాడని బోర్డు తెలిపింది. 2025 ఆసియా కప్లో భారత్పై పాకిస్తాన్ పేలవ ప్రదర్శన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని పీసీబీ చెప్పింది. అంతేకాదు కెప్టెన్గా సల్మాన్ అఘా ప్రదర్శన కూడా పేలవంగా ఉంది. ఫైనల్ మ్యాచ్లో ఒక వికెట్ నష్టానికి 113 పరుగులతో బలమైన ఆరంభం ఉన్నప్పటికీ.. జట్టు నాటకీయ పతనాన్ని చవిచూసింది. కేవలం 33 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయి 146 పరుగులకే ఆలౌటైంది. మరోవైపు భారత్ను తిలక్ వర్మ ఒంటి చేత్తో గెలిపించాడు. ఇది కేవలం సల్మాన్ చెత్త కెప్టెన్సీ వల్లనే ఇలా అయిందని పీసీబీ ఆరోపిస్తోంది.




టోర్నమెంట్లో అఘా సల్మాన్ వ్యక్తిగత ప్రదర్శన చాలా పేలవంగా ఉంది, ఏడు మ్యాచ్లో 80.90 స్ట్రైక్ రేట్ మరియు కేవలం 12 సగటుతో కేవలం 72 పరుగులు మాత్రమే చేశాడని చెబుతోంది. ఇక కొత్త కెప్టెన్ షాదాబ్ ఖాన్ విషయానికి వస్తే..ఇతను 112 %ు%20లలో పాకిస్తాన్కు ప్రాతినిధ్యం వహించాడు. దాంతో పాటూ వన్డే జట్టుకు వైస్ కెప్టెన్ గా కూడా పని చేశాడు. లెగ్-స్పిన్నింగ్ ఆల్ రౌండర్గా షాదాబ్ ఖాన్ కెప్టెన్సీ పాత్రకు .

# కృతి బాలీవుడ్ డెబ్యూ లేనట్లేనా?

యంగ్ బ్యూటీ కృతి శెట్టి గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో సౌత్ లో స్టార్ హీరోయిన్ గా మంచి క్రేజ్ సంపాదించుకుందనే చెప్పాలి. డెబ్యూ మూవీ ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కృతికి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ వచ్చాయి. తెలుగులో ఉప్పెన తర్వాత బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ తో మంచి హిట్స్ సొంతమయ్యాయి. కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి.. అక్కడ కూడా మంచి మార్కెట్ సంపాదించుకుంది. అలా సూపర్ యాక్టింగ్ తో పాటు అందం, సహజమైన ఎక్స్ప్రెషన్స్ తో కృతి దక్షిణాదిలో బలమైన ఫ్యాన్ బేస్‌ను దక్కించుకున్న అమ్మడు.. బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుందని ఇటీవల వార్తలు వచ్చాయి. డెబ్యూ మూవీ ఫిక్స్ కూడా అయినట్లు టాక్ వినిపించింది. బీ టౌన్ ప్రముఖ నటుడు గోవింద కుమారుడు యశ్వర్ధన్ అహుజా డెబ్యూ మూవీతోనే కృతి శెట్టి బాలీవుడ్ డెబ్యూ ఇవ్వనుందని వార్తలు వచ్చాయి. డబుల్ డెబ్యూ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఆ సినిమాకు సాజిద్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్నారని తెలిసింది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ నిర్మిస్తుందని ప్రచారం జరిగింది. అంతే కాదు ఆ సినిమా సౌత్ సినీ ఇండస్ట్రీలో సూపర్ హిట్ అయిన ఓ చిత్రానికి రీమేక్‌గా తెరకెక్కనుందని టాక్ వినిపించింది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ ప్రాజెక్టు నుంచి హీరోయిన్‌గా కృతిశెట్టి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇది ధన పిశాచి ఆట దీంతో ఆ విషయం హాట్ టాపిక్‌గా మారింది. నిజానికి.. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ బేబీని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు హీరోయిన్‌గా కృతి శెట్టిని అప్పట్లో ఫిక్స్ చేశారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఇప్పుడు యశ్వర్ధన్ అహుజా సరసన నటిస్తుందని వార్తలు రాగా.. ఆమెనే తప్పుకుంది. అసలేం ఏం జరిగిందోనని మాట్లాడుకుంటున్నారు. కృతి శెట్టి.. బాలీవుడ్‌లో ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు. మూవీ టీమ్‌కు.. హీరోయిన్‌కు మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయేమోనని అభిప్రాయపడుతున్నారు. అయినా ఏం జరిగిందో వాళ్లకే తెలియాలి. ఇప్పుడు యశ్వర్ధన్ అహుజా మాత్రం డెబ్యూ మూవీతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు.



# 2026 మైత్రీ లైనప్

**టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ గురించి అందరికీ తెలిసిందే. నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ స్టార్ట్ చేసిన ఆ సంస్థ.. సూపర్ స్టార్ మహేష్ బాబు శ్రీమంతుడు మూవీతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. డెబ్యూ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని సత్తా చాటింది. తొలి సినిమాతో మంచి లాభాలను సాధించింది. అలా పదేళ్ల క్రితం టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన మైత్రి సంస్థ.. అంచెలంచెలుగా ఎదిగింది.**

MYTHRI MOVIE MAKERS

ఇప్పటివరకు బాక్సాఫీస్ వద్ద ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ ను అందుకుంది. తెలుగుతోపాటు మలయాళం, తమిళ సినీ ఇండస్ట్రీల్లోకి ఇప్పటికే అడుగుపెట్టింది. రెండేళ్ల నుంచి సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేసి బాధ్యతలు కూడా తీసుకుంది. అనేక సినిమాలను పంపిణీ చేసింది. మొత్తానికి మైత్రి సంస్థ.. అటు సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తూ.. ఇటు అనేక చిత్రాలు నిర్మిస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. అయితే వచ్చే ఏడాది నాలుగు బడా హీరోల సినిమాలను రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే వాటి షూటింగ్స్ ను శరవేగంగా జరుపుతోంది. మరికొద్ది రోజుల్లో గుమ్మడికాయ కొట్టేందుకు కూడా రెడీ అవుతోంది. మైత్రి 2026 లైనప్ లో ఉన్న నాలుగు సినిమాలు ఇవే. 1.పెద్ది 2.ఉస్తాద్ భగత్ సింగ్ 3.ఫౌజీ 4.డ్రాగన్ అయితే ఆ నాలుగు సినిమాలకు మైత్రి సంస్థ రూ.1000 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. స్టార్ హీరో రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా కాంబినేషన్ లో తెరకెక్కుతున్న పెద్ది మూవీ.. వచ్చే ఏడాది మార్చి 27వ తేదీన రిలీజ్ కానుంది. రూ.350 కోట్ల బడ్జెట్ తో రూపొందుతుందని వినికిడి. ఇది ధన పిశాచి ఆట ఇప్పటికే షూటింగ్ జెట్ స్పీడ్ లో జరుగుతోంది. ఆ తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాను మైత్రి విడుదల చేయనుంది. ఆ సినిమాను రూ.150 కోట్లతో నిర్మిస్తుందని సమాచారం. ఇప్పటికే షూటింగ్ చివరి దశలో ఉండగా.. త్వరలో రిలీజ్ తేదీని ఖరారు చేయనుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఫౌజీ మూవీ కూడా 2026లోనే రిలీజ్ కానుంది. ఆగస్టు 14వ తేదీన విడుదల అవ్వనుందని వినికిడి. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్.. శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. రూ.350 కోట్ల భారీ బడ్జెట్ తో ఫౌజీని మైత్రి సంస్థ రూపొందిస్తుందని అంచనా. ఆ మూడింటితోపాటు స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న డ్రాగన్ చిత్రం కూడా వచ్చే ఏడాది విడుదల కానుంది. ఆ సినిమా రూ.350 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతుందని అంచనా. అలా రామ్ చరణ్, పవన్ కళ్యాణ్, ప్రభాస్, తారక్ చిత్రాలను మైత్రి సంస్థ.. రూ.1000 కోట్లకు పైగా వ్యయంతో రూపొందిస్తుందని సమాచారం. మరి ఆ సినిమాలతో ఎలాంటి విజయాలు అందుకుంటుందో చూడాలి.

# అడ్వాన్స్ బుకింగ్స్‌లో బజ్




అడ్వాన్స్ బుకింగ్స్.. ఏ సినిమా వసూళ్ల విషయంలోనైనా కీలక పాత్ర పోషిస్తాయి. ముందు నుంచి టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్స్‌లో టికెట్స్ బుక్ చేసుకుంటే.. సినిమా వసూళ్లు కచ్చితంగా పెరుగుతాయి. దీంతో ఏ మూవీకి అయినా మేకర్స్ రిలీజ్ కు కొద్ది రోజుల ముందు నుంచి ప్రీ సేల్స్ స్టార్ట్ చేస్తారు. ఓవర్సీస్‌లో అయితే కొన్ని నెలల ముందే. అయితే ఇప్పుడు దీపావళి కానుకగా రిలీజ్ అవుతున్న సినిమాల విషయంలో అడ్వాన్స్ బుకింగ్స్ చాలా డల్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల సెప్టెంబర్ నెలతోపాటు దసరా కానుకగా పలు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. లిటిల్ హార్ట్స్ , మిరాయ్, కిష్కింధపురి, ఓజీ, కాంతార చాప్టర్ 1 మూవీలు విడుదలయ్యాయి. ఆ సినిమాలన్నింటి అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా జరిగాయి. ఓపెనింగ్స్ విషయంలో కీలక పాత్ర పోషించాయి. కానీ ఇప్పుడు దీపావళి స్పెషల్ గా మిత్రమండలి మూవీ నిన్న రిలీజ్ అవ్వగా.. నేడు డ్యూడ్ తో పాటు తెలుసు కదా చిత్రాలు విడుదల అయ్యాయి. రేపు (అక్టోబర్ 18) వరల్డ్ వైడ్ గా కె-ర్యాంప్ మూవీ గ్రాండ్ గా విడుదల కానుంది. అయితే మిత్ర మండలి, డ్యూడ్, తెలుసు కదా సినిమాలకు అడ్వాన్స్ బుకింగ్స్ అనుకున్న స్థాయిలో జరగడం లేదని తెలుస్తోంది. ఇప్పుడు కె- ర్యాంప్ మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. కిరణ్ అబ్బవరం వినూత్నంగా సందడి చేశారు. ఇది ధన పిశాచి ఆట ప్రస్తుతం సినిమాపై పాజిటివ్ బజ్ ఉంది. కానీ ఇప్పుడు ప్రీ బుకింగ్స్ విషయం కోసం మళ్లీ సేమ్ సీన్ రిపీట్ అయినట్లు తెలుస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో బజ్ కనిపించడం లేదు. దీంతో ఏం జరుగుతుందోనని నెటిజన్లు, డిస్కస్ చేసుకుంటున్నారు. కొన్ని రోజుల్లోనే అంత ఛేంజ్ ఎందుకు వచ్చిందోనని మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా వీకెండ్ తో పాటు దీపావళి హాలీడే కూడా ఈ సారి కలిసి వచ్చింది. అందుకే ఆయా చిత్రాల మేకర్స్.. ఇప్పుడు సినిమాలను రిలీజ్ చేస్తున్నారు.. చేశారు కూడా.. కానీ అడ్వాన్స్ బుకింగ్స్ పేలవంగా ఉండడం వెనుక కారణమేంటన్నది క్వశ్చన్ మార్క్ గా మారింది. ఎందుకు ఆడియన్స్ సైలెంట్ గా ఉన్నారో వారికే తెలియాలి. అదే సమయంలో నేడు రిలీజ్ అయిన సినిమాల టాక్.. ఇప్పుడిప్పుడే స్ప్రెడ్ అవుతోంది. కె- ర్యాంప్ కంటెంట్ పై మేకర్స్ నమ్మకంతో ఉన్నారు. కాబట్టి టాక్ పాజిటివ్ గా బాగుంటే.. అడ్వాన్స్ బుకింగ్స్‌లో జోష్ పెరిగే అవకాశం కచ్చితంగా ఉందని చెప్పాలి.

# జటాధార గ్రిప్పింగ్ స్పైన్-చిల్లింగ్ ట్రైలర్

నవ దళపతి సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ సూపర్‌నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్ జటాధార నవంబర్ 7న థియేటర్లలోకి రానుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ప్రేక్షకులకు టెర్రిఫిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. పురాతన కాలంలో సంపదను దాచడానికి "పిశాచ బంధనం" అనే ఘోర మంత్రాన్ని ఉపయోగించేవారు. ఇది ఆ సంపదను కాపాడేందుకు రాక్షసాత్మల్ని ఆహ్వానించే మంత్రం. భూతాలు లేవని నిరూపించాలనుకునే ఒక స్కెప్టిక్ ఘోస్ట్ హంటర్, ఒకరి లోభం కారణంగా ఈ బంధనాన్ని భంగం చేస్తాడు. దీంతో "ధన పిశాచ" అనే శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. ఒక చిన్నారి బలి జరగబోతోందన్న భయంకర కలతో, ఆ హంటర్ ఒక దుష్ట శక్తిని అడ్డుకోవడానికి బయలుదేరుతాడు. ఈ అల్లకల్లోలానికి అర్థం కాని దశలో ప్రారంభమవుతుంది శివుడు, సృష్టి .. వినాశనానికి ప్రతిరూపమైన ఆ దివ్య శక్తి. ట్రైలర్‌లో భూతపిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలు కళ్ళు తిప్పుకోలేని విధంగా చూపించారు. ముఖ్యంగా సుధీర్ బాబు నేలపై వున్న రక్తం త్రాగుతూ తపస్సులోకి వెళ్ళే సన్నివేశం గూస్ బంప్స్ తెప్పించింది. పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అద్భుతంగా వుంది. సోనాక్షి సిన్హా ధన పిశాచిగా అదరగొట్టింది. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ పాత్రలు ఆసక్తి రేకెత్తిస్తున్నారు. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హారర్ ఎలిమెంట్స్‌తో పాటు భారతీయ పురాణ వైభవాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ గ్రాండ్‌గా వుంది. రాజీవ్ రాజ్ సంగీతం ప్రతి రీచువల్ సీన్‌లోనూ టెన్షన్, థ్రిల్‌ని పెంచింది.



# "కె ర్యాంప్" తో ఈ దీపావళి మరింత సరదాగా మారుతుంది

## - హీరో కిరణ్ అబ్బవరం

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "కె-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "కె-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. హైదరాబాద్‌లో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ యూనిట్ సభ్యులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - కె ర్యాంప్ మూవీకి మొదటి నుంచీ సపోర్ట్ అందిస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మేమంతా ఒక మంచి సినిమా




చేశామనే నమ్మకం ఉంది. మంచి సినిమా చేసినప్పుడే మిమ్మల్ని థియేటర్స్ రమ్మని కాన్ఫిడెంట్‌గా పిలుస్తాం. ఈ సినిమా అనుకున్నప్పుడే దీపావళి రిలీజ్ అని ఫిక్స్ అయ్యాం. ఖచ్చితంగా ఫ్యామిలీతో కలిసి నవ్వుకునే సినిమా అవుతుందని నమ్మాం. మేము అనుకున్నదానికంటే మూవీ ఇంకా బాగా వచ్చింది. మాకు వీలైనంత ప్రమోషన్ చేశాం. సాధ్యమైనంతగా మూవీని మీకు రీచ్ చేసేందుకు ప్రయత్నించాం. కె ర్యాంప్ మీ ఫ్యామిలీ అందరితో కలిసి కూర్చుని నవ్వుకునే మూవీ. నన్ను మా టీమ్ అందరినీ నమ్మండి. సినిమా బాగా వచ్చింది. ఈ దీపావళి పండుగ కె ర్యాంప్ మూవీతో మరింత సరదాగా ఉంటుంది. నా ఫ్యాన్స్ అన్నా పిలిస్తే కరిగిపోతాను. అన్న మంచి సినిమా చేశాడని మీరు చెప్పుకునేలా ప్రతి సినిమాకు బెటర్ మెంట్ చేసుకుంటూ వస్తున్నా. మీరు గర్వపడేలా మూవీస్ చేస్తాను. ఈ నెల 18న థియేటర్స్ లో కె ర్యాంప్ ర్యాంపేజ్ చూస్తారు. నా మంచి కోరే వారు ఇచ్చిన సజెషన్స్ అన్నీ తీసుకుని బెటర్ మెంట్స్ చేసి సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నాం. థియేటర్స్ లోకి వెళ్లేముందు ఇది కంప్లీట్ ఎంటర్ టైనర్ అని గుర్తుపెట్టుకోండి. మీ టికెట్ డబ్బులు వృథా కావు. టికెట్ బుక్ చేయాలా వద్దా అనుకునేవారు కాన్ఫిడెంట్ గా బుక్ చేసుకోండి. మిమ్మల్ని గ్యారెంటీగా నవ్విస్తాం. ఈ సినిమాకు తప్పకుండా సక్సెస్ మీట్ ఉంటుంది. ఆ సక్సెస్ మీట్ లో నా టీమ్ అందరి గురించి మాట్లాడుతా అన్నారు.

# డిసెంబర్‌లో దమ్ము చూపించే సినిమాలు

దసరా ఫైట్ తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకులను అలరించడానికి డిసెంబర్‌లో వరుస సినిమాలు వస్తున్నాయి. అందులో కొన్ని క్రేజీ సినిమాలు ఉన్నాయి. డిసెంబర్ 5న బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న అఖండ2 భారీ అంచనాలతో వస్తుంది. అఖండ తర్వాత ఈ కాంబినేషన్ లో ఆ సినిమా కన్నా భారీ ప్లానింగ్ తో అఖండ2 తాండవం వస్తుంది. ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్‌లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. క్రిస్మస్ టార్గెట్‌తో రెండు సినిమాలు.. అఖండ 2 వచ్చిన వారం తర్వాత యువ హీరో రోషన్ కనకాల మోగ్లీ వస్తుంది. కలర్ ఫోటో తర్వాత సందీప్ రాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా ఇది. ప్రమోషన్స్ అయితే ఇంప్రెస్ చేస్తున్నాయి.





మోగ్లీ సినిమా డిసెంబర్ రెండో వారం అంటే 12న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా తర్వాత రెండు వారాల గ్యాప్‌తో డిసెంబర్ 25 అంటే క్రిస్మస్ టార్గెట్‌తో రెండు సినిమాలు వస్తున్నాయి. అందులో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక హీరోగా వస్తున్న ఛాంపియన్ ఒకటి ఉంది. ఇది ధన పిశాచి ఆట రోషన్ హీరోగా పెళ్లిసందడి వచ్చింది. ఆ సినిమా తర్వాత గ్యాప్ తీసుకుని ఛాంపియన్ చేస్తున్నాడు. ఈ సినిమా సైలెంట్‌గా షూటింగ్ జరుపుకుంటుంది. డిసెంబర్ 25న ఈ మూవీ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. వైజయంతి, స్వప్నా సినిమాస్ చేస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై అంచనాలు ఉన్నాయి. రోషన్ మీద నిర్మాతలు భారీగానే ఖర్చు పెట్టారని టాక్. అనుదీప్ మార్క్ కామెడీ ఎంటర్టైనర్.. ఇక డిసెంబర్ 25 క్రిస్మస్ కి ఫంకీతో వస్తు






న్నాడు విశ్వక్ సేన్. జాతిరత్నాలు, ప్రిన్స్ తర్వాత డైరెక్టర్ అనుదీప్ కెవి డైరెక్షన్‌లో ఈ సినిమా వస్తుంది. రీసెంట్‌గా రిలీజైన ఫంకీ టీజర్ ఇంప్రెస్ చేసింది. అనుదీప్ మార్క్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా వస్తుంది. ఫంకీ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్‌గా నటి స్తుంది. ఆమె కూడా సినిమాకు హైలెట్ అవనుంది. సో డిసెంబర్ 25న క్రిస్మస్‌కి ఫంకీ ఎంటర్టైన్ చేయబోతున్నాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044